RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయ

ప్రతి క్షణం – ప్రజల కోసం

తెలుగు దినపత్రిక




ప్రచురణ : తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, సంపుటి 02, సంచిక 270, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, ఆదివారం - 04 - జనవరి - 2026 , వెల రూ.5/-

### అందుకే అసెంబ్లీ సమావేశాలను

## బహిష్కరించాం



- అసెంబ్లీ సమావేశాలను బహిష్కరించిన బీఆర్ఎస్
- ప్రజా సమస్యలపై సీఎం సమాధానాలు చెప్పడం లేదని వేముల మండిపాటు
- వచ్చే సమావేశాల్లోనైనా తమకు మైక్ ఇవ్వాలని డిమాండ్

తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. తమ పార్టీ సభ్యులకు స్పీకర్ మైక్ ఇవ్వడం లేదంటూ బీఆర్ఎస్ అసెంబ్లీ సమావేశాలను బాయ్ కాట్ చేసింది. అనంతరం, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మిగతా 2లో

### బీఆర్ఎస్, కాంగ్రెస్ తీరుతోనే..

## కృష్ణా జలాల్లో అన్యాయం

ఆ మాటలకు స్పీకర్ నవ్వడం మరింత బాధాకరం: బండి సంజయ్

ప్రధాని మోదీకి సీపీఐ ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాల్సిందే: బండి సంజయ్

ప్రధానిపై సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు వ్యాఖ్యలను ఖండిస్తున్నానన్న బండి

కమ్యూనిస్టు భావజాలం ప్రజాదరణ కోల్పోవడానికి బాధ్యతలేని, అసభ్యకరమైన భాషే కారణమని వ్యాఖ్య

అసెంబ్లీలో అటువంటి వ్యాఖ్యలను స్పీకర్ అనుమతించడం బాధాకరమని వెల్లడి



హైదరాబాద్: ప్రధాని నరేంద్ర మోదీపై కమ్యూనిస్టు పార్టీ ఎమ్మెల్యే కూనంనేని చేసిన వ్యాఖ్యలను అభ్యంతరకరంగా ఉన్నాయని బీజేపీ ఎంపీ, కేంద్ర మంత్రి బండి సంజయ్ ధ్వజమెత్తారు. ప్రధాని నరేంద్ర మోదీపై చేసిన అభ్యంతరకర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నానని ఎక్స్ వేదికగా బండి సంజయ్ మండిపడ్డారు. 'దేశవ్యాప్తంగా కమ్యూనిస్టు భావజాలం ప్రజాదరణను కోల్పోయింది. ఇందుకు ఇలాంటి బాధ్యతలేని, అసభ్య భాషే ప్రధాన కారణం. తెలంగాణ అసెంబ్లీలో అలాంటి వ్యాఖ్యలను అనుమతించడమే కాకుండా ఆ మాటలను ఆస్వాదిస్తూ స్పీకర్ నవ్వడం బాధాకరం. మిగతా 2లో

### రాష్ట్రంలో పీక్స్‌కు చేరిన ప్రాజెక్ట్ వార్.. అధికార, విపక్షల మధ్య

## ప్రజెంటేషన్ యుద్ధం

**తెలంగాణకు రావాల్సిన ఒక్క నీటి బొట్టు కూడా వదలం**

**'బీఆర్ఎస్ హయాంలోనే తెలంగాణకు తీవ్ర అన్యాయం'**

**పాలమూరులో బీఆర్ఎస్ తట్టెడు మట్టి ఎత్తి పోయలేదు**

కృష్ణా జలాల్లో తెలంగాణకు రావాల్సిన ఒక్క నీటి బొట్టు కూడా వదలమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.

కృష్ణా నది జలాలపై అనేక అనుమానాలు వ్యక్తం చేస్తూ బీఆర్ఎస్ వాళ్లు శాసనసభకు రాకపోవడం దురదృష్టకరం అన్నారు.

ఈ విషయంలో వాళ్లేదో గొప్పగా చేసినట్టు ప్రచారం చేసుకుంటున్నారని వ్యాఖ్యానించారు.

తెలంగాణలో సాగునీటి ప్రాజెక్టుల అంశం ప్రస్తుతం తీవ్ర రాజకీయ దుమారం రేపుతోంది.

అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బిఆర్ఎస్ మధ్య 'పవర్ పాయింట్ ప్రజెంటేషన్' వార్ పీక్స్‌కు చేరింది.

ప్రధానంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టుల నిర్మాణం,




ఒప్పందాల్లో జరిగిన లోపాలను, ఆర్థిక నష్టాలను ప్రజల ముందు ఉంచడమే లక్ష్యంగా ఈ పీపీటీ కొనసాగనుంది.

కృష్ణా జలాల్లో తెలంగాణకు రావాల్సిన ఒక్క నీటి బొట్టు కూడా వదలమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ..కృష్ణా నది జలాలపై అనేక అనుమానాలు వ్యక్తం చేస్తూ బీఆర్ఎస్ వాళ్లు శాసనసభకు రాకపోవడం దురదృష్టకరం అన్నారు. ఈ విషయంలో వాళ్లేదో గొప్పగా చేసినట్టు ప్రచారం చేసుకుంటున్నారని వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వం కృష్ణా గోదావరి నది జలాల నుండి తెలంగాణకు రావాల్సిన నీటి విషయంలో ఒక్క టీఎంసీ కాదు కదా ఒక్క చుక్క నీటిని కూడా వదిలిపెట్టదని స్పష్టం చేశారు. చుక్క నీరు కూడా ఎవరికి పోదని మిగతా 2లో

### రోడ్డుకు అడ్డొచ్చిందని..

## మామ ఇంటినే కూల్చేశా



- కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ రోడ్డు విస్తరణ విషయమై కీలక వ్యాఖ్యలు చేశారు
- రూల్ ఈజ్ రూల్.. రూల్ ఫర్ ఆల్ అనే విధంగా రోడ్డు విస్తరణ పనుల కోసం తన మామగారి ఇంటిని కూల్చివేసినట్లు గడ్కరీ స్వయంగా వెల్లడించారు.

ఢిల్లీ: కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ రోడ్డు విస్తరణ విషయమై కీలక వ్యాఖ్యలు చేశారు. రూల్ ఈజ్ రూల్.. రూల్ ఫర్ ఆల్ అనే విధంగా రోడ్డు విస్తరణ పనుల కోసం తన మామగారి మిగతా 2లో

## ఆరు నెలల్లో మౌలిక వసతులు పూర్తి

**అమరావతిలో 4,026 భవనాలు, ఫ్లాట్లు నిర్మాణంలో ఉన్నాయి**

ఏప్రిల్ నాటికి పూర్తి చేసి హ్యాండోవర్ చేస్తామన్న మంత్రి

వర్షాల కారణంగా కొన్ని పనులు ఆలస్యమయ్యాయని వెల్లడి

అమరావతి రాజధాని ప్రాంతంలోని 29 గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ స్పష్టం చేశారు.



అమరావతి రాజధాని ప్రాంతంలోని 29 గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ స్పష్టం చేశారు.రాజధాని గ్రామాల్లో కొనసాగుతున్న పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, మిగతా 2లో

### అధికారాన్ని అడ్డుపెట్టుకుని

## దుర్మార్గంగా దాడులా?

**సావిత్రి బాయి పూలే జయంతి: వైఎస్ జగన్ నివాళులు**

విజయప్రతాప్‌రెడ్డిపై హత్యాయత్నం దారుణం

వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మండిపాటు

అధికార పార్టీ అరాచకాన్ని ప్రజలు గమనిస్తున్నారు

చేయకూడని తప్పులు చేస్తున్న వారిపై చట్ట ప్రకారం చర్యలు తప్పవ



అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గం యల్లనూరు మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ జెడ్పీటీసీ సభ్యుడు భోగతి విజయప్రతాప్ రెడ్డిపై టీడీపీ వర్గీయుల హత్యాయత్నం దారుణమని మిగతా 2లో

## 'ఇక సమయం వచ్చింది'.. భారత్ మద్దతు కోరిన బలూచ్ ప్రతినిధి

విదేశాంగ మంత్రి జైశంకర్‌కు బలూచ్ నేత మీర్ యార్ బలూచ్ బహిరంగ లేఖ

బలూచిస్థాన్‌లో కొద్ది నెలల్లో చైనా సైన్యాన్ని మోహరిస్తారని హెచ్చరిక

పాకిస్థాన్ అణచివేతకు వ్యతిరేకంగా భారత్ మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి



పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా తమ పోరాటానికి మద్దతు ఇవ్వాలని కోరుతూ బలూచ్ మానవ హక్కుల నేత మీర్ యార్ బలూచ్, భారత విదేశాంగ మిగతా 2లో

### కొండగట్టు అభివృద్ధికి కర

## సేవకుడిని అవుతా

**ఆంజనేయస్వామి అందరి దేవుడు**

**మేడిపల్లి సత్యం 2008 నుంచి తెలుసు: పవన్ కల్యాణ్**

**కొండగట్టు నాకు పునర్జన్మనిచ్చింది..**

తెలంగాణ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు జనసేన పార్టీ అధ్యక్షుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు.

కొండగట్టు అంజనేయను దర్శించిన ఆయన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం 2008 నుంచి తనకు తెలుసని చెప్పారు.

ఉస్మానియాలో ఎన్ఎస్‌యూ నాయకుడిగా ఉన్నపుడు, తనతోపాటు కలిసి పనిచేసే వారని తెలిపారు.

తెలంగాణ ప్రజలు, సమాజం పట్ల బాధ్యత కలిగిన వ్యక్తి అని చెప్పారు.

నకు పునర్జన్మనిచ్చిన కొండగట్టు అంజన్నస్వామి దివ్య అనుగ్రహానికి ప్రత్యక్ష సాక్షి సత్యం అని తెలిపారు.

తాను గతంలో కొండగట్టు సందర్శించినపుడు అర్చకులు అప్పట్లో సత్రం కావాలని కోరుకున్నారని, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత స్వామి ఆశీస్సులతో ఈ కార్యక్రమం చేపట్టడం ఆనందంగా ఉందన్నారు.

ఆంజనేయస్వామి అందరి దేవుడు అని, విశ్వాంతర్యామి అని జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు.

జగిత్యాల జిల్లా కొండగట్టు అంజన్నను దర్శించుకున్నారు.



త్వరలోనే కొండగట్టు ఆలయంలో మరిన్ని అభివృద్ధి పనులు జరగాలని ఆకాంక్షించారు. ప్రస్తుతం జరుగుతున్న పనులు ఆంజనేయస్వామి ఆదేశంగా భావిస్తున్నానని చెప్పారు.

వసతి సముదాయం, దీక్షా మండపానికి శంకుస్థాపనకాగా కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానంలో తిరుమల తిరుపతి దేవస్థానం నిధులు రూ.35.19 కోట్లతో మిగతా 2లో

### శ్రీ గోవిందరాజస్వామి ఆలయ ఘటన

## దారుణాతి దారుణం



- తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామి దేవాలయ ఘటనపై టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి సీరియస్ గా స్పందించారు.
- ఘటనను దారుణాతి దారుణమైనదిగా అభివర్ణించారు.

తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామి దేవాలయ ఘటనపై టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి మిగతా 2లో

### సంప్రదాయ పరిశ్రమల బలోపేతానికి

## నిబద్ధతతో పని చేస్తోంది



- రాష్ట్రంలో సంప్రదాయ పరిశ్రమలను బలోపేతం చేయడానికి కూటమి ప్రభుత్వం నిబద్ధతతో పని చేస్తోందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు.
- శ్రీకాకుళం జిల్లాలోని అంపోలు గ్రామంలో ఆయన శనివారం పర్యటించారు.
- ఎమ్మెల్యే గొండు శంకర్ తో కలిసి అగస్త్యేశ్వర చేనేత సహకార సంఘాన్ని కేంద్రమంత్రి సందర్శించారు.

రాష్ట్రంలో సంప్రదాయ పరిశ్రమలను మిగతా 2లో

## వెనెజువెలాలో భారీ పేలుళ్లు

డ్రగ్స్ అక్రమ రవాణా విషయంలో అమెరికా కొంతకాలంగా వెనెజువెలా లక్ష్యంగా పలు హెచ్చరికలు చేసింది.

ఈ క్రమంలో ఆ దేశ రాజధాని కరాకస్ లో భారీ పేళ్లు చోటుచేసుకున్నాయి.



డ్రగ్స్ అక్రమ రవాణా విషయంలో అమెరికా కొంతకాలంగా వెనెజువెలా లక్ష్యంగా పలు హెచ్చరికలు చేసింది. ఈ క్రమంలో ఆ దేశ రాజధాని కరాకస్ లో భారీ పేళ్లు చోటుచేసుకున్నాయి.నిమిషాల వ్యవధిలో ఏడు ప్రాంతాల్లో పేలుళ్లు సంభవించాయి. విమానం తక్కువ ఎత్తులో ఎగురుతున్న మిగతా 2లో

## 'ఇక సమయం వచ్చింది'.. భారత్ మద్దతు కోరిన బలూచ్ ప్రతినిధి

మంత్రి ఎస్. జైశంకర్‌కు ఒక బహిరంగ లేఖ రాశారు. చైనా-పాకిస్థాన్ ఎకనామిక్ కారిడార్ తుది దశకు చేరుకోవడంతో, రాబోయే కొద్ది నెలల్లో బలూచిస్థాన్‌లో చైనా తన సైన్యాన్ని మోహరించే ప్రమాదం ఉందని ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. చైనా-పాకిస్థాన్ కూటమి భారత్, బలూచిస్థాన్ రెండింటికీ పెను ప్రమాదమని పేర్కొంటూ, ఈ సమస్యను సమూలంగా పెకిలించి వేయాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన పిలుపునిచ్చారు.నూతన సంవత్సరం సందర్భంగా జనవరి 1న సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ '%శ%' ద్వారా మీర్ యార్ ఈ లేఖను విడుదల చేశారు. "బలూచిస్థాన్ గడ్డపై చైనా సైనికులు అడుగుపెడితే, అది భారత్, బలూచిస్థాన్ భవిష్యత్తుకు ఊహించని ముప్పును కలిగిస్తుంది" అని ఆయన హెచ్చరించారు. గత 79 ఏళ్లుగా పాకిస్థాన్ ఆక్రమణ, ప్రభుత్వ ప్రేరేపిత ఉగ్రవాదం, దారుణమైన మానవ హక్కుల ఉల్లంఘనలతో బలూచ్ ప్రజలు నలిగిపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తమ దేశానికి శాశ్వత శాంతి, సార్వభౌమత్వం లభించేందుకు ఈ సమస్యను మూలాలతో పెకిలించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.గతేడాది (2025) పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై మోదీ ప్రభుత్వం 'ఆపరేషన్ సిందూర్' ద్వారా తీసుకున్న సాహసోపేతమైన చర్యలను ఆయన ప్రశంసించారు. ఇది ప్రాంతీయ భద్రత పట్ల భారత నిబద్ధతకు నిదర్శనమని కొనియాడారు. బలూచిస్థాన్‌లోని హింగ్లాజ్ మాత ఆలయం వంటి చారిత్రక ప్రదేశాలను ప్రస్తావిస్తూ, భారత్-బలూచిస్థాన్ మధ్య ఉన్న పురాతన బంధాన్ని గుర్తుచేశారు. ఆరు కోట్ల బలూచ్ ప్రజల తరఫున శాంతి, వాణిజ్యం, రక్షణ, భద్రత వంటి రంగాల్లో భారత్‌తో భాగస్వామ్యం కోరుకుంటున్నట్లు తెలిపారు.అయితే, మీర్ యార్ బలూచ్ రాసిన ఈ లేఖపై ఇప్పటివరకు భారత్, పాకిస్థాన్, లేదా చైనా ప్రభుత్వాల నుంచి ఎలాంటి అధికారిక స్పందన వెలువడలేదు. పాక్ ఆక్రమిత కశ్మీర్ గుండా వెళ్తున్నందున, సీపీఈసీ ప్రాజెక్టును భారత్ మొదటి నుంచి వ్యతిరేకిస్తున్న విషయం తెలిసిందే.

## వెనెజువెలాలో భారీ పేలుళ్లు

శబ్దాలు వినిపించాయని స్థానికులు పేర్కొన్నట్లు ఆదేశ మీడియా తెలిపింది. డ్రగ్స్ ను తరలిస్తున్న బోట్స్, జలాంతర్గాములపై అమెరికా దాడులను ముమ్మరం చేసింది. ఈ పరిణామాల నడుమ తాజాగా వెనెజువెలాలో పేలుళ్లు చోటుచేసుకున్నాయి. శనివారం తెల్లవారుజామున పేలుడు శబ్దాలు వినిపించడంతో.. ప్రజలు వీధుల్లోకి పరుగులు తీశారు.చమురు నిల్వలు, ఖనిజాల కోసం ట్రంప్ ప్లాన్అమెరికా సైన్యం విడుదల చేసిన వివరాల ప్రకారం.. మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టేందుకు జరిపిన 30 కంటే ఎక్కువ దాడుల్లో 107 మంది మరణించినట్లు తెలిపింది. వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురో మాత్రం మాదకద్రవ్యాల కార్యకలాపాలతో తమకు ఎలాంటి సంబంధాలు లేవని వాపోయారు. తమదేశంలో ఉన్న అతిపెద్ద చమురు నిల్వలు, అరుదైన భూమి ఖనిజ సంపద కోసం ట్రంప్ తనను అధికారం నుంచి తొలగించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కాగా.. ఇప్పటి వరకూ వెనెజువెలా ప్రభుత్వం, అమెరికా ఈ పేలుళ్లపై స్పందించకపోవడం గమనార్హం.

## అందుకే అసెంబ్లీ సమావేశాలను బహిష్కరించాం

వేముల ప్రశాంత్ రెడ్డి అసెంబ్లీ ప్రాంగణంలో మీడియాతో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు. ముఖ్యమంత్రి ప్రజా సమస్యలపై సమాధానాలు చెప్పకపోవడం అసెంబ్లీ ధర్మానికి విరుద్ధమని ఆయన ఆరోపించారు. "ప్రజా సమస్యలపై సమాధానం ఇవ్వకుండా ఇష్టానుసారం మాట్లాడుతూ, హరీశ్ రావును టార్గెట్ చేయడం అసహ్యకరం" అని తెలిపారు.ప్రశాంత్ రెడ్డి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వ్యవహారాన్ని కూడా ప్రశ్నించారు. అసెంబ్లీలో అధికారపక్షానికి మాత్రమే మైక్ ఇవ్వడం దారుణమని అన్నారు. అందుకే తాము అసెంబ్లీని బహిష్కరించామని తెలిపారు. "అసెంబ్లీని బహిష్కరించాల్సి రావడం బాధాకరం, ఇప్పటికైనా వారికి కనువిప్పు కలిగి, వచ్చే సమావేశాల్లోనైనా మాకు మైక్ ఇవ్వాలనేది మా డిమాండ్" అని చెప్పారు.అసెంబ్లీలో స్పీకర్ పక్షపాత వైఖరిని తెలంగాణ సమాజం గమనించిందని మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. ప్రశ్నోత్తరాల సమయంలో సుదీర్ఘ ప్రసంగం చేయడం శాసనసభ చరిత్రలో ఇప్పటివరకు లేదని తెలిపారు. ప్రశ్నోత్తరాల సమయంలో సీఎం రేవంత్ గంటన్నర పాటు మాట్లాడడం శాసనసభ నిబంధనకు విరుద్ధమని తెలిపారు. రాష్ట్రం ఆర్థికంగా దివాళా తీసిందని చెబుతూనే.. మూసీ ప్రక్షాళనకు వేల కోట్లు ఎట్లా ఖర్చు చేస్తారని హరీశ్‌రావు అడిగారని.. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పకుండా అడ్డగోలుగా మాట్లాడారని మండిపడ్డారు.ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి గంటన్నర పాటు మా సభ్యులపై అసభ్యంగా మాట్లాడటం దారుణమని వేముల ప్రశాంత్ రెడ్డి మండిపడ్డారు. స్పీకర్ అడ్డు చెప్పకుండా.. ప్రతిపక్షాలకు అవకాశం కల్పించకుండా చేయడం అన్యాయమని అన్నారు. ప్రతిపక్షానికి కనీసం మాట్లాడటానికి అవకాశం ఇవ్వడం లేదని తెలిపారు. ముఖ్యమంత్రి తప్పులను ఎత్తిచూపేందుకు మైక్ ఇవ్వడం లేదని అన్నారు. ముఖ్యమంత్రిని విమర్శిస్తే మైక్ ఇవ్వను అని స్వయంగా స్పీకర్ చెప్పడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. మాకు మైక్ ఇవ్వనప్పుడు అసెంబ్లీకి వెళ్లి ఏం లాభమని ప్రశ్నించారు. బీఆర్ఎస్ సభ్యులకు మాట్లాడేందుకు కనీసం అవకాశం కల్పించడం లేదని.. అందుకే బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ సమావేశాలను బహిష్కరించిందని స్పష్టం చేశారు.

## రోడ్డుకు అడ్డొచ్చిందని.. మామ ఇంటినే కూల్చేశా

ఇంటిని కూల్చివేసినట్లు గడ్కరీ స్వయంగా వెల్లడించారు. దీంతో, ఆయన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. దీంతో, నెటిజన్లు స్పందిస్తూ.. నితిన్ గడ్కరీ తనదైన శైలిలో నిర?యాలు తీసుకోవడంలో దిట్ట అంటూ కామెంట్స్ చేస్తున్నారు.ఇంతకీ ఏం జరిగిందంటే.. కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ, ఆయన సతీమణి కాంచన్ తాజాగా ప్రముఖ కొరియోగ్రాఫర్, దర్శకురాలు ఫరా ఖాన్ యూట్యూబ్ వ్లాగ్‌లో అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నితిన్ గడ్కరీ తన వ్యక్తిగత జీవితం, రాజకీయ ప్రస్థానానికి సంబంధించిన కొన్ని ఆసక్తికరమైన, షాకింగ్ విషయాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా ఫరా ఖాన్ వంటమనిషి దిలీప్.. నితిన్ గడ్కరీకి ఒక విజ్ఞప్తి చేశారు. తన ఊరిలో రోడ్డు వేయమని గడ్కరీని కోరగా.. ఫరా తమాషాగా దిలీప్ ఇంటి మీద నుంచే రోడ్డు వేయండి సార్ అని ఫన్నీ కామెంట్స్ చేశారు.

## శ్రీ గోవిందరాజస్వామి ఆలయ ఘటన దారుణాతి దారుణం

సీరియస్ గా స్పందించారు.ఘటనను దారుణాతి దారుణమైనదిగా అభివర్ణించారు. విషయంపై శనివారం స్పందిస్తూ ఒక మద్యం సేవించిన వ్యక్తి ఏకంగా టీటీడీ అనుబంధ దేవాలయంలోని రాజగోపురంపైకి ఎక్కడం పట్ల ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అందులోనూ సదరు వ్యక్తి తనకు మద్యం కావాలని డిమాండ్ చేయడాన్ని తప్పుబట్టారు. అక్కడ వరకు మద్యం తాగిన వ్యక్తి చేరుకున్నాడంటే భద్రత ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలో టీటీడీ ప్రతిష' పూర్తిగా మంటగలిసే పరిస్థితి నెలకొందని విమర్శించారు.తిరుమల కొండపై మద్యం, మాసం దొరుకుతున్నాయని ఆరోపణలు గుప్పించారు. తరచూ భద్రతా వైఫల్యాలు వెలికి వస్తున్నా.. వాటిని సవరించుకునే ప్రయత్నం జరగడం లేదని అన్నారు. ఇప్పటి వరకు భక్తుల భద్రతకే అనుకుంటే ఇప్పుడు టీటీడీ ఆధ్వర్యంలో దేవాలయాల భద్రతపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అభిప్రాయపడ్డారు. చైర్మన్ బీఆర్ నాయుడు వీఐపీ సేవల్లో తరిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఆయన దర్శనాల చిట్టా బయటపెట్టాలని డిమాండ్ చేశారు. సీఎంఓ నుంచి వచ్చే సిఫార్సు లేఖలకే ఎక్కువగా ప్రాధాన్యం ఇస్తున్నారని విమర్శించారు.

## సంప్రదాయ పరిశ్రమల బలోపేతానికి నిబద్ధతతో పని చేస్తోంది

బలోపేతం చేయడానికి కూటమి ప్రభుత్వం నిబద్ధతతో పని చేస్తోందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు.శ్రీకాకుళం జిల్లాలోని అంపోలు గ్రామంలో ఆయన శనివారం పర్యటించారు. ఎమ్మెల్యే గొండు శంకర్ తో కలిసి అగస్తేశ్వర చేనేత సహకార సంఘాన్ని కేంద్రమంత్రి సందర్శించారు. పర్యటనలో భాగంగా చేనేత కార్మికులతో కొంత సమయాన్ని గడిపారు. వారి కష్టసుఖాలు, మంచి చెడులను అడిగి తెలుసుకున్నారు. పలు సమస్యలను చేనేత కార్మికులు కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వాటికి సరైన పరిష్కారం చూపించాలని కోరగా అందుకు ఆయన సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ తరతరాలుగా సంప్రదాయ ఖాదీ నెయ్యడం కొనసాగిస్తున్న చేనేతకారుల నిబద్ధత ప్రశంసనీయం అన్నారు. వారితో కాసేపు గడిపితే వారిలోని నైపుణ్యం గొప్పతనం తెలిసిందన్నారు. చేనేతకారులు తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. అదే విధంగా వారి వ్యాపారం, వృత్తి అభివృద్ధికి అన్ని విధాల సహాయాన్ని అందిస్తానని హామీనిచ్చారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సంప్రదాయ పరిశ్రమలను బలోపేతం చేస్తోందన్నారు. గ్రామీణ స్థాయిలో కళాకారులు, కార్మికులకు సాధికారత కల్పించడానికి నిబద్ధతతో పని చేస్తోందని స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వోకల్ ఫర్ లోకల్ పిలుపునకు అనుగుణంగా స్థానిక కుటీర పరిశ్రమలను ప్రోత్సహిద్దామని పిలుపునిచ్చారు. అందుకోసం ప్రతిఒక్కరం స్థానిక సంప్రదాయ ఉత్పత్తులను ఉపయోగించాలని కోరారు.

## సమస్యలను పరిష్కరించి పనులు పూర్తి చేస్తాం

గుంటూరులోని శంకర్ విలాస్ సెంట్రల్ రైల్వే బ్రిడ్జ్ పనుల్లో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించి ప్రాజెక్టును పూర్తి చేస్తామని కేంద్ర గ్రామీణాభివృద్ధి, సమాచార శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు.శంకర్ విలాస్ సెంట్రల్ రైల్వే బ్రిడ్జ్ పనులను ఆయన శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ గుంటూరు నగరాభివృద్ధికి అత్యంత కీలకమైన ఈ ప్రాజెక్టు పనులు శరవేగంగా సాగుతున్నాయని వెల్లడించారు. ఇప్పటికే బ్రిడ్జికి సంబంధించిన పిల్లర్ల నిర్మాణం పూర్తయ్యిందని పేర్కొన్నారు. అవసరమైన అన్ని సాంకేతిక అనుమతులు కూడా సాధించినట్లు తెలిపారు. సౌత్ సెంట్రల్ రైల్వే నుంచి తుది అనుమతి లభించిన వెంటనే, రాబోయే 10 నుంచి 15 రోజుల్లోనే భారీ క్రేన్లను రంగంలోకి దించుతామన్నారు. బ్రిడ్జి సెంటర్ పార్ట్ తొలగింపు పనులను యుద్ధప్రతిపాదికన ప్రారంభిస్తామని మంత్రి స్పష్టం చేశారు.ప్రాజెక్టులో ఎదురవుతున్న భూసేకరణ , స్థానిక షాపుల యజమానుల సమస్యలపై ఇప్పటికే అధికారులతో చర్చలు జరిగాయన్నారు. వీటిని త్వరలోనే సామరస్యపూర్వకంగా పరిష్కరిస్తామని కేంద్రమంత్రి హామీ ఇచ్చారు.

## రాష్ట్రంలో పీక్స్‌కు చేరిన ప్రాజెక్ట్ వార్.. అధికార, విపక్షల మధ్య ప్రజెంటేషన్ యుద్ధం

తెలంగాణ ప్రజలకు హామీ ఇస్తున్నామని అన్నారు.కృషా నది జలాల్లో నల్గొండ, ఖమ్మం జిల్లాల్లో కొందరు రైతులు ఆదారపడి ఉన్నారని చెప్పారు. నీటి హక్కులు కాపాడటంలో గత ప్రభుత్వం కంటే తాము సమర్థవంతంగా పని చేశామన్నారు. కృష్ణా జలాల విషయంలో తెలంగాణకు తీరని అన్యాయం చేసింది గత ప్రభుత్వమేనని ఆరోపించారు.కృష్ణా బేసిన్‌పై ఉన్న ఇరిగేషన్ ప్రాజెక్టులను బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని మంత్రి ఉత్తమకుమార్‌రెడ్డి అన్నారు. కృష్ణా జలాలపై అసెంబ్లీలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన మంత్రి.. పాలమూరులో బీఆర్ఎస్ తట్టెడు మట్టి ఎత్తి పోయలేదని మండిపడ్డారు. వచ్చే మూడేళ్లల్లో కృష్ణా బేసిన్ ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్న ఉత్తమ్.. పాలమూరు ప్రాజెక్ట్ తరవాత కాళేశ్వరం మొదలైనా ఇప్పటికీ పాలమూరు పూర్తి కాలేదన్నారు."కాళేశ్వరం ప్రాజెక్ట్ కోసం 90 వేల కోట్లు ఖర్చు చేశారు.. పాలమూరు కు కేవలం 27వేల కోట్లు మాత్రమే. కాళేశ్వరానికి అన్ని అనుమతులు వచ్చాయి. పాలమూరకు ఇప్పటికీ అనుమతులు పూర్తిగా రాలేదు. పాలమూరు ప్రాజెక్టును కావాలనే బీఆర్ఎస్ నిర్లక్ష్యం చేసింది బీఆర్ఎస్ సభ్యులు సభకు ఎందుకు రావడం లేదు. కేసీఆర్.. కృష్ణా , గోదావరి జలాలపై ఎన్నో అనుమానాలు వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలోనే తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగింది. బీఆర్ఎస్ తప్పుడు ప్రచారాన్ని మేం ఖండిస్తున్నాం" అని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు.'కృష్ణా నీటిలో చుక్క నీరు వదులుకోం. తెలంగాణ హక్కులను కాపాడటంతో రాజీపడం. తెలంగాణకు 299 టీఎంసీలు, ఏపీకి 512 టీఎంసీలకు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సంతకాలు చేశారు. తెలంగాణకు బీఆర్ఎస్ తీవ్ర అన్యాయం చేసింది. తెలంగాణకు 34 శాతం నీళ్లు చాలు అని కేసీఆర్, హరీష్‌రావు సంతకాలు చేశారు. కేసీఆర్ తను ముఖ్యమంత్రిగా అబద్ధాలు చెప్పారు. కూర్చువేసుకొని దేవరకద్ర ప్రాజెక్టు పూర్తి చేస్తామని చెప్పారు.. కానీ ఇప్పటికీ కాలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 24 వేల కోట్ల బడ్జెట్ల ఇరిగేషన్‌కు కేటాయిస్తే అందులో 16 వేల కోట్లు ఇంట్రెస్ట్‌కే వెళ్లాయి. కాళేశ్వరం ప్రాజెక్టు ను 2నుంచి 3టీఎంసీ లకు పెంచారు... పాలమూరు ప్రాజెక్టును 1.5 నుంచి 1టీఎంసీకి పంపారు" అని ఉత్తమ్ చెప్పుకొచ్చారు. తెలంగాణ అసెంబ్లీలో కృషా? నదీ జలాల హక్కులపై లఘు చర్చ ప్రారంభమైంది. ఈ సందర్భంగా రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. కృషా? నదీ జలాల విషయంలో గొప్పగా చేశామంటూ బీఆర్ఎస్ పార్టీ చెప్పుకుంటోందని విమర్శించారు. కృషా? నదీ జలాల్లో ఒక్క నీటి చుక్క కూడా వదులుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. తెలంగాణ హక్కులను కాపాడటంలో ఎక్కడా రాజీపడబోమని తేల్చిచెప్పారు.బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలోనే కృషా? జలాలపై తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని మంత్రి ఆరోపించారు. తెలంగాణకు 299 టీఎంసీలు, ఆంధ్రప్రదేశ్‌కు 512 టీఎంసీలుగా నీటి వాటాలపై బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే సంతకాలు చేశారని గుర్తుచేశారు. అంతేకాదు తెలంగాణకు కేవలం 34 శాతం నీళ్లు సరిపోతాయని కేసీఆర్, హరీష్ రావులు అంగీకరించారని విమర్శించారు. పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇరిగేషన్ పేరుతో రూ.1.80 లక్షల కోట్లకు పైగా ఖర్చు చేశారని వెల్లడించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 299 టీఎంసీలకు ఒప్పుకుని తెలంగాణకు మరణశాసనం రాసినట్లయ్యిందని మంత్రి మండిపడ్డారు. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ముందు కృషా? నదీ జలాల్లో తెలంగాణకు 783 టీఎంసీలు కేటాయించాలంటూ ప్రభుత్వం బలమైన వాదనలు వినిపిస్తోందని స్పష్టం చేశారు. కృషా? నదీ పరివాహక ప్రాంతంలో దాదాపు 73 శాతానికి పైగా భూభాగం తెలంగాణలోనే ఉందని పేర్కొన్నారు.పాలమూరు - రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు రూ.83 వేల కోట్లకు పైగా ఖర్చు అవుతోందన్నారు. ఇప్పటికీ మట్టి, కాంక్రీట్ పనులు మిగిలి ఉన్నాయన్నారు. మూడేళ్లలో పూర్తి కావాల్సిన ప్రాజెక్టుల్లో కేవలం 35 శాతం పనులే జరిగాయని విమర్శించారు. కుర్చీ వేసుకుని కూర్చుంటా అని కేసీఆర్ అన్నారని, ఆ కుర్చీ ఎక్కడ పోయిందో, కేసీఆర్ ఎక్కడికి వెళ్లారో చెప్పాలని ఎద్దేవా చేశారు. మూడేళ్లలో పూర్తి చేస్తానని చెప్పి ప్రజలను మోసం చేశారని మంత్రి ఆరోపించారు. కృషా? బేసిన్ ప్రాజెక్టులకు రూ.41 వేల కోట్లు, గోదావరి బేసిన్ ప్రాజెక్టులకు రూ.1.20 లక్షల కోట్లను గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఖర్చు పెట్టిందని ఉత్తమ్ వెల్లడించారు. అయితే కాళేశ్వరం ప్రాజెక్టులో ఒక్క టీఎంసీ కూడా అదనంగా పెంచారని.. అదే సమయంలో పాలమూరు%--%రంగారెడ్డి ప్రాజెక్టులో టీఎంసీలను తగ్గించారని మండిపడ్డారు.ఏపీ, తెలంగాణ మధ్య కృషా? నదీ జలాలపై బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పు త్వరలో వెలువడనుందని మంత్రి తెలిపారు. తాను స్వయంగా ట్రిబ్యునల్ వాదనలకు హాజరవుతున్నానని, కృషా? నదీ జలాల్లో తెలంగాణకు 72 శాతం వరకు నీటి కేటాయింపులు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ తెలంగాణకు అత్యంత కీలకమని స్పష్టం చేశారు. మొత్తం 814 టీఎంసీల కృషా? నీళ్లను తెలంగాణ, ఏపీకి న్యాయంగా కేటాయించాలన్నారు. తెలంగాణకు కృషా? నదిలో 72 శాతం వాటా కావాలని వాదనలు వినిపిస్తున్నామని చెప్పారు.

## కొండగట్టు అభివృద్ధికి కర సేవకుడిని అవుతా

వసతి సముదాయం, దీక్షా విరమణ మండపం నిర్మాణాలకు పవన్ కళ్యాణ్ శనివారం శంకుస్థాపనలు చేశారు.తెలంగాణ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు జనసేన పార్టీ అధ్యక్షుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు.కొండగట్టు అంజనేయను దర్శించిన ఆయన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం 2008 నుంచి తనకు తెలుసని చెప్పారు. ఉస్మానియాలో ఎన్ఎస్‌యూ నాయకుడిగా ఉన్నపుడు, తనతోపాటు కలిసి పనిచేసే వారని తెలిపారు. తెలంగాణ ప్రజలు, సమాజం పట్ల బాధ్యత కలిగిన వ్యక్తి అని చెప్పారు. తనకు పునర్జన్మనిచ్చిన కొండగట్టు అంజన్నస్వామి దివ్య అనుగ్రహానికి ప్రత్యక్ష సాక్షి సత్యం అని తెలిపారు.తాను గతంలో కొండగట్టు సందర్శించినపుడు అర్చకులు అప్పట్లో సత్రం కావాలని కోరుకున్నారని, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత స్వామి ఆశీస్సులతో ఈ కార్యక్రమం చేపట్టడం ఆనందంగా ఉందన్నారు. ఈ అభివృద్ధి పనులు స్వామి ఆదేశంగా భావిస్తున్నానని. బలమైన సంకల్పంతో చేపట్టిన పనికి టీటీడీ బోర్డు తగిన సహకారం అందించినందుకు ఆనందంగా ఉందని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఆంజనేయస్వామి అందరి దేవుడు అని, విశ్వాంతర్యామి అని జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు.జగిత్యాల జిల్లా కొండగట్టు అంజన్నను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ అంజనేయ స్వామి ఓ ప్రాంతానికి మాత్రమే దేవుడు కాదన్నారు. తమ ఇలవేల్పు ఆంజనేయ స్వామికి సేవ చేసుకోవడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని చెప్పారు. కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయ గిరి ప్రదక్షిణ మార్గాన్ని కూడా సాకారం అందిస్తామన్నారు. అందరూ పూనుకుంటే ఆంజనేయస్వామి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేద్దామని పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. రామభక్తులు అనుకుంటే కానిదంటూ ఏదీ ఉండదన్నారు. త్వరలోనే కొండగట్టు ఆలయంలో మరిన్ని అభివృద్ధి పనులు జరగాలని ఆకాంక్షించారు. ప్రస్తుతం జరుగుతున్న పనులు ఆంజనేయస్వామి ఆదేశంగా భావిస్తున్నానని చెప్పారు. బలమైన సంకల్పంతో చేపట్టిన పనికి తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు తగిన సహకారం అందించినందుకు ఆనందంగా ఉందని పవన్ కళ్యాణ్ తెలిపారు.వసతి సముదాయం, దీక్షా మండపానికి శంకుస్థాపనకాగా కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానంలో తిరుమల తిరుపతి దేవస్థానం నిధులు రూ.35.19 కోట్లతో వసతి సముదాయం, దీక్షా విరమణ మండపం నిర్మాణాలకు పవన్ కళ్యాణ్ శనివారం శంకుస్థాపనలు చేశారు. 2024 ఎన్నికల ముందు వారాహి యాత్ర ప్రారంభ సమయంలో కొండగట్టు ఆంజనేయస్వామి దర్శనానికి పవన్ కళ్యాణ్ వెళ్లారు. అప్పుడు ఆలయంలో వసతి సముదాయం, దీక్షా మండపం అవసరాన్ని పవన్ కళ్యాణ్ దృష్టికి ఆలయ అధికారులు, పండితులు తీసుకెళ్లారు. సుదూర ప్రాంతాల నుంచి స్వామి దర్శనానికి వస్తున్న భక్తులు, ఆంజనేయస్వామి మాల ధరించి వస్తున్న స్వాములు పడుతున్న ఇబ్బందులను పవన్‌కి తెలిపారు. దీంతో ఈ విషయాన్ని టీటీడీ దృష్టికి పవన్ కళ్యాణ్ తీసుకెళ్లారు. ఈ మేరకు టీటీడీ ధార్మిక మండపాల నిర్మాణాల నిమిత్తం వెచ్చిస్తున్న నిధుల నుంచి రూ.35.19 కోట్లను కొండగట్టు ఆలయంలో సత్రం, దీక్షల విరమణ మండపాలను నిర్మించేలా కేటాయించింది. ఈ నిధులతో మొత్తం 96 గదుల వసతి సముదాయం, 2 వేల మంది భక్తులు దీక్షలు విరమించేలా అతి పెద్ద మండపం అందుబాటులోకి రానున్నాయి. ఈ పనులకు పవన్ కళ్యాణ్ శనివారం శంకుస్థాపన చేశారు. అంతకుముందు వేదపండితులు శాస్త్రోక్తంగా ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, స్వామి వారి దర్శనం చేయించారు. కొండగట్టు ఆంజనేయస్వామి తన ఇంటి ఇలవేల్పు అని ఆయన దయతోనే తనకు పునర్జన్మ లభించిందని జనసేన అధినేత ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు.కొండగట్టు ఆంజనేయ స్వామిని టిటిడి బోర్డు చైర్మన్ బిఆర్ నాయుడుతో కలిసి పవన్ కళ్యాణ్ దర్శించుకున్నారు. అనంతరం నేరుగా వెళ్లి స్వామివారిని దర్శించుకున్న పవన్ కళ్యాణ్ టిటిడి సహకారంతో రూ 35.19 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 96 వసతి గదులు, ఒకేసారి రెండు వేల మంది దీక్షాపరులు మాల విరమణ చేసేలా విరమణ మండపాలకు శంకుస్థాపన చేశారు.

## ఆరు నెలల్లో మౌలిక వసతులు పూర్తి

ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు ఆయన తెనాలి ఎమ్మెల్యే ఆలపాటి శ్రవణ్ కుమార్‌తో కలిసి గ్రామ సభలలో పాల్గొన్నారు. ఈ పర్యటనలో భాగంగా మొదటి రోజు నేలపాడు, మల్కాపురం గ్రామాల్లోని నివాసితులు, రైతులు, అధికారులతో మంత్రి ముఖాముఖి నిర్వహించారు. రాజధాని నిర్మాణంలో భాగంగా చేపట్టిన ట్రంక్ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ప్లాట్ల అభివృద్ధి, ఇతర ప్రాథమిక మౌలిక సదుపాయాల పురోగతిని ఆయన వివరించారు. ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించి పనుల్లో నాణ్యత పాటించాలని అధికారులను మంత్రి ఆదేశించారు.రాబోయే ఆరు నెలల్లోగా పూర్తి చేస్తామని మంత్రి నారాయణ ధీమా వ్యక్తం చేశారు. గతంలో నిలిచిపోయిన లేఅవుట్ ఫార్మేషన్ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపడుతున్నామని పేర్కొన్నారు. రైతులకు కేటాయించిన ప్లాట్లలో అన్ని సదుపాయాలు కల్పించడమే తమ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యం అని తెలిపారు. ప్రధానంగా రహదారుల అనుసంధానం, తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు వివరించారు. ఎమ్మెల్యే శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ రాజధాని ప్రాంత అభివృద్ధిపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించి, వారి భాగస్వామ్యంతోనే నవ్యాంధ్ర రాజధానిని ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దుతామని ప్రకటించారు.అనంతరం రాజధాని ప్రాంతంలో ప్రభుత్వ భవన నిర్మాణాలను పరిశీలించారు. 4,026 గృహ సముదాయాల నిర్మాణం జరుగుతోందన్నారు. 500 గ్రౌండ్ ఫ్లోర్ నివాసాలు మినహా మిగతావన్నీ మార్చి 31 నాటికి పూర్తి చేస్తామని మంత్రి నారాయణ ప్రకటించారు. మంత్రులు, జడ్జిల నివాసాల్లో బ్రిక్స్ వర్క్ పూర్తయ్యిందన్నారు. జనవరి 7 నుంచి రెండో విడత ల్యాండ్ పూలింగ్ ప్రారంభించనున్నాం అన్నారు. ల్యాండ్ పూలింగ్ కు మెజారిటీ ప్రజలు అంగీకరించారని తెలిపారు. కొందరు తమ దృష్టికి తెచ్చిన సమస్యలను పరిష్కరిస్తామన్నారు.ఏపీ రాజధాని అమరావతిలో రాష్ట్ర మంత్రులు, ఐఏఎస్ అధికారులు, జడ్జీల కోసం నిర్మిస్తున్న నివాస భవనాల పనులు ఈ ఏప్రిల్‌లో పూర్తి చేసి హ్యాండోవర్ చేయనున్నట్లు రాష్ట్ర మంత్రి నారాయణ తెలిపారు. అమరావతిలో మొత్తం 4,026 భవనాలు, ఫ్లాట్లు నిర్మాణంలో ఉన్నాయని వెల్లడించారు. వీటిలో 186 బంగ్లాలు, మిగతా 3,840 భవనాలు అపార్ట్‌మెంట్ మోడల్లో రూపొందిస్తున్నట్లు మంత్రి వివరించారు.ఈ ఏడాది అమరావతిలో ఎక్కువ వర్షాల కారణంగా కొన్ని పనులు ఆలస్యమయ్యాయని తెలిపారు. అయితే, ప్రస్తుతం అన్ని నిర్మాణాలను పూర్తి చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. మంత్రుల బంగ్లాలు ఎక్కువ భాగం ఇప్పటికే పూర్తయినట్లు, జడ్జీల బంగ్లాల్లో బ్రిక్ వర్క్, ప్లాస్టింగ్ తుది దశకు చేరిందని, అలాగే అఖిల భారత సర్వీసు అధికారుల టవర్స్ కూడా తుది దశలో ఉన్నాయని తెలిపారు.500 నివాస సముదాయాలను మినహా మిగతా భవనాలను మార్చి నెలాఖరు నాటికి పూర్తి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నామని నారాయణ చెప్పారు. అన్ని భవనాలు పూర్తయిన తర్వాత, జీఏడీ కి హ్యాండ్ ఓవర్ చేస్తామని, వారు కేటాయింపు ప్రక్రియను చేపడతారని వెల్లడించారు. అలాగే, అమరావతి సీడ్ యాక్సెస్ రోడ్ కోసం భూసేకరణ నోటిఫికేషన్ జనవరి 7న జారీ చేస్తామని, ఇంకా 4.5 ఎకరాల భూమి సేకరించాల్సి ఉందని తెలిపారు. ఇందులో 2 ఎకరాలు ఇచ్చేందుకు రైతులు సుముఖంగా ఉన్నట్లు మంత్రి నారాయణ వెల్లడించారు.ఈ ప్రాజెక్ట్ పూర్తయిన తర్వాత, రాష్ట్ర మంత్రులు, అధికారులు, జడ్జీలు కోసం ఆధునిక, సౌకర్యవంతమైన నివాస వసతులు అమరావతిలో అందుబాటులోకి వస్తాయి.సావిత్రిబాయి పూలే పోరాట ఫలితంగానే నేడు కోట్లాది మంది ఆడబిడ్డలు చదువుకుంటున్నారని కొనియాడారు. అక్షరాస్యత తక్కువగా ఉన్న గద్వాల, నాగర్ కర్నూల్ జిల్లాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని ఆమె ప్రకటించారు. అసమానతలు లేని సమాజం కోసం పరితపించి, బాలికల విద్య కోసం సావిత్రిబాయి పూలే చేసిన అకుంఠిత దీక్షను స్ఫూర్తిగా తీసుకొని అక్షరాస్యత పెంపునకు కృషి చేస్తామని కల్వకుంట్ల కవిత సంకల్పించారు. సావిత్రిబాయి పూలే గారి స్ఫూర్తితో మహిళా విద్యాభివృద్ధి కోసం పాటుపడదాం అని ఆమె ట్విట్టర్ వేదికగా తెలిపారు. తెలంగాణలో అభివృద్ధి పనులు జరగడం లేదని.. అయిన సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంతోనే ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయాయని ఆరోపణలు చేశారు. ఇవాళ(శనివారం) సూర్యాపేట జిల్లాలో జనం బాటలో భాగంగా కవిత పర్యటించారు. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలు, రైతులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈక్రమంలో ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని భరోసా కల్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు కవిత.సూర్యాపేట జిల్లాలో అభివృద్ధి పనులు ఎక్కడవి అక్కడే ఆగిపోయాయని.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. జిల్లా అభివృద్ధిలో ఎలాంటి పాత్ర పోషించాలనే విషయంపై తాను దృష్టి పెట్టానని చెప్పుకొచ్చారు. అర్వపల్లి మండలంలోని కేజీబీవీ స్కూల్‌ను పరిశీలించానని తెలిపారు. గత ఏడాదిలో తుపాను వచ్చి ఈ స్కూల్ మునిగిపోతే కలెక్టర్ వచ్చి పరిశీలించారని.. కానీ ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు ఎందుకు తీసుకోలేదని నిలదీశారు .

## అధికారాన్ని అడ్డుపెట్టుకుని దుర్మార్గంగా దాడులా?

వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ మండిపడ్డారు. ఈ తరహా దాడులు, దౌర్జన్యాలు, అక్రమ కేసులతో వైఎస్సార్‌సీపీ నేతలను, కార్యకర్తలను ఇబ్బందులు పెట్టడం ఎంత మాత్రం సరికాదని హెచ్చరించారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని టీడీపీ నాయకులు చేస్తున్న దౌర్జన్యాలను, అనైతిక కార్యక్రమాలను, అరాచకాన్ని ప్రజలు గమనిస్తున్నారని, వారికి గట్టిగా బుద్ధి చెప్పే రోజు త్వరలోనే వస్తుందన్నారు.టీడీపీ వర్గీయుల చేతిలో గాయపడిన విజయ ప్రతాప్‌రెడ్డి ఆరోగ్యంపై ఆయన తండ్రి భోగతి నారాయణరెడ్డితో వైఎస్ జగన్ శుక్రవారం ఫోన్‌లో మాట్లాడి పరామర్శించారు. దాడి జరిగిన తీరును నారాయణరెడ్డి జగన్‌కు వివరించారు. పోలీసు వ్యవస్థను అడ్డం పెట్టుకుని టీడీపీ అధికార దుర్వినియోగానికి పాల్పడడం దారుణమని ఈ సందర్భంగా వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి నాయకుల వైఫల్యాలను ప్రశ్నిస్తే ఇలా భయోత్పాతం సృష్టిస్తుండటాన్ని ప్రజలు గమనిస్తున్నారని గుర్తుంచుకోవాలన్నారు.వైఎస్సార్‌సీపీ నాయకులంతా ధైర్యంగా ఉండాలని, పార్టీ అందరికీ అండగా ఉంటుందని జగన్ భరోసా ఇచ్చారు. రాజకీయాలు ఇంతలా దిగజారిపోవడం దురదృష్టకరమన్నారు. చేయకూడని తప్పులు చేస్తున్న వారిపై వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రాగానే చట్ట ప్రకారం తగిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. ప్రతాప్‌రెడ్డి కుటుంబానికి వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. సంఘ సంస్కర్త సావిత్రి బాయి పూలే జయంతి. ఆ మహనీయురాలి జయంతి సందర్భంగా ఆమెకు నివాళులర్పించారు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. మహిళల అభ్యుదయానికి విద్యే నాంది అని దృఢంగా నమ్మి, సమాజపు కట్టుబాట్లను ధైర్యంగా ఎదుర్కొంటూ 1848లోనే పూణేలో దేశంలో తొలి బాలికల పాఠశాలను స్థాపించిన భారతదేశపు తొలి మహిళా గురువు సావిత్రి బాయి పూలే అని కొనియాడారు.ఇదిలా ఉంచితే, వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. సావిత్రీబాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు పార్టీ నేతలు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష?, గ్రీవెన్స్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు నారాయణ మూర్తి, పలువురు బీసీ నేతలు హాజరయ్యారు.

## బీఆర్ఎస్, కాంగ్రెస్ తీరుతోనే..కృష్ణా జలాల్లో అన్యాయం

ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన బాధ్యతను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించింది. మిత్రపక్షాన్ని కాపాడుకునే ప్రయత్నం చేస్తోంది. ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ అన్ని రంగాల్లో గణనీయమైన పురోగతి సాధించింది. కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు మాత్రం రాజకీయ దూషణలకే పరిమితమై ప్రజల విశ్వాసాన్ని కోల్పోయాయి. తక్షణమే ఈ వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి. దేశ ప్రజలకూ, గౌరవ ప్రధానికీ నిస్సందేహంగా క్షమాపణ చెప్పాల్సిందే' అని బండి సంజయ్ డిమాండ్ చేశారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి తెలంగాణ సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు క్షమాపణ చెప్పాల్సిందేనని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. ప్రధాని మోదీపై కూనంనేని చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు.అసెంబ్లీ వేదికపై ఇలాంటి వ్యాఖ్యలకు ఏమాత్రం స్థానం లేదని అన్నారు. దేశవ్యాప్తంగా కమ్యూనిస్టు భావజాలం ప్రజాదరణ కోల్పోవడానికి ఇలాంటి బాధ్యతలేని, అసభ్యకరమైన భాషే కారణమని విమర్శించారు.తెలంగాణ అసెంబ్లీలో అటువంటి వ్యాఖ్యలను స్పీకర్ అనుమతించడం బాధాకరమని బండి సంజయ్ అన్నారు. ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించాల్సిన బాధ్యతను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని, మిత్రపక్షాన్ని కాపాడుకునే ప్రయత్నంలో భాగంగానే ఈ వ్యవహారం చోటుచేసుకుందని ఆరోపించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ అన్ని రంగాల్లో గణనీయమైన పురోగతి సాధించిందని పేర్కొన్నారు.కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు మాత్రం రాజకీయ దూషణలకే పరిమితమై ప్రజల విశ్వాసాన్ని కోల్పోయాయని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. కూనంనేని తన వ్యాఖ్యలను తక్షణమే ఉపసంహరించుకుని, దేశ ప్రజలకు అలాగే ప్రధాని నరేంద్ర మోదీకి క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాల విధానాలతోనే కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరిగిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ విమర్శించారు. వారి తప్పులను కప్పిపుచ్చుకోవడానికే కేంద్రంపై బురద చల్లుతున్నారని మండిపడ్డారు. ఆ రెండు పార్టీలు తమ తప్పును ఒప్పుకొని రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. "నీటి వాటాల్లో తెలంగాణకు మొదట అన్యాయం చేసిందే కాంగ్రెస్. రాష్ట్ర విభజన చట్టంలో కృష్ణా జలాల వాటా పంపిణీలో సెక్షన్ 89ను చేర్చి అన్యాయం చేసింది. తర్వాత కేసీఆర్ ప్రభుత్వం కృష్ణా జలాల్లో 299టీఎంసీలు చాలని సంతకం చేసి తెలంగాణ హక్కులను కాలరాసింది" అని విమర్శించారు. 'పాలమూరు-రంగారెడ్డి'కి సంబంధించి కేంద్రం అడిగిన వివరాలివ్వకుండా బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశాయని.. అందుకే డీపీఆర్‌ను కేంద్రం వెనక్కి పంపిందని తెలిపారు. ఇప్పటికైనా ఆ తప్పిదాలను సరిదిద్దాలని సూచించారు. కాగా, మూడు రోజుల పర్యటన నిమిత్తం అండమాన్ నికోబార్ దీవులకు వెళ్లిన బండి సంజయ్.. శుక్రవారం అక్కడి 'కాలాపానీ' జైలును సందర్శించారు.

# బోనకల్ గ్రామంలో అంగన్వాడి పిల్లలకు యూనిఫామ్ డ్రస్ లు అందజేసిన సర్పంచ్ - ఉప సర్పంచ్

### చిన్న పిల్లలకు కన్నతల్లి తర్వాత తల్లి అంగన్వాడి టీచరే

### పిల్లలకు క్రమశిక్షణ నేర్పించడంలో అంగన్వాడి టీచర్ దే కీలకపాత్ర

### బానోతు కొండ...







బోనకల్, నేటి శుభోదయ :: బోనకల్ మండల కేంద్రంలో గల అంగన్వాడి కేంద్రంలో ఏర్పాటు చేసిన యూనిఫామ్ డ్రస్సులను శనివారం అంగన్వాడి పిల్లలకు సర్పంచ్ బానోతు జ్యోతి, ఉప సర్పంచ్ బానోతు కొండ, పంచాయతీ కార్యదర్శి కోల రాజేశ్వరి అందజేశారు. ఈ సందర్భంగా బానోత్ కొండ మాట్లాడుతూ... పిల్లలు చిన్నతనం నుండి స్కూలుకు అలవాటు కావాలనే సదుద్దేశంతో అంగన్వాడీ కేంద్రాలు ఏర్పడ్డాయని పిల్లలకు కన్నతల్లి తర్వాత అంగన్వాడి టీచరే తల్లి లాగా చూసుకొని పిల్లలకు క్రమశిక్షణ నేర్పిస్తుందని పేర్కొన్నారు. పిల్లలు చిన్నతనం నుండి బడిబాటబట్టే విధంగా అంగన్వాడి కేంద్రాలు సహాయపడతాయని ఆయన అన్నారు. క్రమశిక్షణ మరియు చక్కటి విద్య నేర్పించే విషయంలో అంగన్వాడి టీచర్లు కీలక పాత్ర ఉంటుందని దానికి అనుగుణంగా వారు వ్యవహరించాలని కొండ సూచించారు. ఈ కార్యక్రమంలో బోనకల్ గ్రామం అన్ని అంగన్వాడీ కేంద్రాల టీచర్లు మరియు ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# బోనకల్ హైస్కూల్ కు మంచినీటి సరఫరా మరమ్మతులు చేయించిన ఉప సర్పంచ్ బానోత్ కొండ





(నేటి శుభోదయ): బోనకల్ మండల కేంద్రంలో గల ఉన్నత పాఠశాలకు మంచినీటి సరఫరా మరమ్మతులు వినియోగంలో లేకపోవడంతో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు.. పంచాయతీ కార్యాలయానికి సమాచారం ఇవ్వగా... స్పందించిన గ్రామ ఉప సర్పంచ్ బానోతు కొండ పంచాయతీ సిబ్బందిచే శనివారం మంచినీటి సరఫరా మరమ్మత్తులను చేయించారు. వెంటనే స్పందించి మరమ్మత్తులు చేయించిన ఉప సర్పంచ్ బానోతు కొండాకు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది మరియు విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు.

# చెత్త కుప్పగా మారిన ప్రభుత్వ పాఠశాల

### బంగరిగళ్ళ మహేందర్ బి ఎస్ పి పార్టీ.

### ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బహుజన్ సమాజ్ పార్టీ డిమాండ్.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి జనవరి 3: ఆదిబట్ల సర్కిల్ కొంగరకలాన్ గ్రామం డివిజన్ (54) ప్రాథమిక పాఠశాల ముందు చెత్త వేస్తూన్నా పట్టించుకొని ప్రభుత్వ అధికారులు పాఠశాల ముందు చెత్త వేయడం వాళ్ళ రకరకాల దోమలు క్రిమి కిటకాలు కుట్టి పిల్లలు ఉపాధ్యాయులు అనారోగ్యనికి గురి అవుతున్నారు కావునా గ్రామస్తులు కూడా అక్కడ చెత్త వేయరదు. వెంటనే స్పందించి ఆదిబట్ల సర్కిల్ డ్యూపూటి కమిషనర్ చెత్త శుభ్రం చేయించాలని ప్రాథమిక పాఠశాల ముందు చెత్త వేయకుండా చూడాలని. బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తున్నాను.

# ఘనంగా సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలు.

### పేరెంట్స్ కమిటీ సభ్యులు కంబాలపల్లి భాస్కర్.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి జనవరి 3: మంచాల మండలంలోని ఆరుట్ల గ్రామంలో అర్జున వాడలో పేరెంట్స్ కమిటీ సభ్యులు కంబాలపల్లి భాస్కర్, ఎండి సలాం ఎక్స కోప్షన్ సభ్యులు ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది.సావిత్రిబాయి పూలే జనవరి 3 1831 లో మహారాష్ట్ర నైగాన్ 10 మార్చ్ 1897 ప్లేగు వ్యాధితో మరణించారు తొమ్మిది సంవత్సరాల వయసులో జ్యోతిరావు పూలే గారిని వివాహం చేసుకుంది ఈ దంపతులకు సొంత పిల్లలు లేరు 1872లో జస్వంత్ రావు గ్రామీణ కుమారుడు ని దత్తత తీసుకున్నారు సామాజిక సమస్యల గురించి స్త్రీలను చైతన్య పరచడానికి 1852లో మహిళ సేవ మండల్ అనే మహిళ సంఘాన్ని స్థాపించింది మహాత్మ జ్యోతిరావు పూలే 1990 నవంబర్ 28న మరణించడంతో భారత దేశ చరిత్రలో భర్త చితికి భార్య నిప్పు పెట్టిన ఘటన ఇది తన భర్తతో కలిసి 1848 పూణేలో మొట్టమొదటిగా బాలికల పాఠశాలను ప్రారంభించింది సావిత్రిబాయి పూలే చదువుల తల్లి అస్పృష్టత మహిళలకు చదువు వద్దని చేసిన ప్రయత్నాలను తిప్పి కొట్టి పేదవారి అందరికీ చదువుకోవాలని తనకు ఎన్ని ఇబ్బందులు పెట్టిన ఎదురు ఉండి నిలబడి మహిళలకు చదువు విజ్ఞానాన్ని పెంచిన తల్లి అలాంటి తల్లి సావిత్రిబాయి పూలే మహనీయులు జ్యోతిరావు పూలే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఈ సమాజానికి ఎంతో సేవ చేసినటువంటి మహనీయులు అలాంటి మహనీయుల బాటలో విద్యార్థి లోకం ప్రయాణించాలి ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్వప్న టీచర్,వేడిటే భాస్కర్, కాసుల ఆంజనేయులు, మంకు మహేష్, కొండిగారి రాములు, కంబాలపల్లి శాంత, ఏర్పుల స్వప్న, మంకు మనోహర, తదితరులు పాల్గొన్నారు.

# యాప్ సోపాలు అనే వార్త అవాస్తవం

### అగ్రికల్చర్ యాచారం మండల అధికారి రవినాథ్.




ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి జనవరి 3: మన రంగారెడ్డి జిల్లాలోనే ఈ ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ అమలులో లేదు.యూరియాను రైతులకు నేరుగా యూరియా ఉన్న డీలర్ (పి ఏ సి ఎస్,ఏ ఆర్ ఎస్ కె, హెచ్ ఏ సి ఏ, ప్రైవేట్ డీలర్ లు) దగ్గర కొనుగోలు చేస్తున్నారు. ఇప్పుడు మన మండలలో యూరియా అందుబాటులో ఉన్నవి. రైతు నేస్తం డీలర్ ఏమి చెప్పకున్నా కూడా అవాస్తవం ప్రచురించడం జరిగింది. అలాగే రైతులు ఎవరు కూడా యూరియా కోసం ఆందోళన చెందవద్దు. అలాగే కప్పస్ కిసాన్ యాప్ కూడా సక్రమంగా పనిచేస్తుంది రైతులకు అవగాహన కల్పించడం జరిగింది.

# జంక్షన్ల వద్ద ప్రమాదాల నియంత్రణకు చర్యలు

### ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### 15 రోజులలో జంక్షన్ల వద్ద ప్రమాదాల నియంత్రణ చర్యలు పూర్తి

### ఏ.ఐ. సాంకేతికతో రాంగ్ సైడ్ డ్రైవింగ్, అతి వేగానికి చెక్

### ఎన్టీఆర్ జంక్షన్ నుంచి వైరా రోడ్డు వరకు 10 ఫీట్ ఫుట్ పాత్ ఏర్పాటు

### రోడ్డు భద్రత కమిటీ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్







ఖమ్మం, నేటి శుభోదయ ::: జిల్లాలో ప్రమాదాలు అధికంగా జరిగే 30 జంక్షన్ ల వద్ద ప్రమాదాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం నిర్వహించిన రోడ్డు భద్రత కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో గత 3 సంవత్సరాలలో సుమారు 3200 పైగా ప్రమాదాలు జరిగాయని, 30 జంక్షన్ లలో 50 శాతం పైగా ప్రమాదాలు జరుగు తున్నట్లు గుర్తించామని తెలిపారు. జంక్షన్ల వద్ద రోడ్డు భద్రతా ప్రమాణాలు చేపడితే ప్రమాదాలు నియంత్రించవచ్చని అన్నారు. 30 జంక్షన్ల వద్ద వాహనాల వేగం తగ్గించేందుకు రంబుల్ స్ట్రిప్స్, లేన్ మార్కింగ్, రాత్రి వేళల్లో సరిగ్గా కనిపించేందుకు ఏర్పాట్లు, ఆక్రమణల తొలగింపు, జీబ్రా క్రాసింగ్, సైన్ బోర్డ్స్, బ్లింకర్స్ ఏర్పాటు వంటి చర్యలు రాబోయే 15 రోజులలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రోడ్డు భద్రత మాసోత్సవాల కార్యక్రమంలో 30 జంక్షన్ల వద్ద రోడ్డు భద్రతా చర్యలు చేపట్టడం ప్రాధాన్యతగా తీసుకోవాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలలో ఒక వ్యక్తి చనిపోతే ఒక కుటుంబం తీవ్రంగా ప్రభావితం అవుతుందని, దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్క అధికారి ప్రత్యేక శ్రద్ధ పెట్టి జంక్షన్ ల వద్ద అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. జంక్షన్ల వద్ద భారీ వాహనాలు టర్నింగ్ సమయంలో రోడ్డు ఆక్రమణల వల్ల ప్రమాదాలు అవుతున్నట్లు గుర్తించామని, వెంటనే అనుమతులు లేకుండా చేసిన నిర్మాణాలకు నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రోడ్డు సైడ్ డస్ట్ వల్ల వాయు కాలుష్యం అధికం అవుతుందని, దీని నియంత్రణకు ప్రణాళికలు తయారు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం నగరంలో రోడ్ల ఆక్రమణలను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. రోడ్లను ఆక్రమిస్తున్న పెద్ద, చిన్న వ్యాపారాలను తొలగించాలని అన్నారు. రోడ్లను ఆక్రమిస్తూ అనుమతి లేకుండా ఎటువంటి ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. నగరంలో రోడ్లపై ఎక్కడ పార్కింగ్ చేయడానికి అనుమతించవద్దని, నో పార్కింగ్ ప్లేస్ లో పార్కింగ్ చేసే వాహనాలకు నిబంధనల ప్రకారం జరిమానా విధించాలని, తరచూ నిబంధనలు ఉల్లంఘించే వాహనదారుల వాహనాలు సీజ్ చేయాలని కలెక్టర్ సూచించారు. ఏఐ సాంకేతికతను వాడుతూ రాంగ్ సైడ్ డ్రైవింగ్, అతి వేగంగా ప్రయాణించే వాహనాలను గుర్తించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఎన్టీఆర్ సర్కిల్ నుంచి వైరా రోడ్డు వరకు 10 ఫీట్ ఫుట్ పాత్ ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి మున్సిపాలిటీలో వీలైనంత మేరకు ఫుట్ పాత్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. పాత బస్టాండ్ వద్ద ట్రాఫిక్ నియంత్రించాలని కలెక్టర్ తెలిపారు.







నగరంలో ఉన్న ట్రాఫిక్ సిగ్నల్ పోల్స్ కు పేయింటింగ్ వేయాలని, పని చేయని సిగ్నల్స్ ల మరమ్మత్తు వెంటనే చేపట్టాలని, జనవరి 15 నాటికి జిల్లాలో ఉన్న ట్రాఫిక్ సిగ్నల్స్ పూర్తి స్థాయిలో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. వైన్ షాప్ ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, అక్కడ ట్రాఫిక్ ఇబ్బందులు రాకుండా చూడాల్సిన బాధ్యత షాప్ ఓనర్ కు ఉంటుందని, రోడ్డు పై వాహనాలను పార్కింగ్ చేయరాదని అన్నారు. వర్షాకాలం అనంతరం మున్సిపల్ కార్పొరేషన్ అద్భుతంగా పని చేసి గుంతల పూడ్చివేత కార్యక్రమం పూర్తి చేసిందని, ప్రస్తుతం లైన్ మార్కింగ్ చేస్తుందని, జిల్లాలోని ఇతర మున్సిపాలిటీలు కూడా గుంతల పూడ్చివేత పనులు వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పట్టణాలలో మీడియన్ పై ఉన్న పిచ్చి మొక్కలు, చెత్తను 4 రోజులలో శుభ్రం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. స్కూల్ బస్సుల ఫిట్ నెస్ తో పాటు ఓవర్ లోడింగ్ కాకుండా చూడాలని అన్నారు. విద్యా సంస్థల బస్సు వెనక్కి రాష్ డ్రైవింగ్ చేస్తే ఎక్కడ ఫిర్యాదు చేయాలో తెలిపే ఫోన్ నెంబర్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసరావు, మునిసిపల్ కమీషనర్లు, పోలీస్, ఆర్ అండ్ బి., రవాణ, విద్యా శాఖ, నేషనల్ హైవే, మున్సిపల్, వైద్య, ఆరోగ్య శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన టిఎన్జీవోస్ యూనియన్

ఖమ్మం, నేటి శుభోదయ ::: టీఎన్జీవోస్ యూనియన్ ఆఫీస్, ఖమ్మం నందు శనివారం మహిళా విద్యా ప్రకాశదీప్తి,సామాజిక సంస్కరణ యోధురాలు, మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సావిత్రిబాయి పూలే 195 వ జయంతి కార్యక్రమం టిఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు . తొలుత సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలతో ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా హాజరైన మహిళా ఉద్యోగులకు శాలువాతో చిరు సత్కారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయు రాలు గా మహిళలకు విద్యావకాశాలు కల్పించేందుకు తన జీవితాన్ని అర్పించిన మహోన్నత యోధురాలుగా నిలిచారని, మహిళా సాధికారత, సమానత్వం, విద్యా హక్కు కోసం ఆమె చూపిన దారి నేటికీ సమాజానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆమె ఆలోచనలు, విలువలు స్ఫూర్తిగా తీసుకొని, బాలికల విద్యాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాజంలో సమానత్వ సాధనలో టీఎన్జీవోస్ యూనియన్ ఎల్లప్పుడు ముందుంటుందని, సంఘ నాయకత్వంలో కూడా మహిళలకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి కొణిదేన శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళలు చదువుకోవటమే నేరం అనుకునే రోజులలో భర్త ప్రోత్సాహంతో తను చదువుకొని, ఆనాటి ఆడపిల్లలకు చదువు చెప్పి దేశంలో మొట్టమొదటి ఉపాధ్యాయులుగా ఘనతకెక్కిన సావిత్రిబాయి పూలే జయంతిని జరుపుకోవడం, ఈ సందర్భంగా వారిని స్మరించుకోవడం మనందరికీ గర్వకారణం. వారి స్ఫూర్తితో మనమందరం ముందుకు వెళ్లాలి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జెడ్.ఎస్. జైపాల్, ఉపాధ్యక్షులు ఎర్ర రమేష్, జాయింట్ సెక్రెటరీ బుస చంద్రశేఖర్, నగర అధ్యక్షులు బెజ్జంకి ప్రభాకర చారి, రఘునాథపాలెం యూనిట్ కార్యదర్శి శ్రీనివాసరావు, టీఎన్జీవోస్ ఈసీ మెంబర్ ఎన్.విజయ, హాస్టల్ వెల్ఫేర్ ఫోరం అధ్యక్షులు కోటపాటి రుక్మారావు, కార్యదర్శి నెల్లూరి నాగేశ్వరరావు, మెడికల్ ఫోర్ అధ్యక్షులు సైదులు, జాయింట్ సెక్రెటరీ కృష్ణ, వీరన్న, టీఎన్జీవోస్ నాయకులు ఎం.కోమలి, పి.మాధురి, బుర్రి వెంకటేశ్వర్లు, సిహెచ్.నాగమణి, బాలాజీ, ఎం.బాలు, కే.నరేందర్ రెడ్డి, ఎన్.రమేష్, తదితరులు పాల్గొన్నారు.














# నాకు పునర్జన్మనిచ్చింది కొండగట్టు అంజన్న

### - ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



జగిత్యాల, అమరావతి, నేటి శుభోదయ ::: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయ స్వామిని శనివారం ఉదయం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. రూ. 35.19 కోట్ల తిరుమల తిరుపతి దేవస్థానం నిధులతో భక్తుల వసతి కోసం 96 గదుల ధర్మశాల, దీక్ష విరమణ మండప నిర్మాణానికి పవన్ కళ్యాణ్ భూమి పూజ చేశారు. పవన్ కళ్యాణ్ తోపాటు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, తెలంగాణ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ కొండగట్టు అంజన్న అంటే నాకు సెంటిమెంట్. అంజన్న ఆశీస్సులతోనే ప్రమాదం నుంచి బయటపడ్డ కొండగట్టు నాకు పునర్జన్మనిచ్చింది. గతంలో జరిగిన విద్యుత్ ప్రమాదం నుంచి నేను ఎలా బయటపడ్డానో ఇప్పటికీ ఆశ్చర్యం కలిగిస్తోంది. కొండగట్టు అభివృద్ధికి నా వంతు సాయం చేస్తానని పవన్ అన్నారు. గతంలో దర్శనానికి వచ్చిన ప్పుడు దీక్ష విరమణకు మండపం, సత్రం కావాలని కోరారు. తిరుమల తిరుపతి దేవస్థానం సభ్యులు, తెలంగాణ నాయకులు అందరి సమష్టి కృషితోనే ఇది సాధ్యమైంది. అంజన్న ఆశీస్సులతో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని పవన్ అన్నారు. గిరి ప్రదక్షిణ అంశాన్ని నా దృష్టికి తెచ్చారు. కొండగట్టు గిరి ప్రదక్షిణకు సహాయం చేస్తామని పవన్ చెప్పారు. ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పవన్ కళ్యాణ్ కృతజతలు తెలిపారు. రేవంత్ రెడ్డి పూర్తిగా సహకరి స్తున్నారని, ఆంజన్న ఆశీస్సులు ఆయనకు ఉండాలని పవన్ పేర్కొన్నారు.

## భక్తుల సౌకర్యార్థం ఆలయ అభివృద్ధికి చర్యలు

### పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ



మంచిర్యాల జనవరి 3 నేటి శుభోదయ స్టేట్ బ్యూరో: భక్తుల సౌకర్యార్థం ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు. శనివారం జిల్లాలోని జైపూర్ మండలం వేలాల లో గల గట్టు మల్లన్న స్వామి ఆలయాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.సి.



అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి, అధికారులతో కలిసి సందర్శించి మల్లన్న స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ గట్టు మల్లన్న స్వామి ఆలయ అభివృద్ధికి అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. మల్లన్న స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా రోడ్లు, ఆలయ ప్రాంగణంలో అవసరమైన ఏర్పాట్లు చేస్తామని, ఈ క్రమంలో రహదారి ఏర్పాటుకు అవసరమైన అటవీ శాఖ అనుమతుల ప్రక్రియ త్వరగా చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రతి పౌర్ణమికి గిరి ప్రదక్షిణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎం.పి. లాడ్స్ క్రింద నిధులు కేటాయించి ఆలయ పరిధిలో అభివృద్ధి చర్యలు చేపడతామని, జిల్లా అభివృద్ధికి కట్టుబడి ఉంటామని తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉప తహసిల్దార్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనంలో మెనూ ఖచ్చితంగా అమలు చేయాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జనవరి 3, నేటి శుభోదయ బ్యూరో: ప్రభుత్వ విద్యా సంస్థలలో విద్యార్థినీ, విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంలో మెనూ ఖచ్చితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.



శుక్రవారం జిల్లాలోని జైపూర్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి మధ్యాహ్న భోజనం మెనూ అమలు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన త్రాగునీరు, విద్యుత్, విద్యార్థినీ, విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు, ప్రహరీ గోడ ఇతర సదుపాయాలతో పాటు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందిస్తూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం, నిష్ణాతులైన ఉపాధ్యాయుల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. మధ్యాహ్న భోజనం తయారీలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అనంతరం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. దేశంలోనే తొలి మహిళ ఉపాధ్యాయురాలిగా, సంఘ సంస్కర్తగా సావిత్రిబాయి అందించిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. విద్య అజ్ఞానాన్ని దూరం చేస్తుందని తెలియజేస్తూ బాలిక విద్యను ప్రోత్సహించారని, మహిళల హక్కుల కోసం తన వంతు కృషి చేశారని తెలిపారు. మహనీయులను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ వారి ఆశయ సాధన దిశగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ బాల్ బాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో భారత్‌కు బంగారు పతకం సాధించిన బోనకల్ ప్రభుత్వం జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థిని చాపలమడుగు శశికళ



**బోనకల్ :: (నేటి శుభోదయ): అద్భుత ప్రతిభ కనబర్చిన బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థిని చాపలమడుగు శశికళ 2018 నుంచి 2020 వరకు బైపీసీ గ్రూపు నందు చదువుకొన్న ది . చాపలమడుగు శశికళ అంతర్జాతీయ బాల్ బాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో భారత జట్టు తరపున పాల్గొని బంగారు పతకం సాధించి దేశానికి గర్వకారణంగా నిలిచారు. బిహార్ రాష్ట్రంలో నిర్వహించిన ఈ అంతర్జాతీయ పోటీల్లో ఆమె అద్భుత ప్రతిభను కనబరిచి భారత్‌కు ఘనవిజయం అందించారు అని కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి లింగమనేని నళిని శ్రీ తెలియజేశారు. బాల్ బాడ్మింటన్ క్రీడలో శిక్షణ పొందుతున్న శశికళ, చదువుతో పాటు క్రీడను సమన్వయంతో విజయం సాధించినట్లుగా కళాశాల సిబ్బంది తెలియజేశారు. తరువాత శశికళను కళాశాల ప్రిన్సిపల్ మరియు అధ్యాపకులు శాలువాతో సన్మానించడం జరిగింది. శశికళ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్నప్పుడు కళాశాల ప్రిన్సిపల్ మరియు అధ్యాపకులు ప్రోత్సాహంతో ,నా తల్లిదండ్రులు చాపలమడుగు జగదీష్ (తండ్రి), చాపలమడుగు ఉమా (తల్లి) ప్రోత్సాహం, నా కోచ్ లింగయ్య అమరేశి శిక్షణ, అలాగే మా అసోసియేషన్ సెక్రటరీ శ్రీనివాస్ రావు బొంతు మార్గదర్శకత వల్లనే నేను ఈ స్థాయికి చేరుకోగలిగానని ఇన్నేళ్లుగా కలగన్న భారత జట్టులో ఆడాలనే కల ఇప్పుడు నెరవేరిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అలానే .రాజేంద్రకుమార్, పమ్మి .లక్ష్మీకాంతం, దొడ్డ .పద్మావతి, ఉన్నం. రామకృష్ణ, మొగలి .రమేష్, సారా. రాజేంద్ర, అంతోటి. తిరుపతిరావు, గుండా. ప్రీ కుమార్ రెడ్డి, ఆళ్లగడప. మురళీకృష్ణ, సీనియర్ అసిస్టెంట్ షేక్ .మదర్ సాహెబ్, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.**

## భారత దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా , కవి, రచయిత్రి,గొప్ప సంఘ సంస్కర్త అయిన సావిత్రిబాయి పూలే 195 జయంతి వేడుకలని ఘనంగా నిర్వహించిన బోనకల్ జి జె సి ఎన్ఎస్ఎస్ యూనిట్

బోనకల్ :: **(నేటి శుభోదయ):** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి లింగమలేని నళిని శ్రీ అధ్యక్షతన నిర్వహించిన సావిత్రిబాయి పూలే




195 వ జయంతిని పూలమాలలతో ఘనంగా నిర్వహించటం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నళిని శ్రీ మాట్లాడుతూ 18 వ శతాబ్దంలో చదువు బ్రాహ్మణేతరులకు అందుబాటులో లేని రోజుల్లో సావిత్రిబాయి పూలే 1831న మహారాష్ట్రలోని నాయాగవ్ గ్రామంలో ఒక సామాన్య రైతు కుటుంబంలో జన్మించారు. చిన్న వయసులోనే (9సం) వివాహం జరగడంతో తన భర్త గొప్ప సంఘసంస్కర్త అయన జ్యోతిబాపూలే అడుగుజాడల్లో చదువును అభ్యసించి, ఆమె తొలి మహిళ ఉపాధ్యాయురాలుగా అయ్యారు అని తెలియజేశారు. జంతు శాస్త్ర అధ్యాపకురాలు శ్రీమతితగరం. యశోద మాట్లాడుతూ సావిత్రిబాయి అనగారిన వర్గాల అభ్యున్నతి కోసం విద్య అవసరమని భావించి 1848వ సంవత్సరంలో దేశంలోనే తొలి బాలికల పాఠశాల స్థాపించి, సామాజిక అసమానతలు ధిక్కరించారు, స్త్రీల హక్కుల కోసం కృషి చేసి భారతీయ మహిళ ఉపాధ్యాయురాలు అయ్యారు, బాల్యవివాహాలు, సతిసహగమనం, అనేక మూడవ ఆచారాలు






రూపుమాపడం కోసం కృషి చేశారు , ఒక స్త్రీ చదువుకుంటే కుటుంబం మరియు సామాజిక అభివృద్ధి చెందుతారని ఆ మనస్ఫూర్తిగా తీసుకొని మీరందరూ గొప్పగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలియజేశారు. తెలుగు అధ్యాపకురాలు దోడ్డ. పద్మావతి మాట్లాడుతూ సావిత్రి బాయ్ పూలే జీవితం యువతరానికి స్ఫూర్తిదాయకం అని తెలియజేశారు.ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అంతోటి. తిరుపతి రావు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే గారు తన భర్తతో కలిసి అనేక సంఘసంస్కరణ ఉద్యమాలలో పాల్గొన్నారు, సత్యశోధకు సమాజ్ అనే సంఘాన్ని స్థాపించి సామాజిక అసమానతలను రూపుమాపడం కోసం కృషి చేసిన గొప్ప దంపతులని, ఆమె జీవితాంతం సామాజిక స్పృహతోనే జీవితాన్ని త్యాగం చేసిందని తనకు పిల్లలు లేకపోతే ఒక బ్రాహ్మణ వితంతు పిల్లవాడిని (యశ్వంత్) దత్తత తీసుకొన్నారు. 1890 తన భర్త జ్యోతిరావు పూలే మరణించిన తర్వాత కూడా తన ఆశయాలను



కొనసాగించారు. తన భర్తకు తానే చిట్టిని అంటించి గొప్ప మార్పుకి దోదపడ్డారు మహారాష్ట్రలో ప్లేగు వ్యాధి విజృంభించి లక్షల మంది మనిస్తున్న గాని వారికి వైద్యం చేస్తూ, తనకు ప్లేగువ్యాది సోకి 1897 మార్చి 10వ తేదీన మరణించేంతవరకు సమాజ సేవ కోసం అంకితమైన గొప్ప సహృదయురాలు సావిత్రిబాయి పూలే అని తెలియజేశారు. ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ శ్రీమతి నళిని శ్రీ మరియు తోటి మహిళ అధ్యాపకులను పమ్మి.లక్ష్మీకాంతం, దొడ్డ. పద్మావతి, తగరం. యశోద మరియు బుజ్జమ గారులను ఘనంగా శాలువాలతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అంతోటి.తిరుపతిరావు, గ్రంథపాలకులు అనుముల. మోహన్ అధ్యాపకులు జిడ్డు. జొనాతాన్ బాబు, అలానే. రాజేంద్రకుమార్, ఉన్నం. రామకృష్ణ, మొగలి. రమేష్, సారా. రాజేంద్ర, గుండా. ప్రియ కుమార్ రెడ్డి, ఆళ్లగడప. మురలీకృష్ణ, జస్వంత్, అరుణ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి 2025 వ సంవత్సరం పార్లమెంట్ లో ప్రోగ్రెస్



నంద్యాల, నేటి శుభోదయ ::: భారత పార్లమెంట్ కు నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గంనుంచి ఎన్నికైన నీలం సంజీవరెడ్డి రాష్ట్రపతిగా, పి వి నరసింహరావు ప్రధాన మంత్రిగా, పెండెకంటి వెంకటసుబ్బయ్య గవర్నర్ గా, ఇలా అనేక మంది ప్రముఖ ఎంపీలు నంద్యాల కీర్తిని జాతీయ స్థాయికి తీసుకెళ్లారు. ఆ ప్రముఖులు చూపిన ఆదర్శ బాటలో పయనిస్తూ, నంద్యాల పార్లమెంట్ కీర్తి ప్రతిష్ఠను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లి, అనునిత్యం ప్రజల సేవే పరమావదిగా పనిచేస్తూ, నంద్యాల పార్లమెంట్ ప్రజల సమస్యలు, ఆంధ్ర ప్రదేశ్, భారత ప్రజల సమస్యలు కూడా భారత పార్లమెంట్ లో గళమెత్తిన నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పార్లమెంట్ లో అటెండెన్స్ 88 శాతం, డిబేట్స్ 13, ప్రశ్నలు 123, ముఖ్యమైన చర్చలు రైల్వే కూలీలకు సామాజిక భద్రత, బోయ వాల్మీకులను ఎస్. టీ. జాబితాలో చేర్చండని, వైసీపీ నాయకులు టీడీపీ మహిళా ప్రజా ప్రతినిధులపై చేసిన ఆరోపణలపై, పారిశుధ్య కార్మికులకు ఇన్సూరెన్స్ కవరేజ్ కోసం పార్లమెంట్ లో తన వాణి వినిపించారు. పార్లమెంట్ లో ముఖ్యమైన ప్రశ్నలు, ఎన్ ఎల్ ఈ ఎం మందుల లభ్యత, మాజీ సైనికుల సంక్షేమం, పి ఎం కె ఎస్ వై క్రింద నీటి ప్రాజెక్టుల పునరుద్దరణ, మేరీ సక్ మొబైల్ ఇలా అనేక సమస్యలు భారత పార్లమెంట్ దృష్టికి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తీసుకెళ్లడంవల్ల 2025 పోగ్రేస్ రిపోర్టు ఇలా ఉంది.

## జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా పోలీస్ తనిఖీలు

### - పోలీస్ కమిషనర్ సునీల్ దత్




ఖమ్మం, నేటి శుభోదయ ::: నేరాల నియంత్రణలో భాగంగా అక్రమ రవాణా, చట్టవ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేసేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ఏటియం సెంటర్లు, బ్యాంకుల పరిసరాలలో పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించారు. అర్ధరాత్రి వేళలో అనుమానాస్పద వ్యక్తుల కదలికలను, వాహనాలను తనిఖీ చేశారు. అదేవిదంగా సరిహద్దు రాష్ట్రాల మీదుగా ఇసుక, గంజాయి , రేషన్ బియ్యం వంటి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు



జిల్లా పోలీస్ యంత్రాంగం వాహన తనిఖీలు ముమ్మరం చేసినట్లు తెలిపారు. సరిహద్దు రాష్ట్రాల నుండి అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీలపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. రవాణా శాఖ నిబంధనలు ఉల్లంఘించిన ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలపై కేసులు నమోదు చేయడంతో పాటు జరిమానాలు విధిస్తున్నామన్నారు. అదేవిధంగా మద్యం మత్తులో వాహనాలు వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు గురవుతున్న నేపథంలో డ్రంక్ అండ్ తనిఖీలు ముమ్మరం చేశారు. పట్టుబడిన వారిపై కేసు నమోదు చేశారు. దొంగతనాలు జరగకుండా పాత నేరస్తుల కదలికలను కట్టడి చేసేలా అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసు అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. అనుమానిత వ్యక్తులు గాని, వాహనాలు గాని తారసపడితే వాటి గురించి పూర్తి వివరాలను సేకరించి, అనంతరం వారికి వెసులుబాటు కల్పిస్తున్నారు.

## స్కూళ్లు,కాలేజీల యాజమాన్యాలు విద్యార్థుల కొరకు ఉపయోగించే వాహనాల ఫిట్ నెస్ పై దృష్టి సారించాలి

### సమిష్టిగా రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు కృషి చేద్దాం

### జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా జిల్లా రవాణా శాఖాధికారులతో సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేసిన ఎస్పీ రోహిత్ రాజు




కొత్తగూడెం, నేటి శుభోదయ ::: జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు - 2026 లో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణకై పోలీస్ శాఖ, రవాణా శాఖ సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. శనివారం ఎస్పీ కార్యాలయంలో జిల్లా రవాణా శాఖ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న అధికారులకు ఎస్పీ పలు సూచనలు చేశారు.జనవరి 1వ తేదీ నుండి 31వ తేదీ వరకు జరగనున్న జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా ముందుగా జిల్లాలో రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే ప్రదేశాలను గుర్తించి అక్కడ నిర్దిష్ట సైన్ బోర్డులను ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. వాహనదారులందరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించే విధంగా నిత్యం వాహన తనిఖీలు చేపట్టి అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ముఖ్యంగా స్కూళు ,,కాలేజీలకు విద్యార్థులను తరలించడానికి ఉపయోగించే బస్సులు,వాహనాల విషయంలో ఖచ్చితమైన నియమ,నిబంధనలను పాటించే విధంగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు.మద్యం సేవించి వాహనాలు



నడిపే వారిపై,ర్యాష్ డ్రైవింగ్ చేసే వారిపై నిత్యం వాహన తనిఖీలు నిర్వహించి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు.పొగమంచు కారణంగా ప్రమాదాలు జరగకుండా వాహనదారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.ప్రభుత్వ,ప్రయివేట్ బస్సుల ఫిట్ నెస్ ను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ ప్రమాదాల నివారణలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్బి ఇన్స్పెక్టర్ సీహెచ్ శ్రీనివాస్,డీసిఆర్బీ ఇన్స్పెక్టర్ ఎం శ్రీనివాస్,మోటారు వెహికిల్ ఇన్స్పెక్టర్స్ వి.వెంకటరమణ,డి.మనోహర్,అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్స్ ఫారుక్,రాజశేఖర్ రెడ్డి, అశోక్, రాకేష్, శ్వేత,మానస తదితరులు పాల్గొన్నారు.

## బాలుర హాస్టల్ లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: భారతదేశంలో మొదటి మహిళా ఉపాధ్యా యురాలు, బడుగు బలహీన వర్గాల పిల్లల విద్యాభివృద్ధి కోసం జీవితాంతం పోరాటం చేసిన సమానత్వ



పోరాటయోధురాలు,ఆడపిల్లల విద్యోద్యమం లో అగ్రగామిగా నిలిచిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే 195వ జయంతి



పురస్కరించుకొని శనివారం ఖమ్మం నగరం లోని ప్రభుత్వ ఎస్సీ బాలుర హాస్టల్ (బి) నందు వసతి గృహ సంక్షేమ అధికారి కోటపాటి రుక్మారావు ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కోటపాటి రుక్మారావు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జీవితం ఈనాటి ఎందరికో ఆదర్శమని, వారి జీవిత విశేషాలు, సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటాలు, మహిళా విద్య కోసం చేసిన కృషిపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. సమాజంలో ప్రతి ప్రతి ఒక్కరూ చదువుతోనే ఎదగాలని, సావిత్రిబాయి పూలే చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ సిబ్బంది వెంకన్న, నరేష్, తిరుపతిరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జాలర్లకు లైఫ్ జాకెట్లు పంపిణీ చేసిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



నంద్యాల, నేటి శుభోదయ ::: నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం, కొత్తపల్లి మండలం సిద్ధేశ్వరం, జానాలగూడెం, సంగమేశ్వరం గ్రామాలకు చెందిన కృష్ణానదిపై ఆధారపడి జీవిస్తున్న జాలర్లు 30 మందికి లైఫ్ జాకెట్లు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పంపిణి చేశారు. శనివారం నందికొట్కూరు పట్టణం లోని బైరెడ్డి రాజశేఖరరెడ్డి స్వగృహంలో మర బోటు నిర్వహణ సహాయకులకు గెయిల్ ఇండియా లిమిటెడ్ సి ఎస్ ఆర్ నిధుల సహకారంతో దాదాపు రూ.లక్ష విలువ చేసే 30 లైఫ్ జాకెట్లు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దేశ్వరం, సంగమేశ్వరం, జానాల గూడెం బలపాలతిప్పి గ్రామాల జాలర్లు వెంకటేశ్వర్లు, తిక్కస్వామి, సాలన్న, దాసరి వెంకటేష్, దేవదాసు, చెన్నయ్య, శేఖర్, మౌలాలి, గుడ్డి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## యువతకు దశ దిశ కు జనసే దళ్ శిక్షణ

### - సిద్ధినేని కరుణకుమార్



కొణిజర్ల, నేటి శుభోదయ ::: యువత భవిష్యత్తుకు దశా దిశా నిర్దర్శించు కునేందుకు జనసేన దళ్ శిక్షణ ఉపయోగమని జనసేన దళ్ రాష్ట్ర ఇంచార్జి సిద్దినేని కరుణ్ కుమార్ పేర్కొన్నారు. శనివారం కొణిజర్ల దొండపాటి రమేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారు పాల్గొని ప్రసంగించారు. నిరుద్యోగ సమస్యతో నిరాశ చెందుతూ పక్కదారి పట్టిపోతున్న యువత యువకులను తమ శక్తి సామర్థ్యంతో భవిష్యత్తును



తీర్చిదిద్దుకునేందుకు అఖిల భారత యువజన సమాఖ్య విద్యార్థి సమైక్యల ద్వారా యువతీ యువకులకు చైతన్యాన్ని కల్పిస్తున్నామని వారు పేర్కొన్నారు. యువత నిర్వీర్యం కాకుండా కాపాడాల్సిన బాధ్యత



పాలకవర్గాలపై ఉందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎర్ర బాబు, దొండపాటి రమేష్ మాట్లాడుతూ జనవరి 18వ తేదీ ఖమ్మం లో జరుగుతున్న సిపిఐ 100 సంవత్సరాల మహాసభకు త్యాగ వీరుల స్ఫూర్తితో యువత పెద్ద ఎత్తున కదిలి తరలి రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏ ఐ వై ఎఫ్ కార్యదర్శి నానబాల రామకృష్ణ, సిపిఐ మండల కార్యదర్శి గడల భాస్కరరావు, మండల సహాయ కార్యదర్శి స్వర్ణ రమేష్, జిల్లా నాయకులు శ్రావణ్ కుమార్, వేములకొండ రమేష్, సోమయ్య, దొండపాటి సూర్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

**- నార్సింగ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్**



నేటి శుభోదయ శంషాబాద్: కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించినట్లు నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్



ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్ తెలిపారు శనివారం తెల్లవారుజామున తిరుమల లో వైకుంఠ ద్వారం ద్వారా ఆయన స్వామి వారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ శంషాబాద్ మండలం ప్రజల సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నానని శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. తనతో పాటు వచ్చిన కుటుంబ సభ్యులు మరియు స్నేహితులతో కలిసి వైకుంఠ ద్వారం ద్వారా స్వామి వారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్ అన్నారు. కార్యక్రమంలో చిన్న గోల్కొండ పిఎసిఎస్ చైర్మన్ బొమ్మ దౌనాకార్ గౌడ్,సీనియర్ నాయకులు పారేపల్లి శ్రీనివాస్ గౌడ్,లక్ష్మారెడ్డి,రాజు గౌడ్,శ్రీధర్ గౌడ్,ధనపాల్ రెడ్డి,వెంకటయ్య గౌడ్,జగన్ మోహన్ రెడ్డి,ప్రవీణ్ గౌడ్,రవి కాంత్ రెడ్డి,మాల్ రెడ్డి తదితరులు స్వామివారిని వైకుంఠ ద్వారం ద్వారా దర్శించుకున్నారు.



# మల్లవరంలో ముక్త భారత్ అభియాన్ కార్యక్రమం




నేటిశుభోదయ-గోకవరం.: గోకవరం మండలం మల్లవరం గ్రామములో ఇంటెన్సిఫైడ్ టీబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ది. 3.1.2026 న ఎక్సరే క్యాంపునిర్వహించడం జరిగింది.



దీనిలో భాగంగా కొత్తపల్లి పి.హెచ్.సి వైద్యాధికారి డా.నిఖిత మాట్లాడుతూ టిబి రహిత సమాజాన్ని తీర్చిదిద్దుకొనేందుకు ప్రతీ ఒక్కరూ ముందుకు రావాలన్నారు. టీబీ అంతానికి అందరూ భాగస్వామ్యం కావాలని కోరారు. అలాగే సామాజిక భాద్యతగా ఆర్థిక స్థోమత కలిగిన వారు నిక్షయ్ మిత్ర గా చేరి టిబి వ్యాధి గ్రస్తులకు పోషకాహారం అందించి చేయూతనివ్వాలన్నారు. గ్రామాలలో వలనరబుల్ గ్రూప్ ప్రజలలో దయాబెటిక్, పొగాకు ఉత్పత్తుల వాడే వారికి, మద్యపానం చేసేవారికి ఇతరత్రా వ్యాధులు ఉన్నవారికి, 60 సంవత్సరములు పై బడిన వారికి, గతంలో టిబి మందులు వాడిన వారికి, వారి కుటుంబ సభ్యులకు, కళ్లె పరీక్షలు, 40 మందికి ఎక్సరేలు తీసి వ్యాధి నిర్ధారణకు చర్యలు చేపడుతున్నా మన్నారు. కావున దగ్గు, ఇతర టిబి లక్షణాలతో బాధపడుతున్న వారు పరీక్షలు చేయించు కోవాలని సూచించారు. అనంతరం స్థానిక ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో అందరూ ప్రతిజ్ఞచేసారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ ఈ. అర్జున్, పి. నూకరాజు వార్డ్ మెంబెర్ ఎస్.టి. ఎస్. శ్రీనివాస్, అమృత హెల్త్ అసిస్టెంట్ రమణ.ఎల్. హెచ్.పిలు దినేష్కుమార్, మాలతి, ఏ. ఎన్. ఎమ్. చిన్నమ్మి, ఆశాలు వరలక్ష్మి, రత్నం పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: దళితబహుజన స్త్రీల జనోద్ధరణకు, మహిళా విద్యకు తన జీవితాన్ని అంకితం చేసిన త్యాగమయి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మాజీ రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ క్యాంపు కార్యాలయం నందు ఖమ్మం నగర బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.



ఈ సందర్భంగా ఖమ్మం నగర బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ కర్నాటి కృష్ణ మాట్లాడుతూ భారతదేశంలో మహిళలకు విద్య అనే ఆయుధాన్ని అందించిన తొలి విప్లవ మహిళ సావిత్రిబాయి పూలే. దళితబహుజన స్త్రీలు చదవకూడదని, ప్రశ్నించకూడదని సమాజం ఆంక్షలు విధించిన కాలంలో, ఆ అవమానాలన్నింటినీ ధైర్యంగా తట్టుకుని బాలికలకు పాఠశాలలు ప్రారంభించిన



మహానుభావురాలు ఆమె. నేటి మహిళా సాధికారతకు, సామాజిక సమానత్వానికి పునాది వేసిన గొప్ప సామాజిక సంస్కర్త సావిత్రిబాయి పూలే. ఆమె బోధించిన ‘విద్యే విముక్తి’ అనే సిద్ధాంతాన్ని తెలంగాణ ఉద్యమ నాయకుడు, ప్రజానాయకుడు కె.సి.ఆర్ పాలనలో ఆచరణలోకి తీసుకువచ్చి పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలకు విద్యావకాశాలు కల్పించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావడానికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన పార్టీ బీఆర్ఎస్. సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగిస్తూ, మహిళల గౌరవం, హక్కులు, విద్య కోసం నిరంతరం పోరాడటం మా బాధ్యత. ఆమె జయంతి సందర్భంగా ప్రతి ఒక్కరూ ఆమె ఆదర్శాలను తమ జీవితాల్లో ఆచరించాలి” అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బుల్, కార్పొరేటర్లు తోట గోవిందమ్మ రామారావు, శీలంశెట్టి రామ వీరభద్రం, బుడిగం శ్రీనివాస్, నాగండ్ల కోటి, బుర్రి వెంకట్, కూరాకుల వలరాజు, పల్లా రోస్ లీనా, డాదే అమృత, బిక్కసాని ప్రశాంతి జస్వంత్, జ్యోతి రెడ్డి, రుద్రగాని శ్రీదేవి ఉపేందర్, ధోన్ వాన్ సరస్వతి రవి, గోళ్ళ చంద్రకళ వెంకట్, తోట ఉమారాణి వీరభద్రం, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ వ్యక్తిగత సహాయకులు రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ అధ్యక్షులుగా నంబూరి శ్రీనివాసరావు



వైరా నేటి శుభోదయ: వైరాలోని ఆర్యవైశ్య కళ్యాణమండపంలో శనివారం ఆర్యవైశ్య మహాసభ సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా చాంబర్అఫ్ కామర్స్ అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు హాజరయ్యారు ఆర్య వైశ్య మహాసభ మండల అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్ అధ్యక్షుతన సభ్యులు అందరూ కలసిడస్థానిక వాసవి కళ్యాణ మండపంలో వాసవి క్లబ్ నునిర్వహించుటకు తీర్మానించారు. వాసవి క్లబ్ నూతన అధ్యక్షులుగా.నంబూరిశ్రీనివాసరావు. ఉపాధ్యక్షులుగా ఖాజా సైదారావు..ప్రధాన కార్యదర్శివజినేపల్లి రవి కుమార్ కోశాధికారిగాఇనగుర్తి వెంకట నాగేశ్వరరావు. సంయుక్త కార్యదర్శిగాడగజ్జల భాస్కరరావుఅర్గనైజ్ సెక్రటరీగగ్రంథి విశ్వేశ్వరరావు.ఏకగ్రీవంగా ఎన్నికయ్యారుడమిగిలిన





కార్యవర్గాన్ని త్వరలోనే ప్రకటిస్తారని తెలిపారు ఈ కార్యక్రమంలో నూకలవాసు, కొణతాలపల్లి వెంకటసుబ్బారావు, మిట్టపల్లి సత్యంబాబు,నూకల ప్రసాద్,కొల్లా రాంబాబు,కొమిరిశెట్టిశ్రీధర్,నాళ్ల గంగాధర్,కొదుమురి రవి,తెల్లాకుల సందీప్,మిట్టపల్లివిజయ్, బండారు భాస్కరరావు, వజినేపల్లిరామ కోటేశ్వరరావు,గజ్జల కృష్ణమూర్తి, చల్లా వేంకట రమణ గ్రంధి లక్ష్మీ నరసయ్య వనమా వెంకటేష్పాల్గొన్నారుడ

# ఐద్వా ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రిబాయి పూలే 195 జయంతి

**సావిత్రిబాయి స్ఫూర్తితో మహిళల హక్కుల కోసం పోరాడాలి.**

**మహిళా ఉపాధ్యాయుల దినోత్సవంగా ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నాము**

**ఐద్వా వైరా డివిజన్ కార్యదర్శి గుడిమెట్ల రజిత, సీనియర్ నాయకురాలు మచ్చా మణి.**

వైరా నేటి శుభోదయ: చదువుల తల్లి సావిత్రి భాయి పూలే స్ఫూర్తితో మహిళల హక్కుల కోసం పోరాడాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సావిత్రి భాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయుల దినోత్సవంగా జరుపుకోవాలని అధికారికంగా ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామని ఐద్వా వైరా డివిజన్ కార్యదర్శి గుడిమెట్ల రజిత, ఐద్వా సీనియర్ నాయకురాలు మచ్చా మణి అన్నారు. శనివారం వైరా బోడేపూడి వెంకటేశ్వరరావు భవనంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సావిత్రి భాయి పూలే 195వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రి భాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఐద్వా వైరా పట్టణ కార్యదర్శి తోట కృష్ణవేణి అధ్యక్షతన జరిగిన సభలో ఐద్వా వైరా డివిజన్ కార్యదర్శి



గుడిమెట్ల రజిత, సీనియర్ నాయకురాలు మచ్చా మణి మాట్లాడుతూ సావిత్రి భాయి పూలే సంఘం సంస్కర్తగా, ఉపాధ్యాయినిగా, రచయిత్రిగా నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన యోధురాలు అన్నారు. మహిళల విద్య ద్వారా సమాజంలో మార్పు వస్తుందని బలంగా నమ్మిన తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి పూలే అన్నారు. కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించిందని, కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి శూద్రుల, అస్పృశ్యతకి వ్యతిరేకంగా మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా భావించిన మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, పీడిత ప్రజలు, స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకరిణి అన్నారు. స్ఫూర్తితో మను వాదానికి వ్యతిరేకంగా మహిళలు ఉద్యమించాల్సిన అవసరం చాలా ఉందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర



ప్రభుత్వం జనవరి 3 మహిళా ఉపాధ్యాయుల దినోత్సవంగా ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా వైరా పట్టణ నాయకులు కంసాని మల్లికాంబ, చావా కళావతి, మాదినేని రజిని, భూక్యా విజయ, మాడపాటి సుజాత, తాటి కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

# మల్లు భట్టి విక్రమార్క ప్రోత్సాలంతోనే మధిర నియోజకవర్గంలో అక్రమ కేసులు నిర్బంధం

**సీఎం రేవంత్ రెడ్డి వెంటనే జోక్యం చేసుకోవాలి లేదంటే ఉద్యమం ఉధృతం**

**జాన్ వెస్లీ**

**సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి**

రాథోడ్, మధిర :: **(నేటి శుభోదయ):** మధిర నియోజకవర్గంలో భట్టి విక్రమార్క ప్రోత్సాలంతో మధిర బోనకల్ చింతకాని మండలాలలో పోలీసులు సిపిఎం పార్టీ కార్యకర్తలపై వాస్తవాలకి విరుద్ధంగా అక్రమ కేసులు బనాయించి భయభ్రాంతులకు గురి చేయాలని చూడడం సరైనది కాదు అని అన్నారు. మధిర నియోజకవర్గం లోని పాతర్లపాడు గ్రామంలో సిపిఎం రాష్ట్ర నాయకులు సామినేని రామారావు హత్య జరిగి రెండు నెలలు గడుస్తున్న హంతకులు ఎవరో పోలీసులకు తెలిసిన తెలియనట్లు నటిస్తూ కానీ హంతకుల కోసం కుటుంబ సభ్యులను పార్టీ







కార్యకర్తలను పోలీసులు వేధించటం ఏమిటని ప్రశ్నించారు. గడిచిన పంచాయితీ ఎన్నికల తరువాత డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆయన భార్య మల్లు నందిని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను రెచ్చగొట్టి సిపిఎం పార్టీ కార్యకర్తలపై దాడులు చేయించడం దాడులకు గురైన సిపిఎం పార్టీ కార్యకర్తలకు తలలు పగిలి తీవ్రమైన రక్త గాయాలు అయినా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయటానికి వెళ్తే రక్త గాయాలైన సిపిఎం పార్టీ కార్యకర్తలపై హత్యాయత్నం కేసులు మోపి సెంట్రల్ జైలుకు తరలించడం దాడి చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు దర్జాగా గ్రామాలలో అలజడి సృష్టించడం అలాంటి కాంగ్రెస్ కార్యకర్తలకు బట్టి అండదండలతో పోలీస్ సాయ సహకారాలు అందించడం నియోజకవర్గంలో శాంతిభద్రతలకు తీవ్రమైన విఘాతం కలుగుతున్నప్పటికీ ప్రభుత్వం చేస్తున్న నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడే నాయకులపై ఇలాంటి కేసులు చరిత్రలో కొత్తేమీ కాదని అన్నారు ఇలాంటి కేసులకు భయపడి కమ్యూనిస్టులు చేతులు కట్టుకొని కూర్చొని వాటికి సరైన సమాధానం పోరాటాల ద్వారా చెప్తామని అన్నారు. నియోజకవర్గంలో పెరుగుతున్న హింసకు అక్రమ కేసులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజా పాలన పేరుతో పోలీసు రాజ్యం నడపాలని ప్రయత్నం చేసిన నాయకులు కాలగర్భంలో కలిసిపోయారని మల్లు భట్టి విక్రమార్క వెంటనే ఈ అప్ప ప్రజాస్వామిక పరిపాలనను వేధింపులను ఆపివేయాలని డిమాండ్ చేశారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ మధిర నియోజకవర్గానికి ఘనమైన చరిత్ర ఉందని మధిర నుండి శాసనసభ్యులుగా సేవలు అందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కమ్యూనిస్టు పార్టీ నాయకులు ఎంత మంది పనిచేసిన ప్రజలపై పోలీసులను ఉపయోగించి నిర్బంధాన్ని ప్రయోగించాలని చూస్తే సహించే స్వభావం మధిర ప్రజలకు లేదని గుర్తించాలని అన్నారు. నాటి నైజాం నవాబుల పరిపాలనను వ్యతిరేకిస్తూ సాగిన వీర తెలంగాణ సాయుధ పోరాటానికి పుట్టినిల్లు మధిర, మధిర నుండి అనేక గ్రామాలలో సాయుధ పోరాటంలో పాల్గొని అమరులైన యోధుల చరిత్ర కన్న భూమి ఇది అరాచకాలకు పోలీస్ నిర్బంధాలకు భయపడేవారు మధిరలో లేరని ప్రజాస్వామ్యాన్ని మాత్రమే ప్రజల స్వీకరిస్తారని అధికార అహంకారంతో ప్రవర్తిస్తే ప్రజలు తాగు బుద్ధి చెప్తారని హెచ్చరించారు. పోలీసులను చేతుల్లో ఉంచుకుని చేయని తప్పులకు సిపిఎం పార్టీ నాయకులను కార్యకర్తలను అక్రమ కేసులను బనాయిస్తే గ్రామాల్లో ప్రజలు వాస్తవాలను గ్రహిస్తున్నారని గుర్తుంచుకోవాలని అన్నారు. పోలీసులు ప్రజా సేవకులను మరిచి అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తే తాము తీసుకునే జీతానికి అన్యాయం చేసిన వాళ్ళు అవుతారని తాము ఉద్యోగం లో చేరే నాడు చేసిన ప్రమాణానికి ద్రోహం చేసిన వాళ్ళు అవుతారని వాస్తవాలను అవాస్తవాలను వేరుచేసి ప్రజలకు చట్టబద్ధమైన న్యాయాన్ని ప్రజల శాంతిభద్రతలను కాపాడే వైఖరిని తీసుకొని పనిచేయాలని సూచించారు. అవినీతి సొమ్ము కోసమో అధికార పార్టీ నాయకుల మెప్పు కోసమో మీ మనస్సాక్షిని తాకట్టు పెట్టవద్దని చట్టబద్ధంగా వ్యవహరించాలని అన్నారు. మల్లు భట్టి విక్రమార్క నిరంకుశ వైఖరి మారకుంటే పోలీస్ వైఖరి మారకుంటే రానున్న కాలంలో బట్టి క్యాంప్ ఆఫీస్ తో పాటు పోలీస్ స్టేషన్లో ముట్టడి కూడా ప్రజల సిద్ధమవుతారని హెచ్చరించారు.

### పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు

బట్టి విక్రమార్క తాము చేసిన తప్పుల పట్ల తీవ్రమైన భయంతో ఆందోళనతో ఉన్నారని సిపిఎం పార్టీ శాంతియుత ప్రదర్శన కు పిలుపునిస్తే ఖమ్మం నుండి ఎర్రుపాలెం వరకు గ్రామ గ్రామాల్లో సిపిఎం పార్టీ కార్యకర్తలను సాధారణ ప్రజలను ర్యాలీ కార్యక్రమంలో పాల్గొనకుండా పోలీసుల సహాయంతో అడ్డుకోవాలని ప్రయత్నించడం ప్రజా పరిపాలనలో భాగమేనా అని ప్రశ్నించారు. నిరసన కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్లే ప్రజలను అడ్డుకోవడం భారత రాజ్యాంగంలో బట్టి విక్రమార్క కోసం ప్రత్యేకమైన సెక్షన్ లో ఉన్నాయా అని ప్రశ్నించారు? లేదా మధిర నియోజకవర్గంలో బట్టి విక్రమార్క కోసం పోలీసు వారు ఏమైనా కొత్త రాజ్యాంగాన్ని సృష్టించారా కొత్త చట్టాన్ని సృష్టించారని ప్రశ్నించారు? మీరు ఎన్ని నిర్బంధాలు ప్రయోగించిన వాటన్నిటినీ ఛేదించుకుంటూ వేలాదిమంది ప్రజలు ఈరోజు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు అంటే మధుర నియోజకవర్గ పోలీస్ పై బట్టి విక్రమార్క పరిపాలనపై ప్రజలు ప్రశ్నించేందుకు సిద్ధమయ్యారని అన్నారు. సిపిఎం పార్టీ అభివృద్ధి చూసి ఓర్వలేక బట్టి విక్రమార్క హత్యలు ద్వారానో పోలీస్ వ్యవస్థను అడ్డుపెట్టుకొని అధికారాన్ని నిలబెట్టుకోవాలని చూడడం మూర్ఖత్వం అవుతుందని అన్నారు. అక్రమంగా బనాయించిన కేసుల నుండి సిపిఎం పార్టీ కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి పద్మ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు మధిర మండల కార్యదర్శి మందా సైదులు ముదిగొండ మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం పట్టణ కార్యదర్శి పడకండి మురళి డివిజన్ నాయకులు పాపినేని రామ నరసయ్య బండారు రమేష్ పయ్యావుల ప్రభావతి మందడపు ఉపేంద్ర రావు సిపిఎం పార్టీ సర్పంచులు ఉప సర్పంచ్లు వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



# చతిస్గడ్ లో వేరువేరు ప్రదేశాల్లో భారీ ఎన్కౌంటర్

**14 మంది మావోయిస్టు మృతి**

**మృతుల్లో కుంట ఏరియా కమిటీ కమాండర్**

హైదరాబాద్ , నేటి శుభోదయ ::: చత్తీస్గడ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా, బస్తర్ రేంజ్‌లోని సుకుమా జిల్లా ల్లో భారీ ఎన్కౌంటర్ జరిగింది. ఈ ఘటనలో మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్ల సందర్భంగా భద్రతా దళాలు 14 మంది నక్సలైట్ల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నాయి. బీజాపూర్ జిల్లా నుండి ఇద్దరు, సుక్మా జిల్లా నుండి 12 మంది మావోయిస్టుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. ఎన్‌కౌంటర్ స్థలం నుండి ఎ కే -47లు, ఇన్సాస్ రైఫిల్స్, ఎస్ ఎల్ ఆర్ రైఫిల్స్‌తో సహా పెద్ద మొత్తంలో ఆయుధాలను కూడా స్వాధీనం చేసుకున్నారు. బీజాపూర్ మరియు సుక్మా జిల్లాల దక్షిణ ప్రాంతాలలో సాయుధ మావోయిస్టుల ఉనికి గురించి విశ్వసనీయ సమాచారం ఆధారంగా, భద్రతా దళాలు శోధన








ఆపరేషన్‌ను ప్రారంభించాయి. ఆపరేషన్‌లో భాగంగా, దక్షిణ బస్తర్ ప్రాంతానికి డి ఆర్ జి బృందాలను పంపారు. ఆపరేషన్ సమయంలో, బీజాపూర్ జిల్లాలో ఉదయం 5:00 గంటల నుండి డి ఆర్ జి, మావోయిస్టుల మధ్య అడపాదడపా ఎన్‌కౌంటర్‌లు కొనసాగుతున్నాయి, అయితే సుక్మా జిల్లాలో శనివారం ఉదయం 8:00 గంటల నుండి భద్రతా దళాలు, నక్సలైట్ల మధ్య అడపాదడపా కాల్పులు కొనసాగుతున్నాయి. ఇప్పటివరకు, సెర్చ్ ఆపరేషన్ సమయంలో, ఎన్‌కౌంటర్ సైట్‌ల నుండి మొత్తం 14 మంది మావోయిస్టుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు, వీరిలో బీజాపూర్ జిల్లా నుండి ఇద్దరు, సుక్మా జిల్లా నుండి 12 మంది ఉన్నారు. ఎన్‌కౌంటర్ సైట్ నుండి ఎ కే 47, ఇన్సాస్, యస్ యల్ ఆర్, రైఫిల్స్ వంటి పెద్ద మొత్తంలో ఆయుధాలను కూడా స్వాధీనం చేసుకున్నారు.సుక్మాలోని కిష్టారామ్ పీఎస్ పరిధిలోని పలోడి,పోటక్‌పల్లికి చెందిన డిఆర్‌జి సుక్మా శుక్రవారం సాయంత్రం నుండి ఆపరేషన్‌ను ప్రారంభించారు. సుక్మా జిల్లాలోని పామేడు పరిధిలో కిష్టారం సమీపంలో సమీపంలో ఎన్‌కౌంటర్ జరిగిందని తెలిసింది. ఈ ఎన్‌కౌంటర్‌లో కొంటా ఏరియా కమిటీ కార్యదర్శి మంగ్డుతోపాటు పామేడు ఏరియా కమిటీ కృషి సాక్ష అధ్యక్షుడు మడకం హుంగ వున్నారు. ఇతను జేగురుగొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని పువర్తి గ్రామానికి చెందినవాడు ఇతనిపై ఐదు లక్షల రివార్డు ఉందని తెలిసింది. ఇతని తో సహా మొత్తం 12 మంది నక్సల్ కేడర్లు హతమయ్యారని సమగ్ర సమాచారం. ఈ ఎన్కౌంటర్లను మావోయిస్టుల ఏరి వేతకు ప్రత్యేకంగా నియమించబడ్డ ఐజి సుందర్ రాజ్ పట్వా ధ్రువీకరించారు. మృతుల వద్ద ఉన్న ఆయుధాలను కూడా స్వాధీనం చేసుకున్నామన్నారు.

# కార్మికులకు నూతన వస్త్రాల పంపిణీ



వైరా నీరు శుభోదయ: వైరా పట్టణ వాస్తవ్యులు తల్లపురెడ్డి గోపాలకృష్ణారెడ్డి కుమారుడు కీర్తిశేషులు తల్లపురెడ్డి విక్రాంత్ రెడ్డి 7వ వర్ధంతి సందర్భంగా మధిర రోడ్ లోని శ్రీ వెంకటేశ్వర హోటల్లో పనిచేసే కార్మికులకు నూతన వస్త్రాలు అందచేసారు కృష్ణారెడ్డి మాట్లాడుతూ మా కుమారుడు వర్ధంతి సందర్భంగా ప్రతి సంవత్సరం కార్యక్రమాలు చేస్తున్నామని ఆయన తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో తల్లపురెడ్డి రవికిరణ్, గాదే విజయకుమార్, పాశం రవి హోటల్ సిబ్బంది తదితరులు పాల్గొని విక్రాంత్ రెడ్డికి నివాళులు అర్పించినారు.

## మహిళా విద్యకు మార్గదర్శకురాలు సావిత్రిబాయి పూలేకు ఆదర్శ విద్యాలయంలో ఘన నివాళులు





కేశంపేట,నేటి శుభోదయ ప్రతినిధి: కేశంపేట మండల కేంద్రంలోని ఆదర్శ విద్యాలయంలో భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం మహిళా ఉపాధ్యాయురాలకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. మహిళా విద్యకు సావిత్రిబాయి పూలే చేసిన సేవలు సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. విద్య ద్వారానే సామాజిక సమానత్వం సాధ్యమని, ఆమె చూపిన బాటలో విద్యార్థులు నడవాలని సూచించారు. విద్యార్థులు సావిత్రిబాయి పూలే జీవిత చరిత్రపై ప్రసంగాలు, కవితలు, నృత్యాలు ప్రదర్శించి ఆకట్టుకున్నారు. మహిళల విద్యా హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం నేటికీ ప్రేరణగా నిలుస్తుందని వక్తలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొని జయంతి వేడుకలను విజయవంతంగా నిర్వహించారు.

# దివ్యాంగుల వివాహ ప్రోత్సాహక బహుమతుల దరఖాస్తుల స్వీకరణ

### - జిల్లా సంక్షేమ అధికారి, ఖమ్మం జిల్లా డాక్టర్ విజేత వేల్పుల



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లాలోని దివ్యాంగులు- సకలాంగులు, దివ్యాంగులు- దివ్యాంగులు వివాహం చేసుకున్న వారికి తెలంగాణ ప్రభుత్వం వివాహ ప్రోత్సాహక బహుమతి కింద 1,00,000 (ఒక లక్ష రూపాయలు)మంజూరు చేయబడుతాయని జిల్లా సంక్షేమ అధికారిణి డాక్టర్ వేల్పుల విజేత తెలియచేసారు. వివాహం చేసుకున్న జంటలు వివాహం చేసుకున్న తేదీ నుండి సంవత్సరం లోపు http://tgepass.cgg.gov.in అను ప్రభుత్వ వెబ్సైట్ నందు దరఖాస్తు చేసుకొని అట్టి దరఖాస్తు ఒరిజినల్, సంబంధిత జిరాక్స్ పత్రాలు జిల్లా సంక్షేమ అధికారిణి మహిళా శిశు వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ కొత్త కలెక్టరేట్ వారి కార్యాలయం రెండవ అంతస్తు ఎస్ 31 వివి పాలెం ఖమ్మం నందు సమర్పించవలెను .తదుపరి అట్టి దరఖాస్తులను పరిశీలించి వారి అర్హతను బట్టి సదరు విచారణ అనంతరం నిధులు వచ్చిన వెంటనే నేరుగా బ్యాంక్ అకౌంట్కు జమ చేయబడును. ఇతర వివరములకు జిల్లా సంక్షేమ అధికారి ఖమ్మం కార్యాలయం నందు సంప్రదించగలరు. ఈ అవకాశాన్ని దివ్యాంగులు అందరూ ఉపయోగించుకోవాలని, దీనికి సీలింగ్ లేదని అర్హత ఉన్న ఎంతమంది అయినా దరఖాస్తు చేసుకోవచ్చని వేల్పుల విజేత ఒక ప్రకటనలో తెలియచేసారు.

# కూచిపూడి నృత్యం లో మెరిసిన తన్విక





పెద్దపల్లి:నేటి శుభోదయ-03: హైదరాబాదులోని గచ్చిబౌలి స్టేడియంలో భారత్ ఆర్ట్ అకాడమీ నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలో గోదావరిఖని సెయింట్ క్లెయిర్ హై స్కూల్ లో రెండవ తరగతి చదువుతున్న చిన్నారి పెద్దల తన్వీక తన ప్రదర్శనతో గిన్నిస్ వరల్డ్ రికార్డ్ అవార్డును దక్కించుకున్నారు.చిన్న వయసులోనే కూచిపూడి నృత్య ప్రదర్శనతో గిన్నిస్ బుక్ అవార్డు సొంతం చేసుకోవడంతో స్కూల్ కరస్పాండెంట్ డేవిడ్, ఎనిమిదవ కాలనీకి చెందిన తమ తల్లిదండ్రులు ఆంజనేయస్వామి,లత సంతోషం వ్యక్తం చేశారు.ఈ కాలంలో విదేశీ సంస్కృతి ఉన్న విలువలు మన దేశ సంస్కృతి పై లేదు అని చెప్పుకునే స్థాయిలో నేడు మనం ఉన్నాం అంతరించిపోతున్న మన సంప్రదాయాలు,కళల నుండి ఒక్కటైన కూచిపూడి నృత్యం నేర్చుకోవడం తో పాటు చిన్న వయసులోనే స్టేజ్ పర్ఫామెన్స్ ఇవ్వడం చాలా గొప్ప విషయం.వారికి ఉన్న పట్టుదల,నిబద్ధత కి నిదర్శనం వారి తల్లిదండ్రులు ప్రోత్సాహం అందించడం అనేది ఎంతో ముఖ్యం.చిన్నారులను వారి అభిరుచులకు అనుగుణంగా తల్లి తండ్రులు ప్రోత్సహించడం శుభ పరిణామం.ఇంకా చిన్నారి తన్వీక భవిష్యత్తులో ఇలాంటి అవార్డులు ఎన్నో గెలుచుకోవాలని ఆశిద్దాం.

## పెరిక కుల సంఘం ముత్తారం మండల అధ్యక్షులుగా అక్కల నారాయణ



ముత్తారం:నేటి శుభోదయ:జనవరి-03: పెరిక కుల సంఘం ముత్తారం మండల అధ్యక్షులుగా ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన అక్కల నారాయణ నియమితులయ్యారు. ఈ మేరకు పెరిక కుల సంఘం జిల్లా అధ్యక్షుడు గోవిందుల ఆనంద్ ఆయనకు శనివారం నియామకపు ఉత్తర్వులు అందజేశారు. తనను నియమించినందుకు పెరిక కుల సంఘం జిల్లా అధ్యక్షుడు గోవిందుల ఆనంద్, ఉపాధ్యక్షుడు అల్లం తిరుపతి, సోషల్ మీడియా కన్వీనర్ దొమ్మటి రాజులకు అక్కల నారాయణ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా అక్కల నారాయణ మాట్లాడుతూ పెరిక కుల సంఘ అభివృద్ధికి, కుల బాంధవులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం స్పందిస్తూ పెరిక కులస్తుల సంక్షేమం కోసం జిల్లా కమిటీ, రాష్ట్ర కమిటీ లతో కలిసి పనిచేస్తూ ముందుకు సాగుతానన్నారు.

# రహదారిని కమ్మేసిన పొగ మంచు..

### దట్టంగా కురుస్తున్న మంచు.
### దగ్గరికి వచ్చేదాకా కనిపించిన వాహనాలు.
### అప్రమత్తంగా లేకుంటే ప్రమాదాలకు అవకాశం



వైరా నేటి శుభోదయ: వెన్నులో వణుకు పుట్టించే చలికి పొగ మంచు తోడైంది.రాత్రి నుంచి ఉదయ ము 8:00గంటల దాకా మంచు కురుస్తుంది.రహదారిని మంచు కమ్మేస్తుంది. దీంతో జనాలు శ్వాస సంబంధ సమస్యలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.ద ట్టంగా కమ్ముకున్న మంచులో ఇల్లు కనిపించడం లేదు.దగ్గర..దగ్గర ఉన్న మనిషికి..మనిషి కనిపించని పరిస్థితి నెలకొంది.దీంతో రోడ్డుపై వెళుతున్న వాహ నదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.పొగ మంచు కారణంగా వాహన దారులకు తిప్పలు తప్పడం లేదు..రోడ్లపై దట్టంగా పొగ మంచు కమ్ముకోవడ ముతో వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది.100 నుంచి 200 మీటర్ల వరకు రోడ్డు కనిపించడం లేదు.నిర్లక్ష్యంగా వాహనాలు నడిపితే ప్రమాదాలు బారిన పడే అవకాశం ఉంది.పొగ మంచు కురిసిన వేళ తగిన జాగ్రత్తలు పాటిస్తే మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.పొగ మంచుతో



ఎదు రుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో వాహన దారులు లైట్లు వేసుకొ ని నెమ్మదిగా నడుపుకుంటూ వెళ్తున్నారు..దగ్గరకు వచ్చే దాకా ఎదురుగా వ చ్చే వాహనాలు కనబడడం లేదు.వాహనం ముందు దారిందో..వాహనం ఆగి ఉందో తెలియక అవస్థలు పడుతున్నారు.దీంతో డ్రైవర్లు బిక్కుబిక్కుమం టూ డ్రైవింగ్ చేస్తున్నారు.చలికాలం కావడంతో ఉదయం 8:00 గంటలు వర కు కూడా సూర్యుడు పొగ మంచు తెరల నుంచి రావడం లేదు.సాయంత్రం నుంచి ఉదయం వరకు చల్లని వాతావరణం ఉంటుంది.జనం చలికి గజగజ వణికిపోతున్నారు.ఉదయం 8:00 గంటల వరకు మంచు దట్టంగా కురుస్తుం ది.

### పొగ మంచు ఆరోగ్యం పై ప్రభావం.. వైద్యులు.

పొగ మంచు ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపుతుంది.పిల్లలు వృద్దులు దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులపై పంజా విసురుతుంది. శ్వాసకోశ.. చర్మ సంబంధ వ్యాధు లు వచ్చే అవకాశాలు ఉన్నాయి.హృదయ స్పందనలో మార్పులు వస్తాయి. ఈ నేపథ్యంలో పొగ మంచుతో అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తు న్నారు. బాలింతలు.. గర్భిణీలు..చిన్నారులకు చిన్నపాటి గాలి తగిలిన..జలు బు..దగ్గు వంటి రుగ్మతలు దరి చేరుతాయి.చిన్నారులు..ఆస్తమా రోగులు సాయంత్రం 6:00 గంటల తర్వాత ఇంటి నుండి బయటికి వెళ్లకుండా చూసు కో వడం మంచిది.



### మంచులో జాగ్రత్తలు పాటించాల్సిందే..నిపుణులు..

మంచులో జాగ్రత్తలు పాటించాల్సిందేనని నిపుణులు సూచిస్తున్నారు..రోడ్ల పై మలుపులు..రహదారుల స్థితిగతులపై అవగాహన ఉండదు.మంచు తెర లు తొలిగి పోయాక ప్రయాణాన్ని కొనసాగించాలి..వాహనానికి వెనక ముం దు రేడియం స్టిక్కర్లను తప్పనిసరిగా అతికించాలి..తక్కువ వెలుతురులోనూ స్పష్టంగా రంగులు వెదజల్లే స్టిక్కర్లు అంటించాలి.వాహనానికి ఫాగ్ లాంప్స్ ఏర్పాటు చేసుకోవాలి.పసుపు వర్ణంతో వెలిగే దీపాలు చలి కాలంలో ఎంతో మ శీచిది. మంచు తెరల నుంచి కాంతి ప్రసరించి వెలుతురు కనిపిస్తుంది..బండి స్పీడ్ లిమిట్ లో పెట్టుకోవాలి.ముందు వెళ్తున్న వాహనాలను అనవసరంగా ఓవర్ టేక్ చేసే ప్రయత్నం చేయొద్దు..వెహికల్ లైట్లు సరిగ్గా పనిచేస్తున్నాయో లేదో..చెక్ చేసుకోవాలి..అద్దాలను తుడిచే వై ఫర్లు సక్రమంగా ఉంచుకోవాలి.. మోటార్ వెహికల్స్ లో జర్నీ చేసేటప్పుడు వైపర్లు వేయడం ద్వారా..ప్రమాదా లను నివారించవచ్చు..ప్రయాణించే వాహనం పూర్తిగా కండిషన్ లో ఉండాలి. ఇంజన్..టైర్లు..ముందు అద్దాలు సరిగా ఉంటేనే నడపాలి. వాహనాలను డ్రై వింగ్ చేసే సమయంలో స్మార్ట్ ఫోన్ వినియోగం..ఎక్కువ సౌండ్ తో మ్యూ జిక్ వినడం లాంటివి చేయకూడదు.

# యూరియా స్టాక్ పట్ల రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దు...

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
### 13 వేల 795 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ లభ్యం
### రైతులు అవసరానికి మించి యూరియా కొనుగోలు చేయవద్దు
### చింతకాని మండలం నాగులవంచ వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయం నందు యూరియా కేంద్రంలో కొనుగోలు ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్












ఖమ్మం, చింతకాని, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లాలో 13 వేల 795 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని, రైతులు ఏలాంటి అపోహలు నమ్మవద్దని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ చింతకాని మండలం నాగులవంచ గ్రామంలోని వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయం వద్ద యూరియా కేంద్రంలో కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. రైతులతో కలెక్టర్ నేరుగా మాట్లాడారు. జిల్లాలో యూరియా సమృద్ధిగా ఉందని, రైతులు అందరికీ పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం మొత్తం 13 వేల 795 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయని తెలిపారు. మార్క్ ఫెడ్ వద్ద 9736 మెట్రిక్ టన్నులు, ప్యాక్స్ వద్ద 900 మెట్రిక్ టన్నులు, ప్రైవేట్ డీలర్స్ వద్ద 663 మెట్రిక్ టన్నులు, గతంలో మన దగ్గర ఉన్న జస్తా స్టాక్ 2495 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నట్లు కలెక్టర్ అన్నారు. ప్రతి 2000 ఎకరాల సాగు విస్తీర్ణానికి ఒక యూరియా సేల్ పాయింట్ ఉండే విధంగా చర్యలు చేపట్టామని, యూరియా కోసం రైతులు ఏ సమయంలో రావాలో వారికి ముందస్తుగానే సమాచారం అందిస్తూ కూపన్లు కూడా జారీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అవసరమైన మేర యూరియా అందుబాటులో ఉందని, రైతులు అధికారులకు సహకరిస్తూ వారు సూచించిన సమయంలో వచ్చి యూరియా తీసుకుని వెళ్లాలని కలెక్టర్ తెలిపారు. ఒక రైతు అతని సాగు విస్తీర్ణానికి అవసరమైనయూరియా తప్పకుండా ఇస్తామని దానికంటే అధికంగా యూరియా తీసుకుని వెళ్లకుండా చూడాలని కలెక్టర్ తెలిపారు. రైతులు ఎవరు ప్రస్తుత అవసరానికి మించి యూరియా కొనుగోలు చేయవద్దని కలెక్టర్ రైతులకు సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ధనసరి. పుల్లయ్య, జిల్లా సహకార శాఖ అధికారి గంగాధర్, మధిర వ్యవసాయ సహాయ సంచాలకులు విజయ్ చంద్ర, చింతకాని తహసీల్దారు బాజ్జీ ప్రసాద్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చదివినచోటే బోధిస్తున్నారు...

### దశావతార జగన్మాతలా 10 మహిళా ఉపాధ్యాయులు, ఒక జూనియర్ అసిస్టెంట్
### నిర్విరామంగా 35 ఏళ్లు ఒకే పాఠశాలలో జూనియర్ అసిస్టెంట్ గా బాధ్యతలు నిర్వహించిన రికార్డ్
### అత్యంత అరుదైన సంఘటన
### నూజివీడు జడ్పీ గర్ల్ హై స్కూల్ వేదిక





చదువుకున్న పాఠశాలలోనే ఉపాధ్యాయులుగా, జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగాలు లభించడం ఎంతో అరుదైన సంఘటనగా చెప్పవచ్చు. ఏకంగా పదిమంది మహిళా ఉపాధ్యాయులకు, ఒక జూనియర్ అసిస్టెంట్ కు తాము చదువుకున్న పాఠశాలలో విధులు నిర్వర్తించే అవకాశం లభించడం అత్యద్భుతంగా... అత్యంత అరుదైన సంఘటనగా పేర్కొనవచ్చు. నూజివీడు పట్టణంలోని హనుమాన్ జంక్షన్ రోడ్డులో గల జడ్పీ గర్ల్స్ హై స్కూల్ ఇందుకు వేదికగా మారింది. ఇక్కడే చదువుకున్న జి భారతి 1995 నుండి 99 వరకు 8వ తరగతి నుండి ఇంటర్ వరకు ఇక్కడే చదివి ప్రస్తుతం స్కూల్ అసిస్టెంట్ తెలుగు ఉపాధ్యాయురాలుగా గడిచిన నాలుగేళ్లుగా విధులు నిర్వర్తిస్తున్నారు. ఎం ఉమా 1977 నుండి 1981 వరకు సెవెంత్ క్లాస్ నుండి టెన్త్ క్లాస్ వరకు ఇక్కడే చదువుకొని గడచిన మూడేళ్లుగా స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలిగా బోధిస్తున్నారు. మ్యాథమెటిక్స్ స్కూల్ అసిస్టెంట్ గత ఐదేళ్లుగా విధులు నిర్వర్తిస్తున్న పి వరలక్ష్మి ఇదే పాఠశాలలో 1992 నుండి 1997 వరకు ఆరో తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు చదువుకున్నారు. గడచిన ఆరేళ్లుగా మ్యాథమెటిక్స్ స్కూల్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తిస్తున్న టి పద్మశ్రీ వల్లి 1979 నుండి 1983 వరకు సిక్స్త్ క్లాస్ నుండి టెన్త్ క్లాస్ వరకు ఇక్కడే చదువుకున్నారు. మ్యాథమెటిక్స్ స్కూల్ అసిస్టెంట్ గా ఏడాదిగా విధులు నిర్వర్తిస్తున్న పి సత్యవతి 1987 నుండి 1992 వరకు 8వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ఇక్కడే చదువుకున్నారు. ఐదు సంవత్సరాలుగా సోషల్ స్కూల్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తిస్తున్న పి స్వర్ణలత 1975 నుండి 1980 వరకు ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఇదే పాఠశాలలో విద్యను అభ్యసించారు. 8 ఏళ్లుగా సోషల్ స్కూల్ అసిస్టెంట్ బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఎన్ సుధారాణి 1987 నుండి 1992 వరకు 8వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ఇదే పాఠశాలలో చదువుకొని, ఇన్చార్జి హెచ్ఎం గా కూడా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. గడచిన ఏడాది నుండి ఫిజికల్ సైన్స్ స్కూల్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తిస్తున్న టి ఉమామహేశ్వరి ఇదే పాఠశాలలో 1984 నుండి 1990 వరకు ఆరవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు చదువుకున్నారు. గత ఏడాది నుండి పిఎస్ స్కూల్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తిస్తున్న బి పద్మలత ఇదే పాఠశాలలో 1980 నుండి 1984 వరకు చదువుకున్నారు. గత ఏడాది నుండి హిందీ స్కూల్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తిస్తున్న ఎం గిరిజ 1991 నుండి 1995 వరకు 8వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ఇదే పాఠశాలలో విద్యను అభ్యసించారు. వీరందరి కంటే ఇక్కడే చదువుకొని ఇక్కడే 35 ఏళ్లుగా జూనియర్ అసిస్టెంట్ గా ఎం అనంతలక్ష్మి కుమారి విధులు నిర్వర్తించి రికార్డు సృష్టించారు. ఇటీవల ఉద్యోగ విరమణ పొందారు. రిటైర్డ్ అయినప్పటికీ పాఠశాలపై ఉన్న మక్కువ, విధి నిర్వహణలో క్రమశిక్షణ సేవా భావం వెరసి రిటైర్డ్ జూనియర్ అసిస్టెంట్ ఎం అనంతలక్ష్మి కుమారి నేటికీ స్వచ్ఛందంగా వాలంటరీ సర్వీసు పాఠశాలకు అందిస్తున్నారు. ఎం అనంతలక్ష్మి కుమారి 1974 నుండి 1979 వరకు ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఇదే పాఠశాలలో విద్యనభ్యసించారు. ఎంతో గొప్ప చరిత్ర కలిగిన ఈ పాఠశాలలో ఎంతటి అరుదైన సంఘటన చోటు చేసుకోవడం అందరిలోనూ ఆసక్తి నెలకొల్పింది. తమ మాదిరిగానే నేటి బాలికలు విద్యలో రాణించి భావితరాలలో ఇదే పాఠశాలలో ఉపాధ్యాయులుగా, అన్ని రంగాలలో అత్యున్నత శిఖరాలు అధిరోహించాలని వీరు ముక్తకంఠంతో కోరుతున్నారు. ఎంతటి అరుదైన అద్భుతమైన సంఘటన చోటుచేసుకున్న ప్రస్తుత సమయంలో శనివారం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఇక్కడే చదివిన ఉపాధ్యాయులు, జూనియర్ అసిస్టెంట్ నేటి విద్యార్థులతో కలసి బెంచీలపై కూర్చుని నాటి స్మృతులను నెమరు వేసుకున్నారు. తమ ఎంతటి ఉన్నత స్థితికి కారణమైన సావిత్రిబాయి పూలే జీవిత చరిత్రను... పోరాట ఘట్టాలను... మరో ఉపాధ్యాయురాలు బత్తుల అనురాధ వివరించగా ఆసక్తిగా విన్నారు. సావిత్రిబాయి పూలే కు ఘన నివాళి అర్పించారు. ఆల్ ది బెస్ట్ అరుదైన రికార్డులు సృష్టించిన అతివలారా.... అమృత మాతృమూర్తులారా....మీరే నేటి తరానికి ఆదర్శం.... మీ జీవన విధానం అందరికీ ఆచరణీయం.

## చోప్పకట్లపాలెం గ్రామంలో సిపిఎం పార్టీ నాయకులు

### మండల కార్యదర్శి కిలారి సురేష్ అక్రమ అరెస్టు....



బోనకల్ జనవరి 03:**(నేటి శుభోదయ):** బోనకల్ మండల పరిధిలోని చోప్పకట్లపాలెం గ్రామంలో సిపిఎం పార్టీ బోనకల్ మండల కార్యదర్శి కిలారి సురేష్ అక్రమ అరెస్టును ఖండించిన గ్రామ శాఖ సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండించారు.మధిర పట్టణంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు ఉదయం 10 గంటలకు శాంతియుత ర్యాలీ నిర్వహించాలని పార్టీ డివిజన్ కమిటీ నిర్ణయించి పోలీస్ శాఖ నుండి అనుమతి పొంది జన సమీకరణ కు సిద్ధం అయ్యింది.ప్రజాస్వామ్య దేశంలో శాంతియుతంగా ర్యాలీ నిర్వహించుకునే హక్కులను తమ పార్టీ కార్యకర్తలపై, జరుగుతున్న అక్రమ అరెస్టులు,నిర్బంధాలను తప్పుడు కేసులను ప్రశ్నించేందుకు నిర్వహిస్తున్న ఈ ర్యాలీని డివిజన్ కమిటీ నిర్ణయించింది.దీనిలో భాగంగా మండలంలో సిపిఎం పార్టీ నాయకులను కార్యకర్తలను అర్ధరాత్రి నుండి ప్రతి ఇంటికి వెళ్లి అక్రమంగా అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్ లకు తరలించడం ఎంత అనైతికం దీని ప్రజాస్వామ్య వాదులు ముక్తకంఠంతో ఖండించాలని నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ కార్యదర్శి బండి శ్రీనివాస్, రెండో శాఖ కార్యదర్శి బోయినపల్లి పున్నయ్య, ఆవుల నాగేశ్వరరావు, దారెల్లి శ్రీనివాసరావు, పార్టీ సీనియర్ నాయకులు చలమల హరికేశవరావు, గ్రామ కన్వీనర్ చలమల అజయ్ కుమార్ దారెల్లి కృపానందం,మాజీ సర్పంచ్ బూసి వెంకటేశ్వర్లు,అందోసు శరత్, మాగి బూసి, దొంతబోయిన నాగమణి, ఆవుల నాగమ్మ, షేక్ కాసంబి, చామర్తి ఉష, దారెల్లి సునీత, మార్కపుడి రజిని, ఆవుల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బాలిక విద్యతో సమాజాభివృద్ధి

### పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ



మంచిర్యాల జనవరి 3, నేటి శుభోదయ బ్యూరో: బాలికా విద్యతో కుటుంబ, సమాజం అభివృద్ధి చెందుతుందని పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు. శనివారం జిల్లాలోని కన్నెపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహావిష్కరణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మండల తహసిల్దార్ రామచందర్, డి. సి. సి. అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి లతో కలిసి హాజరై విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి



పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ బాలిక విద్య ద్వారా సమాజం అభివృద్ధి చెందుతుందని తెలుపుతూ మహిళలు చదువుకునేందుకు విశేష కృషి చేసిన సావిత్రిబాయి పూలే జయంతి రోజున విగ్రహావిష్కరణ చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. ఇల్లు బావుంటేనే సమాజం బాగుంటుందని తెలిపారు. సావిత్రిబాయి పూలే తన భర్త తో కలిసి బాల్య వివాహాలు, సతీసహగమనం లాంటి దురాచారాలను అరికట్టేందుకు అహర్నిశలు కృషి చేశారని, భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి పూలే అందించిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. మాలి ల సమస్యలను కేంద్ర దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని, మాలీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు ఎం.పి. లాడ్స్ నిధులనుండి సహకరిస్తానని తెలిపారు. పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలలో 5 వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులు మంజూరు అయ్యాయని, మంచిర్యాల జిల్లాలో వందే భారత్ ట్రైన్ నిలుపుదల చేయడంతో ఎంతో మందికి ఉపయోగకరంగా ఉందని, తద్వారా రైల్వే శాఖకు ఆదాయం పెరిగిందని తెలిపారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తుందని, ఇందులో భాగంగా అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ద్వారా అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసి విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. విద్య ఆవశ్యకతపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని, విద్యతోనే సమాజంలో మార్పు సాధ్యపడుతుందని తెలిపారు. మహిళా విద్యతో కుటుంబం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. భూమి ఉన్న వారికి భూమి, డబ్బు ఉన్న వారికి డబ్బు ఉంటుందని, కానీ చదువుకుంటే ఉన్నత స్థాయికి ఎదగవచ్చని, ఆదర్శంగా ఉండవచ్చని తెలిపారు. మహిళల సంక్షేమం, అభివృద్ధి కొరకు ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

### మంథని గర్ల్స్ కాలేజీలో బహుమతుల ప్రధానం

### మంథని మాజీ జెడ్పీటీసీ మూల సరోజన రెడ్డి



మంథని, జనవరి-03, నేటిశుభోదయ: మహిళలకు చదువు నేర్పిన చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని మంథని మాజీ జెడ్పీటీసీ మూల సరోజన రెడ్డి అన్నారు. శనివారం సావిత్రిబాయి పూలే జయంతి



సందర్భంగా మంథని పట్టణం లోని గర్ల్స్ కళాశాల మహిళా లెక్చరర్లు కే. రూప్నీ, ఎం శ్రీదేవి, సవిత, మౌనిక లను శాలువతో ఆమె సన్మానించారు. అనంతరం సామాజిక సేవలో సావిత్రిబాయి పూలే అనే అంశంపై వ్యాసరచన పోటీల్లో విజేతలుగా నిలిచిన ప్రథమ బహుమతి బి లలిత్య హెచ్ ఇసి ఫస్ట్ఇయర్, ద్వితీయ బహుమతి శ్రీనిధి ఎంపీసీ సెకండ్ ఇయర్, తృతీయ బహుమతి కె. అభినయ హెచ్ఇసి సెకండియర్ విద్యార్థినులకు శాలువాతో సన్మానించి మెమెంటోలు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మూల సరోజన మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతదేశం మొట్టమొదటి ఉపాధ్యాయురాలు అని, సంఘసంస్కర్త కవయిత్రి అని పేర్కొన్నారు. అనేక పాఠశాలలు నెలకొల్పి మహిళలకు విద్యను అందించారని, వితంతు వివాహాలను ప్రోత్సహించారని, బాల్య వివాహాలను రూపుమాపారని, అనాథ ప్లేగు వ్యాధిగ్రస్తులకు సేవ చేసిన గొప్ప మానవతావాది అని తెలిపారు. సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని ఆమె ఆశయాలను కొనసాగించాలని ఆమె బాటలో నడవాలని విద్యార్థినులకు పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో స్టూడెంట్ జేఏసీ నాయకుడు బెజ్జంకి డిగంబర్, కళాశాల లెక్చరర్లు బి. శ్రీధర్ రావు, ఆర్. తిరుమల్, ఎల్.ఆర్కే రాజేశ్వరరెడ్డి, సిహెచ్ నరేష్ లతోపాటు అధిక సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.

## మడుపల్లి ప్రాథమిక పాఠశాలలో ఘనంగా సావిత్రీభాయి పూలే జయంతి



నేటి శుభోదయ ప్రతినిధి 03 జనవరి : ఖమ్మం జిల్లా మధిర మండలం మడుపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సావిత్రీబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింగంపల్లి అప్పారావు మాట్లాడుతూ, సావిత్రీబాయి పూలే ఒక గొప్ప మార్గదర్శకురాలు అని, మహిళల హక్కుల కోసం పోరాడిన తొలి మహిళా శిక్షకురాలు అంటూ వివరించారు. ఆమె 1848లోనే మహిళల కోసం తొలి పాఠశాలను ప్రారంభించారు, ఓ విప్లవాత్మక చర్యగా పేర్కొన్నారు. కుల వ్యవస్థను ఎదుర్కొంటూ, సమానత్వానికి, విద్యా హక్కులకు బాటలు వేసిన వ్యక్తిగా ఆమెను గౌరవించారు. పేద ప్రజల అభ్యున్నతికి, స్త్రీల ఆర్థిక, సాంఘిక స్థితి మెరుగుపడేందుకు ఆమె చేసిన కృషిని గుర్తు చేశారు. ప్లేగు వ్యాధి వ్యాప్తి సమయంలో తన ప్రాణాలను పణంగా పెట్టి సేవలందించిన సావిత్రీబాయి, 1897లో అదే సేవా క్రమంలో మరణించిన విషయం ఆమె త్యాగానికి నిదర్శనమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కటికల కృష్ణారెడ్డి, వెలగం అశోక్, పిల్లి పద్మ, అధారి విజయమ్మ, నాగశేషు తదితరులు గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొని సావిత్రీబాయ్ సేవలను స్మరించుకున్నారు. ఆమె జీవితం నేటి యువతకు ప్రేరణగా నిలుస్తుందని సభలో గుర్తు చేశారు.



## ఘనంగా సోషల్ మీడియా కోఆర్డినేటర్ రేపాక శ్రీకాంత్ జన్మదిన వేడుకలు

### యూత్ మండల్ అధ్యక్షులు సాధుల శ్రీకాంత్



మంథని, జనవరి-03, నేటిశుభోదయ: తెలంగాణ ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మంథని క్యాంప్ కార్యాలయంలో యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా అసెంబ్లీ కోఆర్డినేటర్ రేపాక శ్రీకాంత్ జన్మదిన వేడుకలు యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు సాధుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐలి ప్రసాద్, ఎలక్ట్రిసిటీ బోర్డ్ మెంబర్ శశిభూషణ్ కాచే, మాజీ ప్యాక్స్ చైర్మన్ కొత్త శ్రీనివాస్,ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం, బీసీ సెల్ మండల అధ్యక్షులు ఐలి శ్రీనివాస్, మాజీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కిషన్ జీ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మంథని రాకేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ కిరణ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఉదరి శంకర్, సర్పంచులు, ఉపసర్పంచ్లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాచర్ల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రిన్సిపల్ జి.కవితకు ఘన సత్కారం



నేటి శుభోదయ 3 జనవరి పల్నాడు జిల్లా మాచర్ల : స్త్రీవిద్య కోసం సాధికారత కోసం మరియు సామాజిక న్యాయం కోసం సావిత్రిబాయి పూలే చేసిన కృషి నేటికీ స్ఫూర్తిదాయకమని దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం మరియు పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ కుక్కమూడి ప్రసాద్ అన్నారు. శనివారం పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం మాచర్ల పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నందు దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సంఘసంస్కర్త రచయిత్రి,సావిత్రిబాయి పూలే 195వ జయంతి సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొని



ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పిస్తూ మహిళ ఉపాధ్యాయులందరికీ జాతీయ మహిళ ఉపాధ్యాయురాల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులందరూ కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని తల్లిదండ్రులకు టీచర్స్ కి చదువుతున్న స్కూలుకు మంచి పేరు తీసుకురావాలని, ఉపాధ్యాయులకు విద్యార్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ జి కవిత



అధ్యక్షత వహించి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే అందించిన సేవలు ఆమె త్యాగం మరువలేనివని ప్రతి మహిళ ఆమెను స్ఫూర్తిగా తీసుకొని సమసమాజ స్థాపనకు కృషి చేయాలి అన్నారు. ఎం సిపిఐ యు గురజాల డివిజన్ కార్యదర్శి మాచవరపు నాగేశ్వరావు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే దంపతులు కులవ్యవస్థ, అంటరానితనం, బ్రాహ్మణిజం పై పోరాటం చేసి మహిళల విద్యాభివృద్ధి కోసం కృషిచేసిన మహోన్నత వ్యక్తులు అని అన్నారు. ఎన్.కె ప్రసన్న కుమారి, సిహెచ్ లీలా కుమారి ఎం ఈదమ్మ ఉపాధ్యాయులు సావిత్రిబాయి పూలే గురించి వివరించారు. అనంతరం జాతీయ మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా మాచర్ల కెజీబీవీ ప్రిన్సిపల్ జి.కవితను శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు . ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జమ్మలమడక మాజీ ఎంపీటీసీ పరిమళ రాజారావు,కేజీబీవీ మహిళ ఉపాధ్యాయురాళ్ళు, సిబ్బంది, విద్యార్థినిలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విజేత సూపర్ మార్కెట్స్ అధినేతను మర్యాదపూర్వకంగా కలిసిన డి ఎస్ ఆర్ కె ప్రసాద్..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ ప్రతినిధి.. : నూతన సంవత్సర సందర్భాన్ని పురస్కరించుకుని విజేత సూపర్ మార్కెట్స్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ జగన్ మోహన్ రావు ని ప్రసాద్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్, మియాపూర్ డివిజన్ సీనియర్ నాయకులు డి.ఎస్.ఆర్.కె ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జగన్ మోహన్ రావు కి ప్రసాద్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ శాలువాతో ఆయనను సత్కరించడం జరిగింది.

## గొల్లపూడి బీసీ భవన్ నందు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



నేటి శుభోదయ విజయవాడ : స్త్రీల అభ్యున్నతి, విద్యాభివృద్ధి కోసం కృషిచేసిన మహోన్నత వ్యక్తి సావిత్రిబాయి పూలే గారి జయంతి సందర్భంగా ఈరోజు విజయవాడ గొల్లపూడి బీసీ భవన్ నందు రాష్ట్ర బీసీ సంక్షేమ మరియు చేనేత పరిశ్రమల శాఖామాత్యులు శ్రీమతి.[illegible] సవితమ్మ గారి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే గారి 195 వ జయంతి వేడుకల సందర్భంగా సావిత్రిబాయ్ పూలే గారి చిత్ర పటానికి నివాళులు అర్పించటం జరిగింది ఈ కార్యక్రమంలో బీసీ తరగతులు [illegible]డైరెక్టర్ మల్లికార్జున జాయింట్ సెక్రటరీ సత్యనారాయణ కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ. వీరంకి. వెంకట గురుమూర్తి నాగవంశం చైర్మన్ శ్రీ.వరుకోటు. రమణారావు వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లె.ఈశ్వర రావు,కుమ్మరి శాలివాహన చైర్మన్ పేరేపి. ఈశ్వర్ ,మరియు రాష్ట్ర గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ తాంతి శివరామ ప్రసాద్ గౌడ్ దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ బాలాజీ గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ లక్ష్మి శైలజ మరియు గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ భాస్కర్ గౌడ రజక కార్పొరేషన్ డైరెక్టర్ వల్లూరు మధుసూదన్ రావు మరియు డైరెక్టర్లు తుమ్మల వెంగయ్య పామర్తి వెంకటరామయ్య వెలగా సూర్యనారాయణ నారాయణ మట్ట ప్రకాష్ మట్టా మంగయ్య మరియు వీరాస్వామి వివిధ కార్పొరేషన్ చైర్మన్లు,డైరెక్టర్లు పాల్గొన్నారు.

## ధనుర్మాస వైభవం.. వేంకటేశ్వరస్వామి ఆలయంలో అన్నకూటోత్సవం ఘనోత్సవం



నేరేడ్ మెట్, జనవరి 3:**(నేటి శుభోదయ):** వినోభా నగర్లోని శ్రీ శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ధనుర్మాస సందర్భంగా ప్రతిరోజూ నారాయణ యాగం, తిరుప్పావై సేవలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో 18వ రోజు నారాయణ యాగం, తిరుప్పావడ సేవలో భాగంగా నిర్వహించిన అన్నకూటోత్సవం విశేషంగా ఆకట్టుకుంది. పులిహోరా, పండ్లు, స్వీట్లతో వేంకటేశ్వరస్వామి వారి రూపాన్ని అలంకరించి, వేద పండితుల ఆధ్వర్యంలో ఘన పూజలు నిర్వహించారు.



ఈ సందర్భంగా పండితులు ధనుర్మాస మహత్యం, తిరుప్పావడ సేవ (అన్నకూటోత్సవం) విశిష్టతను భక్తులకు వివరించారు. పుర ప్రముఖులు, ఆలయ కమిటీ సభ్యులు, జీవితకాల సభ్యులు, దాతలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. చైర్మన్ గుబ్బా మహేష్, ప్రాజెక్ట్ చైర్మన్ గుంత సాంబమూర్తి, వైస్ చైర్మన్ తుమ్మనపల్లి జగదీశ్వర్, ఆలయ కమిటీ అధ్యక్షుడు ఇల్లెందుల సంతోష్, ప్రధాన కార్యదర్శి యలసాని శ్రీనివాస్, కోశాధికారి అల్లెళ్ల ప్రవీణ్ మాట్లాడుతూధనుర్మాసంలో ప్రతిరోజూ నారాయణ యాగం, తిరుప్పావై సేవలతో పాటు జనవరి 7న సంగీతగాన నివేదన, జనవరి 8న 108 దీపాలతో మంగళహారతులు, జనవరి 11న 108 గంగాలతో పాయసం నివేదన, జనవరి 12న మహా పూర్ణాహుతి, జనవరి 14న గోదా రంగనాథ స్వామి కల్యాణం మరియు వివాహం కానివారి కోసం వారణమాయిరం కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పవిత్ర కార్యక్రమాల్లో భక్తులు పాల్గొని స్వామివారి కృపాశీస్సులు పొందాలని ఆలయ నిర్వాహకులు కోరారు.

## సైబర్ మోసాలపై అప్రమత్తతతోనే రక్షణ : సిఐ సందీప్ కుమార్



నేరేడ్ మెట్, జనవరి 3:**(నేటి శుభోదయ):** నేరేడ్మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో సైబర్ నేరాలకు గురైన 37 మంది బాధితులకు రూ.7,36,000 మేర బీటెడ్ అమౌంట్ను కోర్టు ద్వారా ప్రొసెస్ చేసి రిఫండ్ ఆర్డర్ కాపీలను అందించినట్లు నేరేడ్మెట్ పోలీస్ స్టేషన్ సిఐ సందీప్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూసైబర్ నేరాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద కాల్స్, లింకులు, ఆన్లైన్ లావాదేవీల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనుకోని పరిస్థితుల్లో సైబర్ మోసానికి గురైతే వెంటనే గోల్డెన్ అవర్లో 1930 నెంబర్కు గానీ, [illegible] వెబ్సైట్ ద్వారా గానీ, లేదా సమీప పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే పోగొట్టుకున్న డబ్బు తిరిగి పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. సైబర్ నేరాల నివారణకు ప్రజల సహకారం అత్యంత అవసరమని ఆయన పేర్కొన్నారు. బాధితులకు రిఫండ్ చేయడంలో కీలకంగా పనిచేసిన సైబర్ స్టాఫ్ కానిస్టేబుల్ కాంతయ్య, ఉమెన్ పోలీస్ కానిస్టేబుల్ సుప్యారెడ్డిని సిఐ సందీప్ కుమార్ అభినందించారు.

## సైనిక్పురి ఎక్స్రోడ్ వద్ద కుషాయిగూడ నేరేడ్మెట్ పోలీసుల సంయుక్త వాహన తనిఖీలు



నేరేడ్ మెట్, జనవరి 3:**(నేటి శుభోదయ):** నగరంలో నేర నియంత్రణ, రోడ్డు భద్రత లక్ష్యంగా కుషాయిగూడ, నేరేడ్మెట్ పోలీస్ స్టేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో సైనిక్పురి ఎక్స్రోడ్ వద్ద శనివారం సాయంత్రం విస్తృత వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో రెండు స్టేషన్లకు చెందిన సుమారు 25 మంది పోలీసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసులు ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనాలను నిలిపి వాహనదారుల లైసెన్స్, రిజిస్ట్రేషన్, బీమా పత్రాలు తదితరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. తనిఖీల్లో సరైన పత్రాలు లేని 15 వాహనాలను గుర్తించి నిబంధనల ప్రకారం స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు మాట్లాడుతూ, వాహనదారులు తప్పనిసరిగా అన్ని చెల్లుబాటు అయ్యే పత్రాలు కలిగి ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజల భద్రతే లక్ష్యంగా ఇటువంటి సంయుక్త వాహన తనిఖీలు భవిష్యత్తులోనూ కొనసాగుతాయని తెలిపారు. ఈ వాహన తనిఖీలు కుషాయిగూడ పోలీస్ స్టేషన్, నేరేడ్మెట్ పోలీస్ స్టేషన్ల సంయుక్త సహకారంతో జరగడం గమనార్హం. ప్రజలు పోలీసులకు సహకరించి చట్టపాలనకు తోడ్పడాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## సంక్రాంతి వేళ అప్రమత్తతే భద్రత

### కాలనీల్లో మహిళలకు నేరేడ్మెట్ మహిళా పోలీసుల అవగాహన



నేరేడ్ మెట్, జనవరి 3:**(నేటి శుభోదయ):** రాబోయే సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామాలకు, ఊర్లకు వెళ్లే కుటుంబాలు దొంగతనాలకు గురికాకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని నేరేడ్మెట్ మహిళా పోలీస్ కానిస్టేబుళ్లు ప్రజలకు సూచించారు. నేరేడ్మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు కాలనీల్లో విస్తృత విధానంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ కానిస్టేబుళ్లు సైకిళ్లపై కాలనీలకు చేరుకొని, ముఖ్యంగా మహిళలను సమీకరించి కౌన్సెలింగ్ ఇచ్చారు. ఇళ్లకు తాళాలు వేసే విధానం, విలువైన వస్తువులు ఒంటరిగా ఉంచకూడదని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని వివరించారు. పండుగల సమయంలో ఖాళీ ఇళ్లే లక్ష్యంగా దొంగలు తిరుగుతుంటారని, అందువల్ల పొరుగువారితో సమన్వయం చేసుకోవాలని సూచించారు. అలాగే అపరిచిత ఫోన్లు, లింకులు, ఆన్లైన్ లావాదేవీల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే వెంటనే సమీప పోలీస్ స్టేషన్ను సంప్రదించాలని తెలిపారు. మహిళలు స్వయంగా జాగ్రత్తలు తీసుకుంటే నేరాలను చాలా వరకు అరికట్టవచ్చని పేర్కొన్నారు. సంక్రాంతి నేపథ్యంలో ప్రజల భద్రతే లక్ష్యంగా ఈ అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తామని నేరేడ్మెట్ పోలీసులు స్పష్టం చేశారు. ప్రజలు పోలీసులకు సహకరించి నేర రహిత సమాజ నిర్మాణానికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు.

# మంథనిలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

## మహిళా శక్తికీ మార్గదర్శి సావిత్రి బాయిపూలే

### సమానత్వం సామాజిక న్యాయం మన అందరి బాధ్యత

### ఆమె చిత్ర పటానికి ఘనంగా నివాళ్లు

### మంథని కాంగ్రెస్ నాయకులు



మంథని, జనవరి-03, నేటిశుభోదయ: మంథని పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆయిలి ప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన నాయకులు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆయిలి ప్రసాద్, ఎలక్ట్రిసిటీ బోర్డ్ మెంబర్ శశిభూషణ్ కాచే, మాజీ పాక్స్ చైర్మన్ కొత్త శ్రీనివాస్,ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం, బీసీ సెల్ మండల అధ్యక్షులు ఐలి శ్రీనివాస్, మాజీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కిసాన్ జి నాయకులు మాట్లాడుతూ....భారతదేశ సామాజిక చరిత్రలో మహిళా విద్యకు పునాది వేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే. 19వ శతాబ్దంలో స్త్రీలు చదువుకోవడం అపరాధంగా భావించిన కాలంలో, అణచివేతకు గురైన వర్గాలకు విద్య అనే ఆయుధాన్ని అందించిన తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా ఆమె చరిత్రలో నిలిచారు. జనవరి 3న ఆమె జయంతిని జరుపుకోవడం కేవలం ఒక మహనీయురాలిని స్మరించుకోవడం కాదు, సమానత్వం, సామాజిక న్యాయం పట్ల మన బాధ్యతను మరోసారి గుర్తు చేసుకోవడమే. నేటి సమకాలీన సమాజంలో, మహిళల అక్షరాస్యత రేటు పెరగడం, మహిళల రాజకీయాల్లో, క్రీడల్లో సాధిస్తున్న విజయాలను చూస్తుంటే, సావిత్రిబాయి ఆశయాలు ఇప్పటికీ ఎంత ముఖ్యమైనవో అర్థమవుతుంది. ఆమె జీవితం నేటి సమాజానికి స్ఫూర్తిదాయకం, ముఖ్యంగా మహిళల హక్కులు, విద్యావకాశాల పట్ల మన దృక్పథాన్ని మార్చే శక్తి కలిగి ఉంది. గతకాల అడ్డంకులను దాటి సమకాలీన సవాళ్లను ఎదుర్కొనే శక్తిని అందిస్తుంది. ఏఐసీసీ అధినేత్రి సోనియమ్మ ఆశీస్సులతో, రాహుల్ గాంధీ మార్గదర్శకత్వంలో తెలంగాణలోని పేద మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించేందుకు అన్నిరకాల సంక్షేమ,అభివృద్ధి పథకాలను తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఐటీ పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నేతృత్వంలో మహిళల అభ్యున్నతి కోసం, కోటిమంది మహిళలను కోటీశ్వరాలను చేయడమే లక్ష్యంగా, సంక్షేమం కోసం మేం అందరం చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం. ప్రజాప్రభుత్వం తీసుకుంటున్న కార్యక్రమాలన్నీ కూడా తెలంగాణలో విద్య, ఆర్థిక స్వావలంబనకు ఎంతగానో దోహదపడుతున్నాయి. బీసీ వర్గాలు, పేదల అభ్యున్నతే లక్ష్యంగా విద్య, రవాణా, సంక్షేమ రంగాల్లో విప్లవాత్మక మార్పులను తీసుకురావడమే మా ప్రభుత్వ లక్ష్యం అని నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## నేరేడ్మెట్ పాఠశాల విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ





నేరేడ్ మెట్, జనవరి 3:(నేటి శుభోదయ): నేరేడ్మెట్‌లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శ్రీ వాగ్దేవి సంస్థ భారతి ఆధ్యాత్మిక సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు శివశ్రీ నిర్మల అంబికానాధశర్మ-సంధ్య దంపతులు, నిర్మలకు చెందిన జొన్నల అంజయ్య, గంగమణి సౌజన్యంతో ఒకటవ తరగతి విద్యార్థులకు చలికాలం దృష్ట్యా దుప్పట్లు అందజేశారు. ఈ సందర్భంగా నిర్మల అంబికానాధశర్మ-సంధ్య దంపతులు మాట్లాడుతూ, వార్షిక పరీక్షల సమయంలో దాతల సహకారంతో విద్యార్థులందరికీ పెన్లు, రబ్బర్లు, స్కేల్స్, షార్పనర్లు, నోట్ పుస్తకాలు అందజేయడానికి ప్రయత్నం చేస్తామని తెలిపారు. ఈ విషయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయప్రదకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉమారాణి, పద్మశ్రీ, దీపికా పాల్గొనగా, సంస్థ సలహాదారు చిరిదే శ్రీకర్ సహకరించారు.

## చదువే మనిషిని చిరంజీవిగా నిలబెడుతుంది : బండి రాజు



నేరేడ్ మెట్, జనవరి 3:(నేటి శుభోదయ): మల్కాజ్‌గిరిలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపల్ డాక్టర్ బండి రాజు మాట్లాడుతూచదువు మనిషిని ఉన్నత స్థాయికి తీసుకెళ్లడమే కాక సమాజానికి తిరిగి ఇవ్వగలిగే శక్తిని ఇస్తుందన్నారు. మనకు స్వేచ్ఛను ప్రసాదించి, మరణానంతరం కూడా మనల్ని జీవింపజేసేది చదువేనని పేర్కొన్నారు. అటువంటి చదువుకు జీవితాన్ని అంకితం చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. ఆమె జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం మహిళా ఉపాధ్యాయులకు లభించిన గౌరవమని అన్నారు. ఈ సందర్భంగా కళాశాలలోని మహిళా అధ్యాపకులను సన్మానించారు. కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి విజయం కోసం డివిజన్ ల సమావేశం..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ ప్రతినిధి.. : రాబోయే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో మియాపూర్ డివిజన్లో పరిధిలోని నూతనంగా ఏర్పడ్డ డివిజన్లలో కాషాయపు జెండా ఎగరాలని డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో డివిజన్ స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది డివిజన్లోని శక్తి కేంద్ర ఇన్చార్జులు బూత్ అధ్యక్షులు , ముఖ్య కార్యకర్తల సమావేశం మియాపూర్ ఆర్.బి.ఆర్ కాంప్లెక్స్ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా అర్బన్ ఇన్చార్జి ఆలే భాస్కర్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వనంపల్లి శ్రీనివాస్ రెడ్డి శేర్లింగంపల్లి కంటెస్టెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి రవికుమార్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మైపాల్ రెడ్డి సీనియర్ నాయకులు పార్టీ సీనియర్ నాయకులు బల్దా అశోక్, రాచమళ్ళ నాగేశ్వర్ గౌడ్ జిల్లా సెక్రెటరీ మాణిక్ రావు, మనోహర్ , ఆకుల మహేష్, కుమారస్వామి విజేందర్ సింగ్ గుండె గణేష్ ముదిరాజ్, కిరణ్ కుమార్ రెడ్డి, రాజేష్ గౌడ్, చందు, శివారెడ్డి, రామకృష్ణారెడ్డి, రత్నకుమార్, ఆంజనేయులు నాగేశ్వరరావు, డి ప్రసాద్, ఎం సురేష్, శివరాజ్ బాబు, వినోద్, కే ప్రసాద్, వెంకట్, సిద్దు, ఠాగూర్, వెంకట్, రాము, శ్రీధర్, చోటూరాం, సోను, దేవిడ్, ప్రసన్న, కమల్ పాండే, సత్యనారాయణ అప్పారావు, కాసిం, రెడ్డమ్మ, లక్ష్మి, ముఖేష్, రవికాంత్, సుమన్, శీను, బజరంగ్దళ్ శ్రీధర్ రెడ్డి, అనిల్, దత్తు, రవీంద్ర నాయక్, అభి, అన్ని మోర్చా ల అధ్యక్షులు బీజేవైఎం ఆకుల మన్యం ఓ బి సి మోర్చా బాలు యాదవ్ ఎస్టి మోర్చా రవీందర్ నాయక్, ఎస్సి మోర్చ పత్తి బసవ శివ, మహిళా మోర్చా మాధురి మైనార్టీ మోర్చా రురాసింగ్ మరియు పార్టీ సీనియర్ మహిళా కార్యకర్తలు సీనియర్ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## సావిత్రిబాయి ఆశయాలు దేశానికే దిక్సూచి

- కార్పొరేటర్ మేకల సునీత



మల్కాజిగిరి, జనవరి 3:(నేటి శుభోదయ): భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా గౌతమ్‌నగర్ 141వ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూమహిళా విద్య, సమానత్వం కోసం సావిత్రిబాయి చూపిన మార్గాన్ని దేశ ప్రజలందరూ తూచ తప్పకుండా అనుసరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు మేకల రాము యాదవ్, జనరల్ సెక్రటరీ భైరు అనిల్, సిద్ధి రాములు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సావిత్రిబాయి ఆశయాలే సమాజానికి మార్గదర్శకమని వారు పేర్కొన్నారు.

## టీ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు శుభాకాంక్షలు



హైదరాబాద్, జనవరి 03: టీ పిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బి. మహేష్ కుమార్ గౌడ్, మంత్రి సీతక్క ను నూతన శనివారం అంబర్ పేట కు చెందిన కాంగ్రెస్ పార్టీ నేతలు మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా వారికి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు. పీసీసీ ప్రధాన కార్యదర్శి నాగభూషణం, కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోలుపునూరి కృష్ణ గౌడ్, శ్రీకాంత్ నేత, తదితరులు పాల్గొన్నారు.

## విశ్వభారతి డిగ్రీ కళాశాలలో ఎస్.ఎఫ్.ఐ, కె.వి.పి.ఎస్ ఆధ్వర్యం లో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

### మహిళా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

### ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అక్బర్



నేటి శుభోదయ వికారాబాద్ 03 డిసెంబర్ : ఎస్ ఎఫ్ ఐ ఆద్వర్యం లో వికారాబాద్ జిల్లా కేంద్రంలోని విశ్వ భారతి డిగ్రీ కళాశాలలో సావిత్రిబాయి పూలే గారి 195 వ జయంతి నీ సందర్భంగా మహనీయురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది తదనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అక్బర్ మాట్లాడుతూ."అక్షరమే ఆయుధంగా మహిళ ల విద్య కోసం ,సాధికారత సమాజ మార్పు కోసం పోరాడిన ధీశాలి, దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు , అణచివేతపై అక్షర విప్లవం సృష్టించిన స్ఫూర్తి ప్రదాత సావిత్రిబాయి పూలే అని . ఆడపిల్లలను తల్లిదండ్రులు జన్మనిస్తే -సావిత్రిబాయి పూలే గారు వారి జీవితాలలో వెలుగునిచ్చింది. కులాన్ని, అంటరానితనాన్ని, పేదరికాన్ని దూరం చేసే ఒకే ఒక్క శక్తి, ఆయుధం "చదువు" మాత్రమే అని సావిత్రిబాయి పూలే నిరూపించారు . అగ్రకులం లో పుట్టిన ఆడపిల్లకైనా- అంటరానితనంలో పుట్టిన పేద ఆడబిడ్డకైనా ఒకే రకమైన చదవు అందించాలని "మనువాదాన్ని తలదన్ని" మహిళల చదువుల కోసం, హక్కుల కోసం పోరాడిన మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే గారు. ఆడపిల్లను ఇంటి నాలుగోడల మధ్య నుంచి బయటికి రప్పించి ప్రపంచానికి వారి యొక్క శక్తిని, జ్ఞానాన్ని పరిచయం చేయించిన గొప్ప మహిళా సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మరియు అధ్యాపకులు ఎస్.ఎఫ్.ఐ నాయకులు సాయి ,సుదర్శన్ , కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు రాయల్ నవీన్, తదితర విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు..

## చిన్న ఓదాల గ్రామంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు పాలాభిషేకం

### సర్పంచ్ నాగుల శారద-రాజయ్య



మంథని, జనవరి -03, నేటిశుభోదయ: మంథని మండలంలోని చిన్న ఓదాల గ్రామంలో సర్పంచ్ నాగుల శారద రాజయ్య అధ్వర్యంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు పాలాభిషేకం చేశారు. గ్రామంలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం కు దూప దీప నైవేద్యం పథకం మంజూరు చేసినందుకు మంత్రి కి కృతజ్ఞతలు తెలియజేస్తూ శనివారం గ్రామపంచాయతీ ఆఫీస్ ముందు శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ నందు పిజిటి పోస్టుకు అప్లై చేసుకోండి




యాడికి జనవరి 03 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక:: మండల కేంద్రంలోని రాయలచెరువు నుంచి వేములపాడు హైవే ని ఆనుకుని ఉన్న ఆదర్శ పాఠశాల - కళాశాల నందు పీజీటీ పోస్టు ఖాళీగా ఉందని ప్రిన్సిపల్ ఎన్ ఉష తెలిపారు. గెస్ట్ ఫ్యాకల్టీగా నియమించుకోవడానికి గవర్నమెంట్ ద్వారా అనుమతి లభించిందని కావున ఎంఎస్సీ బీఈడీ చేసిన అభ్యర్థులు అర్హులని తెలిపారు.ఆసక్తి గల అభ్యర్థులు జనవరి 5వ తేదీ లోపు కళాశాల నందు దరఖాస్తు చేసుకొని ఇంటర్వ్యూ కు హాజరు కావలసి ఉంటుందని తెలిపారు. ఎంపికైన అభ్యర్థికి నెలకు 12 వేల రూపాయలు జీతం ఉంటుందని , ఈ విద్యా సంవత్సరం ముగిసే వరకు మాత్రమే పోస్టులో కొనసాగుతారని, మళ్లీ విద్యా సంవత్సరంలో అవసరమైతే ఉద్యోగంలోకి తీసుకుంటారని ఆదర్శ కళాశాల ప్రిన్సిపల్ ఎన్ ఉష తెలిపారు...

## కొవ్వూరి భార్గవిని అభినందించిన పవన్ కళ్యాణ్



ఏన్కూర్, నేటి శుభోదయం:: మండల పరిధిలోని టి ఎల్ పేట గ్రామపంచాయతీలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో నాలుగవ వార్డు సభ్యురాలుగా గెలుపొందిన కొవ్వూరి భార్గవి గెలుపొందారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆమెను శాలువాతో సత్కరించి అభినందించారు. టి ఎల్ పేటలో కూటమి తరుపున జనసేన పార్టీ నుండి భార్గవి పోటీ చేశారు. శనివారం పవన్ కళ్యాణ్ కొండగట్టు ఆంజనేయస్వామి దేవాలయానికి విచ్చేసి అక్కడ ప్రత్యేక పూజలు చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో జనసేన పార్టీ నుంచి గెలుపొందిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా ఆహ్వానించి అక్కడ అభినందించారు. దీనిలో భాగంగా కొవ్వూరి భార్గవిని కూడా పవన్ కళ్యాణ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరి మహేష్, పాశం భరత్, గుగులోతు తరుణ్, మిర్యాల రామయ్య పాల్గొన్నారు.



## భైరవ కొండపై వెలసిన మాస శివరాత్రి సందర్భంగా శివపార్వతులకు ఘనంగా పూజలు



యాడికి జనవరి 03 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక:: మండల కేంద్రంలోని భైరవకొండ పై వెలసిన విజయాంబికా పార్వతీదేవి అమ్మవారికి శనివారం పుష్యమాసం పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం అమ్మవారికి పంచామృత అభిషేకం పూలమాలలు వేసి అర్చనలు చేసి హారతులతో విశేష అలంకరణ చేశారు. శివలింగానికి కూడా పంచామృతాలతో అభిషేక అర్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామి వారు అమ్మవార్లకు పండ్లు పుష్పాలు టెంకాయలు సమర్పించారు. పూజా కార్యక్రమాలలో పాల్గొన్న భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు తీర్థప్రసాదాలు అందజేశారు..



## రంగారెడ్డి జిల్లా సోషల్ వెల్ఫేర్ డైరెక్టర్,-జె.రామారావు

### రంగారెడ్డి జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఏడి జొన్నాల పద్మావతి



### నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బేగరి రాజు

చేవేళ్ల నేటి శుభోదయ జనవరి 03 ప్రతినిధి: రంగారెడ్డి జిల్లా సోషల్ వెల్ఫేర్ డైరెక్టర్ జె రామారావు, రంగారెడ్డి జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఏడి జొన్నల పద్మావతి, గార్లలను రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం నాడు మర్యాదపూర్వకంగా కలిసి శాలులతో సన్మానం చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ అలమనేటి గోపాల్, కొత్తపల్లి విక్రమ్ రెడ్డి, కమ్మరి యాదగిరి ఛారి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



## సావిత్రిబాయి పూలే విగ్రహంకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన ఆదే ప్రవీణ్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 03 నేటి శుభోదయ: శనివారం నిజామాబాద్ నగరంలోనీ వినాయక్ నగర్ లో మన మహనీయురాలు సావిత్రిబాయి పూలే 195వ జయంతి సందర్భంగా వారి విగ్రహంకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మన బడుగు బలహీన వర్గాలైన అమ్మాయిలు,స్త్రీలకు విద్య నేర్పించడం కోసం కష్టపడి ఒడిదోడుకులను తట్టుకొని నిలబడిన తీరును యాది చేసుకోవడం జరిగింది,వారి ఆశయాల సాధన కోసం నిరంతరం పాటు పడతామని ఈ సందర్భంగా తెలంగాణ బీసీ మహాసభ నిజామాబాద్ జిల్లా కన్వీనర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆదే ప్రవీణ్ కుమార్ తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు రాజ నరేందర్ గౌడ్,గంగస్థాన్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు బెల్లీడిగే సత్యనారాయణ,ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయ్ దారం భూమన్న,పెద్ద ఎత్తున బీసీ సంఘాల ప్రతినిధులు పాల్గొనడం జరిగింది...

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

## అభాగ్యులను ఆదుకొని మానవత్వం చాటండి

### తిరివీధి లక్ష్మీరామారావు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్,యువ న్యాయవాది తిరివీధి కృష్ణ



ఆసరా లేని అభాగ్యులను ఆదుకుని మానవత్వం చాటాలని తిరివీధి లక్ష్మీరామారావు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్,యువ న్యాయవాది తిరివీధి కృష్ణ పిలుపునిచ్చారు. నూజివీడు పట్టణంలోని మహాత్మా గాంధీ మున్సిపల్ పార్కు వద్ద గత కొంతకాలంగా యాచన చేస్తున్న కొత్తూరు తండాకు చెందిన వెంకాయమ్మకు శనివారం బియ్యం, కూరగాయలు, నిత్యవసర సరుకులు, పండ్లు వితరణగా అందించారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ సమాజంలో ఎంతోమంది ఏ విధమైన ఆసరా లేక యాచన వృత్తి చేపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తూరు తండాకు చెందిన వెంకాయమ్మ కుటుంబ యజమాని మంచాన పడటంతో, ఆదాయ వనరులు లేక ఇల్లు గడిచే మార్గం కానరాక పోవడంతో యాచన వృత్తి చేపట్టినట్లు చెప్పారు. ఆ మాతృమూర్తి ని చూసి చెలించడంతో తన వంతు సాయం అందించినట్లు వివరించారు. ఎవరికివారు వారి సమీపంలో, అవకాశం ఉన్నంతవరకు ఇతరులకు సాయం చేస్తూ మానవత్వాన్ని, ఏరా భావాన్ని చాటాలని కోరారు.

## వైరా మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు

### శంకుస్థాపనకు విచ్చేయుచున్న వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ పర్యటన విజయవంతం చేయండి..- కట్ల సంతోష్.



వైరా మున్సిపాలిటీ పరిధిలో రేపు 20 వార్డుల నందు అభివృద్ధి కార్యక్రమాలకు విచ్చేయుచున్న శాసనసభ్యులు రాందాస్ నాయక్ పర్యటన విజయవంతం చేయాలని రాష్ట్ర యువజన కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి కట్ల సంతోషక ప్రకటనలో తెలియజేశారు. దాదాపు మున్సిపాలిటీ పరిధిలో 25 కోట్లతో వైరా అభివృద్ధి ప్రదాత మాలోతు రామదాసు నాయక్ రాష్ట్ర ప్రభుత్వం నుండి నిధులను మంజూరు చేయించారని గతంలో ఎన్నడూ జరగని విధంగా వైరా మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో నిధులను మంజూరు చేయించడంలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ గారు విశేష కృషి చేశారని ఆయన పేర్కొన్నారు కావున రేపు చేపట్టబోయే పర్యటనలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు నాయకులు వైరా మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని 20 వార్డుల నందు శంకుస్థాపన కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన తెలియజేశారు

## అభాగ్యులను ఆదుకొని మానవత్వం చాటండి

### తిరివీధి లక్ష్మీరామారావు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్, యువ న్యాయవాది తిరివీధి కృష్ణ



ఆసరా లేని అభాగ్యులను ఆదుకుని మానవత్వం చాటాలని తిరివీధి లక్ష్మీరామారావు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్,యువ న్యాయవాది తిరివీధి కృష్ణ పిలుపునిచ్చారు. నూజివీడు పట్టణంలోని మహాత్మా గాంధీ మున్సిపల్ పార్కు వద్ద గత కొంతకాలంగా యాచన చేస్తున్న కొత్తూరు తండాకు చెందిన వెంకాయమ్మకు శనివారం బియ్యం, కూరగాయలు, నిత్యవసర సరుకులు, పండ్లు వితరణగా అందించారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ సమాజంలో ఎంతోమంది ఏ విధమైన ఆసరా లేక యాచన వృత్తి చేపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తూరు తండాకు చెందిన వెంకాయమ్మ కుటుంబ యజమాని మంచాన పడటంతో, ఆదాయ వనరులు లేక ఇల్లు గడిచే మార్గం కానరాక పోవడంతో యాచన వృత్తి చేపట్టినట్లు చెప్పారు. ఆ మాతృమూర్తి ని చూసి చెలించడంతో తన వంతు సాయం అందించినట్లు వివరించారు. ఎవరికివారు వారి సమీపంలో, అవకాశం ఉన్నంతవరకు ఇతరులకు సాయం చేస్తూ మానవత్వాన్ని, ఏరా భావాన్ని చాటాలని కోరారు.

## అయ్యావాండ్లపల్లిలో ముమ్మరంగా ఉపాధి సామాజిక తనిఖీలు



పులిచెర్ల, జనవరి 3,(నేటి శుభోదయ) : చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం అయ్యామండ్లపల్లి పంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పథకం పనులను సామాజిక తనిఖీ డి ఆర్ పి శ్రీనివాసులు తనిఖీ చేస్తున్నారు. పంచాయతీ పరిధిలో 2024 ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి 2025 మార్చి 31 తేది వరకు జరిగిన పనులను క్షేత్రస్థాయిలో డిఆర్పి శ్రీనివాసులు తనిఖీలు చేపట్టి నివేదిక రూపొందిస్తున్నారు.

## సమాచార హక్కు చట్టం క్యాలెండర్ ఆవిష్కరించిన

### ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పంచరెడ్డి శ్రీకాంత్




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 03 నేటి శుభోదయ: నిజామాబాద్ ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ ఆధ్వర్యంలో క్యాలెండర్ ని ఆవిష్కరించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పంచారెడ్డి శ్రీకాంత్.ముందుగా ఇటీవల నూతనంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా ఎన్నికైన పంచారెడ్డి శ్రీకాంత్ కు షాలువా కప్పి సన్మానించిన తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్,మాజీ ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి ఏం ఏ సలీం.అయన మాట్లాడుతూ....నిజామాబాద్ జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో సమాచార హక్కు చట్టం 2005 బోర్డులు ఏర్పాటు చేసి అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో సమాచార హక్కు చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని తెలిపారు.సమాచార హక్కు చట్టం 2005 అనేది పేద ప్రజలకు ఒక వజ్రాయుధం లాంటిది అన్నారు.ఈ సందర్భంగా నిజామాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పంచరెడ్డి శ్రీకాంత్,కార్యదర్శి వాగ్మారే సుభాష్,కోశాధికారి రాజ్ కుమార్ లను సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ సభ్యులు అందరినీ ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు కాంతపు గంగాధర్,జిల్లా సలహాదారులు మొహమ్మద్,జిల్లా కార్యదర్శి వాసం శ్రీధర్,జగిత్యాల కార్యదర్శి సామల గంగాధర్,తెలంగాణ రాష్ట్ర మహిళా కార్యదర్శి,మాజీ ఏజీపీ ఎన్.లతా రెడ్డి,నిజామాబాద్ జిల్లా ప్రతినిధులు సునీతా రావు,రషీదా శ్యామల,మహమ్మద్ జానీ భాయ్,జానీ వై.శ్రీనివాస్,మెట్పల్లి ప్రతినిధులు లక్ష్మీనారాయణ భరత్ ప్రభుదాస్ ముసవీర్ ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల కళ్ళల్లో ఆనందం చూడటమే సీఎం ఆశయం



పులిచెర్ల, జనవరి 3,(నేటి శుభోదయ) :గ్రామాలలో భూ సమస్యలు పరిష్కరించి రైతుల కళ్ళల్లో ఆనందం చూడటమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. ఆశయమని టిడిపి నాయకులు గోపి నాయుడు. అన్నారు. చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం ఎల్లంకివారిపల్లి లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజముద్ర పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమాన్ని శనివారం కలెక్టర్ సుమిత్ కుమార్, తహసిల్దార్ జై సింహ ఆదేశాలతో వీఆర్వో ఎర్రయ్య, సమక్షంలో రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మునికృష్ణమనాయుడు. వీఆర్వో అజయ్ టిడిపి నాయకులు పరంధామనాయుడు, గురునాథం నాయుడు, పార్ధసారథి నాయుడు, దేవా, శంకర,సురేంద్ర, మధు నాయుడు, బాబు రైతులు పాల్గొన్నారు.

## మంథని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

### సావిత్రిబాయి పూలే 195వ జయంతి





మంథని, జనవరి-03, నేటిశుభోదయ: నాటి సమాజంలో బహుజనులకు చదువు నేర్పేందుకు బ్రాహ్మణ ఉపాధ్యాయులు నిరాకరించటం వలన, వివక్ష ప్రదర్శించటం వలన బహుజనులకు విద్య నేర్పేందుకు మహాత్మా జ్యోతిరావు పూలే తన సహచరిణి సావిత్రి బాయి పూలేకు స్వయంగా ఉపాధ్యాయ శిక్షణను ఇచ్చారు. ఆమె విద్యా బోధనలో మెళకువలను, నైపుణ్యాలను భర్త వద్ద నేర్చుకుని, బోధనలో అనుభవాన్ని సంపాదించింది. వివక్ష, అంటరానితనం, మూఢాచారాలను అంతమొందించేందుకు బహుజన మహిళలను విద్యావంతులను చేయాలనే ఆశయంతో 1868, మే 15వ తేదీన పూణేలోని బుధవారపుపేటలో 9 మంది బాలికలతో ప్రత్యేక పాఠశాలను పూలే దంపతులు ప్రారంభించారు. ఈ పాఠశాలలో విద్యాబోధనకు ఉపాధ్యాయురాలుగా సావిత్రిబాయి పూలేను ఆయన నియమించారు.

### ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు

చదువు నేర్చిన పదము అన్నింటా ముందు నడుచు అనే వివాదాలతో బహుజన బాలలకు విద్యపట్ల ఆసక్తిని, ఆవశ్యకతను నూరిపోసింది పూలే, అనతి కాలంలోనే 30 మంది బడిఈడు పిల్లలను చేర్పించారు. 'స్త్రీలు వంటింటికుందేళ్ళు కాదని దాటి చెప్పి, 1851-52 విద్యా సంవత్సరంలో పూణే సరిసర ప్రాంతాలలో 18 ప్రాథమిక పాఠశాలలను స్థాపించి, వందలాది బహుజన బాలలను అక్షరాస్యులను చేసిన విద్యా ప్రదాత పూలే. నాటి సమాజంలో బ్రాహ్మణాధిపత్య పురోహితులు చేసి వడ్డీ వ్యాపారాలకు వ్యతిరేకంగా బహుజనులను చైతన్య వంతులను చేసిన సంఘ సంస్కర్త పూలే. ఆమె పాఠశాలకు వెళ్ళే సమయంలో 'మను' వాదులు బురద, పేడ నీళ్ళతో దాడి చేస్తే, తిరిగి ఇంటికి రాకుండా అక్షరాస్యత ఫలాలు బలహీన వర్గాల బాలబాలికలకు అందించాలనే లక్ష్యంతో ఒక జత దుస్తులను అదనంగా పాఠశాలకు తీసుకెళ్ళి అక్కడే దుస్తులు మార్చుకుని అకుంఠిత దీక్షతో విద్యాబోధన చేసింది. సావిత్రిబాయి పూలే పాఠశాల సమీపంలో హిందూ మతోన్మాదులు పూలేను దూషిస్తూ, అవమానిస్తూ ఆటంకాలు కలిగించేవారు. పూలే ఏ మాత్రం అధైర్య పడకుండా ఆత్మస్థైర్యంతో బహుజన బాలబాలికల్లో అక్షరాస్యత, నైతిక విలువలు పెంపొందించారన్నారు సావిత్రి బాయి పూలే సామాజిక రుగ్మతలకు వ్యతిరేకంగా బహుజనులను చైతన్యులను చేసేందుకు 'కావ్యపూలే' అనే కవితను, 'భావన కృషి' కావ్య సంగ్రహ గ్రంథాన్ని, 1850లో 'విద్య' శీర్షికలను రచించారు. తన రచనల ద్వారా అజ్ఞానం, మూఢనమ్మకాలు, దురాచారాలపై బహుజనులను జాగృతం చేసారు. పూల్, 1873లో 'సత్యశోధక సమాజాన్ని' స్థాపించి దాని ద్వారా బాల్య వివాహాలు, సతీసహగమనం, భ్రూణ హత్యలు, వ్యభిచార వృత్తి వంటి అమానవీయ సంఘటనలను వ్యతిరేకిస్తూ మహిళలను సమీకరించి పోరాటాన్ని నిర్వహించారు పూలే. వివాహాలు సమాజంలోని అసమానత, కుల వివక, సాంఘిక బహిష్కరణల నివారణకు కులాంతర, మతాంతర జరిపిననాడే కుల నిర్మూలన జరిగి, సమ సమాజం ఏర్పడుతుందని ఉద్భోదించిన బహుజన మహిళ రాశా దార్శనికురాలు సావిత్రి బాయి పూలే, సమాజంలోని బలహీన వర్గాల మహిళలకు సామాజిక న్యాయ పోరాటాలు నే నేర్పి వారిని బానిసత్వం, పెట్టి చాకిరీ నుంచి విముక్తి చేసేందుకు అవిరళ కృషి చేసిన ఆదర్శ మహిళ సావిత్రిబాయిపూలే. వైద్య విద్య విద్య నేర్పించి సమాజంలోని కుల, మత, వర్ణ వివక్షలకు వ్యతిరేకంగా మానవహక్కుల ఉద్యమాలు నడిపిన సంఘ శ్రేయోబిలాషి బహుజనులను బానిసత్వం నుంచి విముక్తి చేసేందుకు సమావేశాలు నిర్వహించి 'జ్ఞాన బోద' చేసిన బహుజనుల శ్రీయోబిలాషి పూలే, మనువాదుల దుష్టచర్యలకు అణుమాత్రమైనా భయపడక నిత్యం పూలేకు చేదోడు వాదోడుగా ఉంటూ ఆయనకు మనోదైర్యాన్ని నూరిపోసిన ఆదర్శ సతీమణి సావిత్రి బాయి పూలే, సామాజిక వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చేందుకు సావిత్రిబాయి చేస్తున్న ఉద్యమాలను స్ఫూర్తిగా తీసుకుని యశ్వంత్, సుగుణాబాయి, పాతిమాలను ఉద్యమాలవైపు స్వతంత్రంగా నడిపించి సమాజంలో. 'స్త్రీలు అబలలు కాదు సబలలు' అని ఆనాడే ఎలుగెత్తి చాటి వారికి పురుషులతో పాటు సమానహక్కులు, హోదా, గౌరవం కోసం జీవితాంతం పోరాడిన ఉద్యమకారిణి సావిత్రి బాయి పూలే. 18వ శతాబ్దంలో 'స్త్రీ విముక్తి' ఉద్యమాల ద్వారా వితంతు వివాహాలను జరిపించిన ఆదర్శ మహిళ పూలే. 14 సంవత్సరాలలోపు బడి ఈడు పిల్లలను గుర్తించి వారికి చదవటం, రాయటం, చేయటం వంటి కృత్యాలను నేర్పి వారిలో జ్ఞాన జ్యోతులను వెలిగించిన గొప్ప సంఘ సేవకురాలు పూలే, స్త్రీలకు 'మహిళా మండళ్ళను' స్థాపించి, భర్త చని పోయిన మహిళలను ఓదార్చేందుకు ఆశ్రయం కల్పించిన మహిళా పక్షపాతి పూలే, పేద గర్భిణీ స్త్రీలకు సహాయపడేందుకు ప్రసూతి వైద్యశాలల'ను ఏర్పాటుచేసి, స్వయంగా మంత్రసాని చర్యలు చేశారు సావిత్రి బాయి పూలే, 'సామాజిక పరివర్తన' కోసం మురికి కూపం లాంటి నాటి సమాజాన్ని సంస్కరించి, పట్టుదలతో, నిబద్ధతతో 'సామాజిక విప్లవోద్యమాలను' నిర్వహించి, బహుజనుల్లో చైతన్య జ్వాలను రగిల్చిన ఆదర్శ మహిళ పూలే, పూణేలో కరువు విలయతాండవం చేసినప్పుడు పునరావాస, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టి ఉచిత వసతి, ఉపాధి అవకాశాలను కల్పించిన మానవతావాది పూలే, 1887లో పూణెలో ప్లేగు వ్యాధి సోకినప్పుడు వారికి సకల పరిచర్యలను చేసిన దేవతామూర్తి. పూలే సేవలను, సంఘ సంస్కరణోద్యమాలను జీర్ణించుకోలేని హిందూ ఛాందసవాదులు ఆమెను సాంఘిక బహిష్కరణకు గురిచేశారు. 'ప్లేగు వ్యాధి' గ్రస్తులకు సేవచేస్తూ, ప్లేగు వ్యాధి సోకి 1897, మార్చి 10వ తేదీన పూలే కన్నుమూశారు. నేటి మహిళలు సావిత్రి బాయి పూలేను ఆదర్శంగా తీసుకుని, సమాజంలో వివక్ష, అసమానతలు, పురుషాధిక్యతకు వ్యతిరేకంగా పోరాడి 'మహిళ సాధికారతను సాదించడమే సావిత్రి బాయికి నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్, ఆర్ల సందీప్, విద్యార్థి నాయకులు బెజ్జంకి దిగంబర్, బూడిద తిరుపతి, నాయకులుబూడిద గట్టయ్య, జింక రవి, గొర్రంకల సురేష్, పంతకాని శ్రీనివాస్,కేవీపీస్ నాయకులు మంథని లింగయ్య సామాజికవేత్త విరిగురాల ప్రసాద్, వేల్పుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైరా పట్టణంలో సీసీ రోడ్లు డ్రైనేజీలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ శంకుస్థాపన

### వైరా పురపాలక సంఘం నగర అభివృద్ధి పథకం భూమి పూజ శంకుస్థాపన కార్యక్రమాలు శంకుస్థాపన చేయనున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్



వైరా పురపాలక సంఘ పరిధిలో నగర అభివృద్ధిపథకంలో భాగంగా మంజూరైన వివిధ అభివృద్ధిపనులకు సంబంధించి, పట్టణం లోని వివిధ వార్డులలో సీసీ రోడ్లు, డ్రైన్లు, కల్వర్టులు, మేజర్ డ్రైన్, మినీ ఫౌంటెన్, మార్కెట్ షెడ్ తదితర పనులకు భూమి పూజ మరియుశంకుస్థాపనకార్యక్రమాలునిర్వహించబడనున్నాయి.అభివృద్ధి కార్యక్రమాలలో మాలోత్ రాందాస్ నాయక్ వైరా నియోజకవర్గ శాసనసభ్యులు ఆదివారం పాల్గొని కార్యక్రమాలను ప్రారంభించనున్నారు.

### వార్డు వారీగా అభివృద్ధి పనుల వివరాలు

వార్డు నెంబర్ - 4చెరువు కట్ట ఆంజనేయ స్వామి దేవస్థానం నుండి సబ్ స్టేషన్ వరకు రూ.1 కోటి అంచనాతో సీసీ రోడ్డు మరియు కల్వర్టు నిర్మాణానికి భూమి పూజ ఉ.10.00 గబ్బొర్రా సర్వేశ్వరరావు ఇంటి వద్దవార్డులోని వివిధ ప్రాంతాలలో రూ.10 లక్షల అంచనాతో సీసీ రోడ్లు మరియు డ్రైన్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం ఉ.10.40 గం వైరా రింగ్ రోడ్డు జంక్షన్ వద్దరూ.50 లక్షల అంచనాతో మినీ ఫౌంటెన్ నిర్మాణానికి భూమి పూజ ఉ.10.50 గంవార్డు నెంబర్ - 5 - 6ఉ.11.20 గం వైరా-జగ్గయ్యపేట ఆర్ - బి రోడ్డు పాత కూరగాయల మార్కెట్ వద్ద నుండి వాసవికళ్యాణ మండపం రోడ్డు వరకు రూ.85 లక్షల అంచనాతో సీసీ రోడ్డు మరియు డ్రైన్ నిర్మాణ పాత కూరగాయల మార్కెట్ ప్రాంతంలో రూ.45లక్షలఅంచనాతోకూరగాయల మార్కెట్ షెడ్ నిర్మాణానికి శంకుస్థాపన ఉ.11.30 గంవార్డు నెంబర్ - 9చావా శివ మరియు పైడిపల్లి సత్యనారాయణ ఇంటి వద్ద వార్డులోని వివిధ ప్రాంతాలలో రూ.25 లక్షల అంచనాతో సీసీ రోడ్లు మరియు డ్రైన్ల నిర్మాణానికి భూమి పూజ ఉ.11.40 గంవార్డు నెంబర్ - 11గొల్లమందల లాజరు ఇంటి వద్దవార్డులోని వివిధ ప్రాంతాలలో రూ.10 లక్షల అంచనాతో సీసీ రోడ్లు మరియు డ్రైన్ల నిర్మాణానికి భూమి పూజ మ.12.20 గంవార్డు నెంబర్ 7 సరిపూడి కోటేశ్వరరావు ఇంటి వద్దవార్డులోని వివిధ ప్రాంతాలలో రూ.10 లక్షల అంచనాతో సీసీ రోడ్లు మరియు డ్రైన్ల నిర్మాణానికి భూమి పూజ మ.12.50 గంవార్డు నెంబర్ 8నల్లగట్ల తిరుపయ్య ఇంటి వద్ద వార్డులోని వివిధ ప్రాంతాలలో రూ.10 లక్షల అంచనాతో సీసీ రోడ్లు మరియు డ్రైన్ల నిర్మాణానికి భూమి పూజ మ.01.10 గంవార్డు నెంబర్ 10వార్డులోని వివిధ ప్రాంతాలలో రూ.10 లక్షల అంచనాతో సీసీ రోడ్లు మరియు డ్రైన్ల నిర్మాణానికిభూమిపూజమ.01.40గంవార్డు నెంబర్ 5 పాత బస్టాండ్ రామాలయమ వద్దవార్డులోని వివిధ ప్రాంతాలలో రూ.20 లక్షల అంచనాతో సీసీ రోడ్లు మరియు డ్రైన్ల నిర్మాణానికి భూమి పూజ మ.02.00 గంవార్డు నెంబర్ 3 నూతి సత్యనారాయణ ఇంటి వద్దవార్డులోని వివిధ ప్రాంతాలలో రూ.10 లక్షల అంచనాతో సీసీ రోడ్లు మరియు డ్రైన్ల నిర్మాణానికి భూమి పూజ మ.02.20 గంభోజనం మ.02.20 గం నుండి మ.02.40 గం వార్డు నెంబర్12ఖమ్మం-వైరా రోడ్, జాలాది వాటర్ సర్వీసింగ్ సెంటర్ నుండి కె.వి.సి.ఎం కాలేజీ మీదుగా వైరా-జగ్గయ్యపేట రోడ్ కమ్మవారి కళ్యాణ మండపం వరకురూ.6 కోట్ల అంచనాతో మేజర్ డ్రైన్ మరియు సీసీరోడ్డునిర్మాణఇదేప్రాంతంలోప్రజలతో పబ్లిక్ మీటింగ్ మరియు భోజన విరామంఅనంతరం, మెటికల అనసూర్య, నంబూరి రామారావు మరియు రేచర్ల స్వామిల ఇంటి వద్ద వార్డులోని వివిధ ప్రాంతాలలో రూ.30 లక్షల అంచనాతో సీసీ రోడ్లు మరియు డ్రైన్ల నిర్మాణానికి భూమి పూజవార్డు నెంబర్ 13రామిని శ్రీనివాసరావు ఇంటి వద్ద వార్డులోని వివిధ ప్రాంతాలలో రూ.10 లక్షల అంచనాతో సీసీ రోడ్లు మరియు డ్రైన్ల నిర్మాణానికి భూమి పూజ సా.04.10 గంవార్డు నెంబర్ 2 బత్తుల శ్రీనుఇంటివద్దవార్డులోని వివిధ ప్రాంతాలలో రూ.50 లక్షల అంచనాతో సీసీ రోడ్లు మరియు డ్రైన్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం సా.04.30 గంవార్డు నెంబర్ 1కూరపాటి కోటమ్మ ఇంటి వద్ద వార్డులోని వివిధ ప్రాంతాలలో రూ.10 లక్షల అంచనాతో సీసీ రోడ్లు మరియు డ్రైన్ల నిర్మాణానికి భూమి పూజ సా.04.50 గంవార్డు నెంబర్ 14పాదిల హరినాథ్ ఇంటి వద్ద, మోదుగు నాగేశ్వరరావు ఇంటి వద్దవార్డులోని వివిధ ప్రాంతాలలో రూ.10 లక్షల అంచనాతో సీసీ రోడ్లు మరియు డ్రైన్ల నిర్మాణానికి భూమి పూజ సా.05.10 గంవార్డు నెంబర్ 20సూతకాని దేవ సహాయం ఇంటి వద్దవార్డులోని వివిధ ప్రాంతాలలో రూ.10 లక్షల అంచనాతో సీసీ రోడ్లు మరియు డ్రైన్ల నిర్మాణానికి భూమి పూజ సా.05.30 గంవార్డు నెంబర్ 15షేక్ బికేన్ సాహెబ్ ఇంటి వద్ద మరియు పేద పాఠశాల రోడ్డు వద్దవార్డులోని వివిధ ప్రాంతాలలో రూ.25 లక్షల అంచనాతో సీసీ రోడ్లు మరియు డ్రైన్ల నిర్మాణానికి భూమి పూజ సా.06.00 గంవార్డు నెంబర్ 16మిట్టపల్లి అంజయ్య ఇంటి వద్ద వార్డులోని వివిధ ప్రాంతాలలో రూ.10.50 లక్షల అంచనాతో సీసీ రోడ్లు మరియు డ్రైన్ల నిర్మాణానికి భూమి పూజ సా.06.20 గంవార్డు నెంబర్ %-% 17దాసరిరామచంద్రయ్య ఇంటి వద్ద వార్డులోని వివిధ ప్రాంతాలలో రూ.14.50 లక్షల అంచనాతో సీసీ రోడ్లు మరియు డ్రైన్ల నిర్మాణానికి భూమి పూజ సా.06.40 గంవార్డు నెంబర్ - 18షేక్ నాగులు ఇంటి వద్ద వార్డులోని వివిధ ప్రాంతాలలో రూ.11 లక్షల అంచనాతో సీసీ రోడ్లు మరియు డ్రైన్ల నిర్మాణానికి భూమి పూజ సా.07.00 గంవార్డు నెంబర్ - 19షేక్ సత్తార్ ఇంటి వద్దవార్డులోని వివిధ ప్రాంతాలలో రూ.10 లక్షల అంచనాతో సీసీ రోడ్లు మరియు డ్రైన్ల నిర్మాణానికి భూమిపూజసా.07.30గంముగింపుఈఅభివృద్ధికార్యక్రమాలు వైరా పట్టణ సమగ్ర అభివృద్ధికిదోహదపడనున్న నేపథ్యంలోప్రజలు, ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అధికారులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కాంగ్రెస్ శ్రేణులు తెలియజేశారు

## ప్రవేటు అక్రమ కొనుగోళ్లు.. మార్కెట్ల ఆదాయానికి గండి



మంచిర్యాల జనవరి 3, నేటి శుభోదయ స్టేట్ బ్యూరో: మార్కెట్ యార్డుల ద్వారా పంట ఉత్పత్తుల అమ్మకాలు జరగాలి.. కానీ, జిల్లాలోని అనేక ప్రాంతాల్లో వ్యాపారులు నేరుగా కొనుగోలు చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారు. మార్కెట్లకు సెస్ రావడం లేదు సరిహద్దు చెక్పోస్టులు నామమాత్రంగానే పనిచేస్తున్నాయి. క్రయవిక్రయాలను పరిశీలించాల్సిన సూపర్వైజర్లు మార్కెట్లకే పరిమితం అవుతున్నారు.. ఉమ్మడి జిల్లా మొత్తంలో 18 మార్కెట్లు, 22 మార్కెట్ తనిఖీ కేంద్రాలు ఉన్నాయి. పంట ఉత్పత్తులు కొనుగోలు చేయాలంటే మార్కెట్ నుంచి లైసెన్సు తీసుకోవాలి. కొనుగోళ్ల విలువ మొత్తంలో వందకు ఒక శాతం సెస్ రూపేణా చెల్లించాలి. రైతులకు మద్దతు ధర కల్పించేందుకు పత్తిని సీసీఐ కొనుగోలు చేయగా, మిగిలిన పంటలను మార్క్ ఫెడ్, నాఫెడ్ సంస్థలు కొనుగోలు చేస్తున్నాయి. వీటి కంటే ఎక్కువ మొత్తంలో వ్యాపారులు కొనుగోలు చేస్తున్నా.. లెక్కల్లోకి రాకపోవడంతో మార్కెట్లకు ఆదాయం రావడం లేదు.

### చెక్ పోస్టులు నామమాత్రమే:

ఉమ్మడి జిల్లాలోని మార్కెట్ల పరిధిలో 22 తనిఖీ కేంద్రాలు ఉన్నాయి. పంట ఉత్పత్తలను తరలించే సమయంలో తనిఖీ కేంద్రాల్లో ఉత్పత్తుల విలువలో ఒక శాతం పన్ను చెల్లించాల్సి వచ్చేది. కాగజ్నగర్, జైనూర్, భోరజ్, లక్షెట్టిపేట, బేల్తరోడ్, లక్ష్మీపూర్ తదితర తనిఖీ కేంద్రాల ద్వారా ఏటా రూ.కోటి ఆదాయం మార్కెట్లకు వచ్చేది. చెకోపోస్టుల్లో తనిఖీలు నామమాత్రం కావడంతో ఆదాయం తగ్గిపోతోంది.. అక్రమాల నివారణకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ-పర్మిట్ విధానం అమలవడం లేదు.

### అక్రమ కొనుగోళ్లు ఎక్కువ:

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పత్తి సాగు ఎక్కువ.. గతేడాది సీసీఐ 60 లక్షల క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేయగా, వ్యాపారులు మరో ఐదు లక్షల క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేశారు. క్రయవిక్రయాలు మార్కెట్ల ఆధ్వర్యంలో జరుగుతుండటంతో సీసీఐ ఏటా మార్కెట్లకు చెల్లిస్తోంది. కానీ, వ్యాపారుల చెల్లింపులపై స్పష్టత లేదు.. మహిళా సంఘాల ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోళ్లు చేపడుతున్నా.. కొన్ని రైస్ మిల్లులు నేరుగా కొనుగోలు చేస్తున్నాయి. ఎంత కొన్నారనే దానికి మార్కెట్ అధికారుల వద్ద లెక్కలు లేవు. కంది, సోయా, సెనగ, జొన్న, మొక్కజొన్న పంటలకు ప్రైవేట్లో ఎక్కువ ధర ఉంటే రైతులు నేరుగా వ్యాపారులకే విక్రయిస్తారు. రెండేళ్లలో సోయాను నాఫెడ్ నామామాత్రంగానే కొనుగోలు చేసింది. మిగిలిన మొత్తం ప్రైవేటులోనే విక్రయించారు. కానీ, వ్యాపారులు కొనుగోలు చేసిన వాటికి లెక్కలు లేవు.. సోయా విక్రయాల ద్వారా మార్కెట్లకు నయాపైసా ఆదాయం రావడం లేదు. కంది, జొన్న, మొక్కజొన్న పంటలదీ ఇదే పరిస్థితి..

# వికారాబాద్ ఆర్డీఓ కార్యాలయంలో లీగల్ ఎయిడ్ క్లినిక్ ను ప్రారంభించిన

జిల్లా జడ్జ్ సిహెచ్ చంద్రకిషోర్



నేటి శుభోదయ వికారాబాద్ 03 జనవరి : వికారాబాద్ ఆర్డిఓ కార్యాలయంలో లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను ప్రారంభించటం ద్వారా ప్రజలకు ఉచిత న్యాయసహాయం మరింత చేరువయ్యే మార్గం ఏర్పడింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా కోర్టు ఇంచార్జ్ జడ్జ్ సిహెచ్. చంద్ర కిషోర్ ప్రారంభించగా, లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ మరియు సీనియర్ సివిల్ జడ్జ్ వెంకటేశ్వర్లు సమక్షంలో దీనికి ప్రత్యేక ప్రాధాన్యం లభించింది. లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రారంభం వల్ల గ్రామీణ ప్రాంతాల ప్రజలు, సామాన్యులు న్యాయ సహాయం కోసం కోర్టుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, ప్రభుత్వ సాయం ద్వారా తమ సమస్యలకు పరిష్కారం పొందే వీలుంటుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జూనియర్ సివిల్ జడ్జిలు శాంతిలత, వైష్ణవి, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ టి. వెంకటేష్ మరియు ఆర్డిఓ వాసు చంద్ర తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తూ, ఇది సామాన్యుల కోసం ఒక వినూత్నమైన సేవగా అభివర్ణించారు. ప్రజల న్యాయ అవసరాలకు స్పందించే ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరమని అన్నారు.

## శ్రీ మహాలింగేశ్వర స్వామి ఆలయానికి ట్రస్ట్ బోర్డు ఏర్పాటు

కేశంపట, నేటి శుభోదయ ప్రతినిధి: రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం కాకునూర్ గ్రామంలో ఉన్న శ్రీ మహాలింగేశ్వర స్వామి దేవాలయానికి త్వరలో ట్రస్ట్ బోర్డును ఏర్పాటు చేయనున్నట్లు ఎండోమెంట్స్ శాఖ డిప్యూటీ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు హైదరాబాద్ ఎండోమెంట్స్ శాఖ కార్యాలయం నుంచి ఫారమ్-I నోటీసు జారీ చేశారు. తెలంగాణ చారిటబుల్ అండ్ హిందూ రిలిజియస్ ఇన్‌స్టిట్యూషన్స్ అండ్ ఎండోమెంట్స్ యాక్ట్-1987 (యాక్ట్ 30/1987) మరియు 2007లో సవరణ చేసిన యాక్ట్ 33 ప్రకారం, సెక్షన్ 15(2) కింద ఈ ట్రస్ట్ బోర్డును ఏర్పాటు చేయనున్నట్లు నోటీసులో పేర్కొన్నారు. నోటీసు జారీ చేసిన తేదీ నుంచి 20 రోజుల అనంతరం ట్రస్ట్ బోర్డు ఏర్పాటు చేయబడనుంది. ఆలయ ట్రస్టీగా పనిచేయడానికి ఆసక్తి గల అర్హులైన వ్యక్తులు నిర్ణీత ప్రొఫార్మాలో (ఫారమ్-II) దరఖాస్తులు సమర్పించాల్సిందిగా అధికారులు సూచించారు. నోటీసు విడుదలైన తేదీ నుంచి 20 రోజుల లోపు హైదరాబాద్ బొగ్గులకుంట, తిలక్ రోడ్‌లోని ఎండోమెంట్స్ శాఖ డిప్యూటీ కమిషనర్ కార్యాలయానికి లేదా రంగారెడ్డి జిల్లా ఎండోమెంట్స్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కార్యాలయానికి దరఖాస్తులు పంపవచ్చని తెలిపారు. ఈ నోటీసును ఆలయ నోటీస్ బోర్డు, గ్రామపంచాయతీ కార్యాలయం, తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాల్లో వెంటనే అంటించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## ప్రపంచ తెలుగు మహాసభలలో పాల్గొన్న కానిస్టేబుల్ విష్ణు భగవాన్



యాడికి జనవరి 03 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : గుంటూరులో నిర్వహిస్తున్న 3వ ప్రపంచ తెలుగు మహాసభలు గజల్ శ్రీనివాస్ అధ్యక్షతన చాలా ఘనంగా ప్రారంభించబడ్డాయి. ప్రాచీన చరిత్రకు సజీవ సాక్షాలుగా నిలిచిన పురాతన నాణెములను ఇందులో ప్రదర్శించడం జరిగింది. కొన్ని వేల మంది సందర్శకులు ప్రదర్శన ను తిలకించి తెలుగు నేలపై రాజ్యపాలన కొనసాగించిన మౌర్యులు, శాతవాహనులు, ఇక్ష్వాకులు, హిరణ్యక రాజులు, విష్ణుకుండినులు, రెడ్డి రాజులు, పల్లవులు, తెలుగు చోళులు, విజయనగర సామ్రాజ్య ప్రభువులు, ఈస్ట్ ఇండియా కంపెనీ వారు, విక్టోరియా మహారాణి, ఎడ్వర్డ్ 7వ చక్రవర్తి, జార్జ్ 5 వ చక్రవర్తి, జార్జ్ 6వ చక్రవర్తి, నిజాం పాలన నాటి నాణెములు, వీటితోపాటు క్రీస్తు పూర్వం నాటి మహాజనపద కాలంలోని అస్మిక, పాంచాల, మగధ, వజ్జి, మల్ల, సూరసేన, అవంతి, గాంధర, లాంటి పురాతన నాణెములను ప్రదర్శనలొ ఉంచడం జరిగింది. వీటిని వీక్షించిన సందర్శకులు చాలా సంతోషంతో తెలుగు చారిత్రక వైభవాన్ని తెలుసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో యాడికి యుపిఎస్ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న కానిస్టేబుల్ విష్ణు భగవాన్ కూడా పాల్గొని తన నాణెములు ప్రదర్శనలో ఉంచారు.





## ఓటర్ జాబితాలో తప్పులపై 6 న కలెక్టర్ కి కంప్లైంట్ ఇస్తాం

### నగర కాంగ్రెస్ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 03 నేటి శుభోదయ: శనివారం నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ భవన్ లో నిజామాబాద్ కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్ ల అధ్యక్షులు,ఇంచార్జీలకు సమావేశం నిర్వహించడం జరిగింది.

**నగర అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ మాట్లాడుతూ....**



కార్పొరేషన్ ఎన్నికలకు సంబంధించి అధికారులు ఓటరు జాబితా విడుదల చేయడం జరిగింది. ఆ జాబితాలో ఎన్నో తప్పులను మేము గుర్తించడం జరిగింది. అన్ని డివిజన్ లలోని మాజీ కార్పొరేటర్లు,అధ్యక్షులు,ఇంచార్జీలు ఓటర్ జాబితాను పరిశీలించడం జరిగింది. బీజేపీ నాయకుల మాదిరిగా కేవలం పది నిమిషాలు చూసి తప్పులు ఉన్నాయని అధికారుల దగ్గరికి వెళ్ళే సంస్కృతి కాంగ్రెస్ పార్టీది కాదు. బీజేపీ నాయకులు ఒకరు మాట్లాడుతూ కాంగ్రెస్ లో అభ్యర్థులు లేరు అని మాట్లాడుతున్నారు. ఒక్కసారి కాంగ్రెస్ కార్యాలయాన్ని చూసి ఆ మాట మాట్లాడాలి ఒక్కో డివిజన్ నుండి దాదాపు 10 మంది పోటీలో ఉన్నారు. ఈ నెల 5 వ తేదీన మున్సిపల్ కమిషనర్,6 వ తేదీన కలెక్టర్ లను కలిసి ఓటర్ జాబితాలో తప్పులపై కలుస్తాము అని నగర అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ తెలిపారు.

## స్త్రీ అభ్యుదయ వాది సావిత్రిబాయి పూలే

### - ఎంఈఓ రవికుమార్



సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ హైస్కూల్లో ఆమె చిత్రపటానికి ఎంఈఓ రవికుమార్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ స్త్రీ అభ్యుదయ వాది, సంఘసంస్కర్త భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని అయన అన్నారు. ఆమె జయంతి సందర్భంగా ఆ మహనీయురాలు ని మనమందరం స్మరించుకుంటున్నామని విద్యార్థులకు తెలిపారు. కాబట్టి ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థాయిలో ఎదగాలని ఆయన అన్నారు. కాబట్టి ప్రతి విద్యార్థి సావిత్రిబాయి పూలే ను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శేషి రెడ్డి, మహిళా టీచర్స్ పాల్గొన్నారు.







# సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీలో సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలు

## చరిత్రలో సగం పేజీలు ఆమెకే పాల్గొన్న సిబ్బంది మరియు జర్నలిజం విద్యార్థులు.



సాధనాల వీరేంద్ర నేటి శుభోదయ కూకట్పల్లి జనవరి 03, 2026.: సమాజంలో సగభాగం స్త్రీలే అయితే... స్త్రీ జనోద్ధరణకు, మహిళా విద్యా వికాసానికి తోడ్పడిన సావిత్రిబాయి పూలే సాధించిన మహిళాభ్యుదయ ఫలాలు ఆధునికభారత దేశచరిత్ర పుటల్లో నిలిచి పోవడానికి కారణం ఈ దేశ తొలి మహిళా టీచర్ సావిత్రిబాయి. మహారాష్ట్ర సతారా జిల్లాలో నాయగావ్ అనే గ్రామంలో 1831 జనవరి 3న సావిత్రిబాయి పూలే ఒక రైతు కుటుంబంలో జన్మించారు. మాలి సమాజంలో పుట్టి పెరిగిన ఆమె తన 9వ యేట పన్నెండేళ్ల జ్యోతిరావు పూలేను వివాహం చేసుకున్నారు. సావిత్రిబాయి చిన్న వయసులోనే జ్యోతిరావు పూలేను వివాహం చేసుకుంది .సావిత్రిబాయి వివాహం సమయంలో నిరక్షరాస్యురాలు.. ఆమె భర్త ఇంట్లో చదువు ద్వారా మరియు తరువాత పూణే మరియు అహ్మద్‌నగర్‌లలో ఉపాధ్యాయ శిక్షణ పొంది, భారతదేశంలో మొట్టమొదటి వృత్తిపరంగా శిక్షణ పొందిన మహిళా ప్రధానోపాధ్యాయురాలు మరియు ఉపాధ్యాయురాలిగా మారింది. 1848లో, జ్యోతిరావు మరియు సగుణబాయి క్షీర్‌సాగర్‌లతో కలిసి, సమాజం నుండి తీవ్ర వ్యతిరేకత ఉన్నప్పటికీ, ఆమె పూణేలోని భిడేవాడలో గణితం, సైన్స్ మరియు సామాజిక అధ్యయనాల ప్రగతిశీల సిలబస్‌పై దేశంలోనే మొట్టమొదటి బాలికల పాఠశాలను ప్రారంభించింది. బాలికలకు విద్యను అందించడం భారతదేశ చరిత్రలో ఒక గొప్ప విప్లవాత్మకమైన మార్పుకు దారి తీసింది. ఈ దేశ తొలి మహిళా టీచర్‌గా సావిత్రిబాయి నిలిచారు. దేశ చరిత్రలోనే స్త్రీ విముక్తి ఉద్యమానికి ఓనమాలు దిద్దారు. స్త్రీ విద్యకు అనేక అవమానాలు, ఆటంకాలు సృష్టిస్తున్నప్పటికి, మరోవైపు ఆమె బాలికల పాఠశాలకు వెళ్తుంటే బురదతో, మట్టితో, పేడ నీళ్లు చల్లి సనాతన పిడివాదులు అవరోధాలు కల్పించారు. ఆమె ధరించిన వస్త్రాలతో పాటు అదనంగా మరో జత పాఠశాలకు తీసుకొని వెళ్ళేది. అవసరానికి ఆ జతను ఉపయోగించుకునేది. సంప్రదాయవాదులు చేసిన ఎన్నో ఒత్తిడిలకు, అవమానాలకు గురి అయిన ఆమె ఆత్మస్థైర్యం మనోనిబ్బరం చెక్కుచెదరలేదు. సమాజం, కుటుంబం బహిష్కరణ నడుమ ఎలాంటి రాజీ లేకుండా సావిత్రిబాయి ఒక మహోన్నతమైన విద్యా ఉద్యమాన్ని సాహసోపేతంగా నడిపింది. మహిళా హక్కులే మానవ హక్కులు అని తొలిసారిగా నినదించింది సావిత్రిబాయి పూలే. స్త్రీలను చైతన్య పరచడానికి 'మహిళా సేవా మండల్' అనే మహిళా సంఘాన్ని ఆమె స్థాపించారు. సత్యశోధక సమాజాన్ని స్థాపించి బాల్య వివాహాలకు, మద్యపానానికి, మూఢనమ్మకాలకు, సతీసహగమనానికి, వ్యతిరేకంగా బలమైన ఉద్యమం నడిపారు. బాల్యంలోనే వైధవ్యాన్ని అనుభవించే ఎంతో మంది ఆడపిల్లలకు అన్నం పెట్టి ఆశ్రయం కల్పించారు. గర్భవతులైన వారికి ఆశ్రయం కల్పించి వారి కళ్లలో వెలుగులు చూశారు. సత్యశోధక్ సమాజ్ మహిళా విభాగం ఏర్పాటు చేసి స్త్రీలను చైతన్యపరచడమే కాక వారి హక్కులకోసం ఉద్యమ బాట చైతన్యాన్ని రగిల్చింది. శుభకార్యాలను పురోహితులు లేకుండా నిర్వహించే విధానాన్ని సావిత్రిబాయి ప్రారంభించింది. 1854లోనే ఆమె తమ కవితా సంపుటి 'కావ్య పూలే'ను ప్రచురించారు. కవితా సంపుటి 'పావన కాశీ శుభోద్ రత్నాకర్'ను 1891లో ప్రచురించారు. ఆమె ఉపన్యాసాలలో కొన్ని 1892లో పుస్తక రూపంలో వచ్చాయి. జ్యోతి రావు పూలే 1890 నవంబర్ 28న మరణించడంతో సావిత్రిబాయి అంతులేని దుఃఖసాగరంలో మునిగిపోయారు. ఆ దుఃఖం లో నుండి మరో ఆదర్శానికి శ్రీకారం చుట్టారు. తన భర్త పూలే చితికి తానే స్వయంగా నిప్పు పెట్టి కొత్త సంప్రదాయానికి నాంది పలికారు. మన దేశంలో భర్త చితికి భార్య నిప్పు పెట్టిన తొలి సంఘటన అది. సనాతన వాదులు, అభివృద్ధి నిరోధకులు అడుగడుగునా అడ్డుకున్నప్పటికి ఆమె వెనక్కి తగ్గలేదు. సావిత్రిబాయి మరియు జ్యోతిరావులకు సొంత పిల్లలు లేరు. వారు ఒక బ్రాహ్మణ వితంతువు కుమారుడు అయిన యశ్వంత్‌ను దత్తత తీసుకున్నారని చెబుతారు. 1897లో ప్లేగు వ్యాధి పూణే నగరాన్ని వణికించింది. నగరమంతా ఎడారిగా మారిప్రాణాలను కాపాడుకోవడానికి జనమంతా దగ్గర్లోని అడవుల్లోకి పారిపోయారు. సావిత్రిబాయి పూలే కొడుకు యశ్వంత్‌తో కలిసి వ్యాధిగ్రస్తులకు సేవ చేశారు. ప్లేగు వ్యాధి సోకిన మాంగ్ లాంటి దళిత కులానికి చెందిన చిన్న పిల్లలని తన చంకన వేసుకొని చికిత్స చేసి కాపాడింది. అయితే ఆ ప్లేగు వ్యాధి ఆమెకూ సోకింది. 1897 మార్చి 10న సావిత్రిబాయి తుదిశ్వాస విడిచారు. స్త్రీ విద్య కోసం ఆమె చేసిన పోరాటాన్ని భారత స్త్రీ జాతి భూమ్యాకాశాలు ఉన్నంతవరకు నిరంతరం గుర్తు చేసుకుంటుంది. స్త్రీలూ మనుషులేనని వారి హక్కులే మానవ హక్కులని దేశానికి చాటిచెప్పిన ధీరవనిత. అంటరానితనాన్ని, కుల వ్యవస్థను ఆమె ఎదిరించిన తీరు భారతీయ మహిళా ఉద్యమాలకు ఆదర్శనీయం. భారతీయ స్త్రీ వాదం, దళిత స్త్రీ వాదాన్ని ఆచరణాత్మకంగా ప్రబోధించిన నాయకురాలు సావిత్రిబాయి. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం బోధించిన గొప్ప వ్యక్తి సావిత్రిబాయి. ఆమె 174 సంవత్సరాల క్రితం ప్రారంభించిన ఉద్యమ లక్ష్యాలు నేటికీ అపరిష్కృతంగానే మిగిలిపోయాయి. మహిళలు,సమాజంలోని సమస్త వర్గాలు, లింగ, కుల, మత రహిత సమాజ శ్రేయస్సు, సంక్షేమం, సమానత్వం కోసం పని చేసిన వీర నారి సావిత్రి బాయి. ఆమె ఉద్యమ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని సమాజాన్ని చైతన్య పరచాల్సిన బాధ్యత ముఖ్యంగా నేటి యువ భారతీయుల భుజస్కంధాలపై ఉంది.

## రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత జిల్లా ఎస్పి స్నేహ మెహ్రా



నేటి శుభోదయ వికారాబాద్ 03 జనవరి : రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత - కోడంగల్‌లో అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఐ.పి.ఎస్ 'రోడ్డు భద్రత మాసోత్సవాల'లో భాగంగా, జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐ.పి.ఎస్ గారు కోడంగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా విద్యార్థులు, యువతతో కలిసి కోడంగల్ ప్రధాన చౌరస్తాలో భారీ మానవహారంగా ఏర్పడి, వాహనదారులకు రోడ్డు నిబంధనలపై ప్లకార్డుల ద్వారా అవగాహన కల్పించారు. అనంతరం పట్టణంలోని ఫంక్షన్ హాల్‌లో జరిగిన సభలో ఆమె ప్రసంగిస్తూ, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి పౌరుడు స్వచ్ఛందంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పిలుపునిచ్చారు. సభను ఉద్దేశించి ఎస్పీ గారు మాట్లాడుతూ, నేటి సమాజంలో రోడ్డు ప్రమాదాలు అత్యధికంగా మానవ తప్పిదాల వల్లే జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.



"క్షణ కాలం అజాగ్రత్త, మితిమీరిన వేగం ఒక నిండు ప్రాణాన్ని బలి తీసుకోవడమే కాకుండా, ఆ కుటుంబం మొత్తాన్ని రోడ్డున పడేస్తుంది. ప్రతి ఒక్కరూ తమ ఇంటి వద్ద తమ కోసం ఎదురుచూసే తల్లిదండ్రులు, భార్యాపిల్లలను గుర్తుంచుకొని వాహనం నడపాలి" అని, ముఖ్యంగా యువత బైక్ రేసింగ్‌లు, విన్యాసాల జోలికి వెళ్లకూడదని, హెల్మెట్ అనేది కేవలం చలాన్ల నుంచి తప్పించుకోవడానికి కాదని, అది మీ ప్రాణానికి రక్షణ కవచమని స్పష్టం చేశారు. రోడ్డు భద్రత అంశాలను వివరిస్తూ ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం, మద్యం సేవించి వాహనాలు నడపకపోవడం (డ్రంక్ అండ్ డ్రైవ్), వాహనం నడుపుతున్నప్పుడు మొబైల్ ఫోన్ ఉపయోగించకపోవడం వంటి ప్రాథమిక సూత్రాలను పాటించాలని కోరారు. "రహదారి నిబంధనలు అనేవి శిక్షల కోసం కాదు, మీ క్షేమం కోసం రూపొందించబడ్డాయి. వేగాన్ని మీ మనస్సు ద్వారా యంత్రించుకోవాలి" అని ఎస్పీ గారు పేర్కొన్నారు. విద్యార్థులు చిన్న వయస్సు నుంచే ట్రాఫిక్ క్రమశిక్షణను అలవాటు చేసుకోవాలని, తమ ఇంట్లోని పెద్దలు నిబంధనలు ఉల్లంఘిస్తే వారిని వారించే బాధ్యత తీసుకోవాలని సూచించారు. చివరగా, రోడ్డు భద్రత అనేది కేవలం ఒక నెల రోజుల కార్యక్రమం మాత్రమే కాదని, అది ప్రతి రోజూ, ప్రతి ప్రయాణంలో అనుసరించాల్సిన 'జీవన విధానం' కావాలని ఎస్పీ గారు తెలిపినారు. పోలీస్ శాఖ నిరంతరం ప్రజల రక్షణ కోసం పాటుపడుతుందని, ప్రమాదాల నివారణకు బ్లాక్ స్పాట్ల గుర్తింపు, హెచ్చరిక బోర్డుల ఏర్పాటు వంటి చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రజలు బాధ్యతాయుతమైన పౌరులుగా ట్రాఫిక్ నియమాలను గౌరవిస్తూ, సురక్షిత ప్రయాణాన్ని సాగించాలని జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐ.పి.ఎస్ గారు తెలిపినారు. ఇట్టి కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్పీ బి.రాములు నాయక్, ఏఎంవిఐ శ్రీ లక్ష్మి, పరిగి డిఎస్పి శ్రీనివాస్, పరిగి ఎంవిఐ వేరేంద్ర నాయక్,కోడంగల్ సిఐ శ్రీధర్ రెడ్డి, కోడంగల్ ఎస్ఐ సత్యనారాయణ, కోడంగల్ లోని లారీ,ఆటో యూనియన్ సభ్యులు, కళాశాల, పాఠశాల ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు , సిబ్బంది, తదితరులు పాల్గొనడం జరిగింది.

# కష్టాల్లో ఉన్నవారికి మనోజ్' ధైర్యం

## మృతుడి కుటుంబానికి, రోగులకు ఆర్థిక భరోసా మానవత్వాన్ని చాటుకుంటున్న 'మీ శ్రేయోభిలాషి బృందం'



ఖమ్మం, నేటి శుభోదయ ::: కష్టాల్లో ఉన్నామన్న పిలుపు విన్నా.. కన్నీరు పెడుతున్న దీన గాథ కంటపడ్డా.. 'మేమున్నాం' అంటూ ఆపన్నహస్తం అందిస్తోంది 'మీ శ్రేయోభిలాషి బృందం'. బండి మనోజ్ కుమార్, గరిడేపల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సాగుతున్న ఈ సేవా ప్రస్థానం పలువురి జీవితాల్లో వెలుగులు నింపుతోంది. శనివారం ఖమ్మం 60వ డివిజన్ లోని రామన్నపేట, రామన్న పేట కాలని పరిసర ప్రాంతాల్లో పలువురు బాధితులకు వారు ఆర్థిక సాయం అందించి అండగా నిలిచారు.



**మేమున్నామని**

రామన్నపేట కాలనీకి చెందిన బానోతు శ్రీను గత గురువారం అకస్మాత్తుగా మరణించడంతో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడిపోయింది. విషయం తెలుసుకున్న బృందం శనివారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించింది. బండి మనోజ్ కుమార్ తన వంతుగా రూ. 5,000 ఆర్థిక సాయాన్ని అందించి ఆ కుటుంబానికి భరోసానిచ్చారు.

**ఆస్పత్రిలో పరామర్శ, వైద్యానికి తోడ్పాటు**

ఖమ్మం నగరంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వీరభద్రం కుమారుడు నవీన్‌ను మనోజ్ కుమార్, గరిడేపల్లి వెంకటేశ్వర్లు పరామర్శించారు. మెరుగైన వైద్యం పొందేందుకు తక్షణ ఖర్చుల నిమిత్తం రూ. 5,000 నగదును అందజేశారు. అదేవిధంగా అనారోగ్యంతో బాధపడుతున్న రుంజా అశోక్‌ను పరామర్శించి రూ. 5,000 సాయంతో పాటు దుప్పటిని అందించారు.

**వృద్ధులకు వెచ్చని ఆసరా**

చలికి వణుకుతున్న వృద్ధులను చూసి చలించిన మనోజ్ కుమార్ రామన్నపేటలోని వయోవృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు. అలాగే అనారోగ్యంతో సతమతమవుతున్న షేక్ హిమామ్ సాబ్ కు నెలకు సరిపడా మందులు గరిడేపల్లి వెంకటేశ్వర్లుతో కలిసి సమకూర్చడంతో పాటు రూ. 2,000 నగదును అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు.

## తెలంగాణ వైద్య ఆరోగ్య ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 03 నేటి శుభోదయ: తెలంగాణ వైద్య ఆరోగ్య ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణను తెలంగాణ ఆర్టీసీ మాజీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ చేతుల మీదుగా క్యాంప్ ఆఫీస్ వద్ద ఆవిష్కరించినట్లు సంఘం జిల్లా అధ్యక్షులు,రాష్ట్ర ఉపాధ్యక్షులు ఘన్పూర్ వెంకటేశ్వర్లు తెలియజేశారు.సంఘాన్ని బలోపేతం చేస్తూ ఉద్యోగుల,సంక్షేమం,సమస్యలపై కృషి చేయాలన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేందర్,ఉపాధ్యక్షులు ప్రవీణ్ రెడ్డి,రవి గౌడ్,జాయింట్ సెక్రటరీ మండోదరి,ఆర్గనైజింగ్ సెక్రటరీలు జీ.విమలేశ్వరి,జి.సురేష్ రెడ్డి,కార్యవర్గ సభ్యులు విజయ,మధుసూదన్,మంగమ్మ,రాజవ్వలు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పౌర్ణమి పూజలు



పులిచెర్ల, జనవరి 3,(నేటి శుభోదయ) :చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం దేవళంపేట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం లో పౌర్ణమి సందర్భంగా శనివారం స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. ఆలయంలో ఉదయం స్వామివారికి పసుపు కుంకుమ గంధం పంచామృతాభిషేకం నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు అనంతరం అర్చనలు పూజలు జరిపి నైవేద్యం సమర్పించి మహా మంగళారతి గావించి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు ఆలయ ప్రధాన అర్చకులు. అనంత కుమార్ ఆచార్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉభయ దారులుగా ఊట్లవారిపల్లికి చెందిన ప్రకాష్ నాయుడు కుటుంబ సభ్యులు పూజా కార్యక్రమం లో పాల్గొన్నారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

## లింగంధన సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు సన్మానం



కేశంపేట, నేటి శుభోదయ ప్రతినిధి: కేశంపేట మండల పరిధిలోని లింగంధన గ్రామ మహిళా సంఘం ఆధ్వర్యంలో శనివారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నాగిళ్ల వెంకట్, ఉప సర్పంచ్ లావణ్య తిరుపతి రెడ్డిలకు మహిళా సంఘం అధ్యక్షురాలు మహేశ్వరి నేతృత్వంలో శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ శ్రీశైలం, వి.వో.ఏ గోపాల్, కోశాధికారి జయమ్మ, మహిళా సంఘాల సభ్యులు పాల్గొని ప్రజాప్రతినిధులను అభినందించారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నియోజకవర్గ క్రికెట్ టోర్నమెంట్

### క్రికెట్ గ్రౌండ్ ను పరిశీలించిన తలకొండపల్లి సర్పంచ్ కటికల శేఖర్



జనవరి 3: తలకొండపల్లి నేటిశుభోదయ: తలకొండపల్లి మండల కేంద్రంలోని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో ఉప్పల వెంకటేష్ జన్మదిన సందర్భంగా నిర్వహించబోతున్న కల్వకుర్తి నియోజకవర్గం తాలుకాస్తాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న తలకొండపల్లి సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్ మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్య,ఉప సర్పంచ్ నూకం కోటేశ్వర్,వార్డ్ మెంబర్స్ ఇటమోని వెంకటేష్,జంగయ్య, కిషోర్, పాండు యాదవ్,నరసింహ,రమేష్,ఆంజనేయులు, బబ్లు,బాలరాజ్,తలకొండపల్లి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ కార్యకర్తలు ఈ క్రికెట్ టోర్నమెంట్ను నిర్వహిస్తూ తాలూకా స్థాయిలో పెద్ద ఎత్తున స్పందన వస్తుందని వారికి తగిన సౌకర్యాలను ఏర్పాట్లు చేస్తున్నామని తెలియజేయడం జరిగిందని తెలిపారు..

## ఖమ్మం విద్యార్థినికి డాక్టరేట్







ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మంలోని పాకబండ బజార్ కు చెందిన పరిశోధన విద్యార్థిని జేవీఎస్ అరుంధతి కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ లో డాక్టరేట్ సాధించారు. విజయవాడ కేఎల్ వర్సిటీలో "యన్ ఎఫిసియెంట్ ఎన్క్రిప్టెడ్ మల్టీ కీవర్డ్ సెర్చ్ బేస్డ్ మల్టీ ఫ్రేమ్ వర్క్ ఫర్ క్లౌడ్ డేటాబేస్ " అనే అంశంలో ఆమె పరిశోధనలు చేశారు. ప్రొఫెసర్ కేవీవీ సత్యనారాయణ సారధ్యంలో థీసిస్ సమర్పించగా ఇటీవల స్నాతకోత్సవంలో యూనివర్సిటీ ఆమెకు డాక్టరేట్ ను ప్రదానం చేసింది. ప్రస్తుతం వేగంగా విస్తరిస్తున్న ఆధునిక సాంకేతికత క్లౌడ్ కంప్యూటింగ్ లోనే అరుంధతి ఈ ఘనత సాధించారని పలువురు అభినందించారు.



# శ్రీ వాహినిలో పరివార్ వన మహోత్సవం

## (ఫ్యాకల్టీ గార్డెన్ పార్టీ)

విస్సన్నపేట : నేటి శుభోదయ(ప్రతినిధి కమలాకర్) : తిరువూరు నియోజక వర్గంలోని శ్రీ వాహిని ఇజనీరింగ్ కళాశాలలో తరపున పరివార్ వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించిన కళాశాల యాజమాన్యం అధ్యాపక బృందం ఈ రోజు కుటుంబ సమేతంగా ఉత్సాహంగా చక్కని ఐక్యత పూర్వక సమ్మేళనంలో పాల్గొన్న అధ్యాపక సిబ్బంది కుటుంబసమేతంగా పాల్గొని ఉల్లాసంతో సరదాగా సాగిన కార్యక్రములో ఆట పాటలతో సరదా సరదాగా సంతోషంగా కలిసిమెలిసి గడిపారు శ్రీ వాహిని ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్



టెక్నాలజీ పరివార్ ఆధ్వర్యంలో ఫ్యాకల్టీ గార్డెన్ పార్టీ కార్యక్రమం ఈ రోజు బొడ్డు శ్రీను మామిడి తోటలో ఘనంగా నిర్వహించబడింది.కార్యక్రమం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటలవరకు వరకు వివిధ వినోదాత్మక





కార్యక్రమాలతో సందడిగా సాగిన ఈ వేడుకలో బోధనా,బోధేతర సిబ్బంది కుటుంబ సభ్యులతో కలిసి పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందించటం జరిగింది కార్యక్రమాన్ని కాలేజ్ కరస్పాండెంట్ శ్రీ పోట్రు నాగేశ్వరరావు ప్రారంభించగా సంబంధిత కార్యక్రమాలకు ప్రిన్సిపల్ డా.ఆర్.నాగేంద్రబాబు,ట్రెజరర్ అండ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీ ముత్యాల కిశోర్ బాబు,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు శ్రీ శేషగిరి,శ్రీ పి యల్ జి కె మూర్తి,వైస్ ప్రెసిడెంట్ ఎన్.మురళి,డైరెక్టర్ శ్రీమతి ఆర్.శ్రీలత ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈ కార్యక్రమ ఉద్దేశం సంస్థలో పని చేసే ప్రతి ఒక్కరు కుటుంబ బంధాలను,సిబ్బంది ఐక్యతను బలోపేతం చేయడంలో ఇలాంటి కార్యక్రమాలు ఎంతో తోడ్పడుతాయని యాజమాన్యం వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో శ్రీ వాహిని ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ పరివార్ క్లబ్ కన్వీనర్ రెవ్. డా. వి.జె. మోసెస్,డీన్ అకడమిక్స్ డా. కె. కిరణ్,వివిధ విభాగాల హెచ్ఓడీలు,అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన





స్టంప్ బౌలింగ్,టగ్ ఆఫ్ వార్,బాల్స్ ఇన్ ద బిన్,త్రో బాల్ ఈజీ చైర్ వంటి ఆటలు అందరినీ ఆకట్టుకున్నాయి,పురుషులు, మహిళలు,పిల్లలు వేర్వేరు విభాగాలుగా పాల్గొనేలా ఆటలు నిర్వహించగా విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమానికి హాజరైన సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యుల కోసం అల్పాహారం,మహా విందు భోజనం మరియు సాయంత్రం టీ-స్నాక్స్ వంటి పసందైన వంటకాలతో విందు భోజనం ఏర్పాటు చేశారు,పచ్చని వాతావరణంలో మామిడి తోటలో కుటుంబ సమేతంగా గడిపిన సంతోష క్షణాలు అందరికీ చిరస్థాయిగా నిలిచిపోయే మధుర స్మృతులు అందించటం స్థిరతాయిగా నిలిపోయేలా నిర్వహించారు, అనంతరం వోటు ఆఫ్ థ్యాంక్స్ అనంతరం జాతీయ గీతంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది,ఈ ఫ్యాకల్టీ గార్డెన్ పార్టీ శ్రీ వాహిని పరివార్ సభ్యుల మధ్య ఐక్యతను మరింతగా పెంపొందించిందని నిర్వాహకులు తెలిపారు.

## కోడిపందాల స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి

కొత్తగూడెం, నేటి శుభోదయ ::: బూర్గంపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజీవ్ నగర్ శివార్లలో కోడిపందాల స్థావరంపై దాడి చేసి 09 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు.విశ్వసనీయ సమాచారంతో కోడిపందాల స్థావరంపై దాడి చేసి నిందితుల వద్ద నుండి 17 వేల రూపాయలు,08 సెల్ ఫోన్లు,08 బైకులతో పాటు పందాలకు ఉపయోగించిన ఏడు కోళ్లను,12 కత్తులను స్వాదీనం చేసుకున్నట్లు టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రమాకాంత్ వివరాలను తెలిపారు.పట్టుబడిన నిందితులను బూర్గంపాడు పోలీసులకు అప్పగించి వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే డయల్ 100 కు ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గంజాయి అక్రమ రవాణా,పేకాట,కోడిపందాలు,బెట్టింగులు వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## ఫారెస్ట్ అధికారుల డైరీ ఆవిష్కరణ

### అటవీ సంరక్షణ,ఫారెస్ట్ ఫైర్ నివారణపై సిసిఎఫ్ శర్వానన్ ప్రత్యేక దృష్టి





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 03 నేటి శుభోదయ: నిజామాబాద్ డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ సర్కిల్ కాంప్లెక్స్‌లో శనివారం నిర్వహించిన సమావేశంలో ఫారెస్ట్ అధికారుల నూతన డైరీని బాసర సర్కిల్ సిసిఎఫ్ శర్వానన్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం ఫారెస్ట్ శాఖ సిబ్బందిలో నూతన ఉత్సాహాన్ని నింపింది.ఈ సందర్భంగా సిసిఎఫ్ శర్వానన్ ఫారెస్ట్ అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ,సమాజ సేవ పట్ల తమ బాధ్యతను చాటుకుంటూ ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకి 100 నోట్ బుక్కులను విరాళంగా అందజేశారు.అనంతరం ఆయన వన్యప్రాణుల సంరక్షణ,అటవీ సంపద పరిరక్షణ,అడవుల్లో అగ్ని ప్రమాదాల నివారణ (ఫారెస్ట్ ఫైర్) వంటి కీలక అంశాలపై ఫారెస్ట్ సిబ్బందితో విస్తృతంగా చర్చించారు.ముఖ్యంగా వేసవికాలంలో అడవుల్లో మంటలు చెలరేగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం అత్యంత అవసరమని సూచించారు.ఫారెస్ట్ ఫైర్ నివారణలో ప్రతి సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు.ఫారెస్ట్ సిబ్బంది తమ విధి నిర్వహణలో క్రమశిక్షణ,బాధ్యత,అంకితభావంతో పనిచేయాలని గుర్తు చేస్తూ,అడవుల రక్షణతో పాటు వన్యప్రాణుల సంరక్షణ కూడా తమ ప్రధాన కర్తవ్యమని సిసిఎఫ్ స్పష్టం చేశారు.అటవీ పరిరక్షణలో ప్రభుత్వ విధానాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ వికాస్ మీనా,ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్లు సుధాకర్ రావు,భవాని శంకర్,ఫారెస్ట్ రేంజ్ అధికారులు శ్రీనివాస్, రవిబట్,రవీందర్,సంజయ్,గంగాధర్,జూనియర్ ఫారెస్ట్ అసోసియేషన్ సభ్యులు,ఇతర ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## వికారాబాద్ పట్టణ నూతన ఎస్సీ సెల్ అధ్యక్షుడి గా రమణ కార్యనిర్వహక అధ్యక్షుడిగా వరుణ్ ను నియమించిన

### బి ఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



నేటి శుభోదయ వికారాబాద్ 03 జనవరి : వికారాబాద్ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధి, బలపరిచే దిశగా కీలక నియామకాలు చేపట్టింది. ఈ క్రమంలో పట్టణ ఎస్సీ సెల్‌కు నూతన అధ్యక్షునిగా రమణను, కార్యనిర్వాహక అధ్యక్షునిగా వరుణ్‌ను నియమిస్తూ, పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ప్రకటించారు. పార్టీ కార్యకలాపాల్లో ఎస్సీ విభాగం మరింత చురుకుగా పనిచేసేలా చూసేందుకు, నూతన నాయకత్వాన్ని తెరపైకి తీసుకురావడమే లక్ష్యంగా ఈ నియామకాలు జరిగాయి. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై, కొత్త నాయకత్వానికి మద్దతు తెలిపారు. పార్టీ బలోపేతానికి ప్రతి విభాగం సమంగా పనిచేయాలని, ప్రజలకు మరింత చేరువ కావాలని డాక్టర్ ఆనంద్ పిలుపునిచ్చారు. నియమితులైన రమణ, వరుణ్ కూడా తమ బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తామన్న నమ్మకాన్ని వ్యక్తపరిచారు.



## బోయపాడు దర్గా వేలంపాట పూర్తి..

### రూ.4,60,000లకు కైవసం చేసుకున్న హలవత్ బిక్య..



తిరుమలయపాలెం జనవరి 3 (నేటి శుభోదయ): తిరుమలాయపాలెం మండలం సోలిపురం (బోయపాడు) గ్రామంలో ఉన్న ప్రసిద్ధ బోయపాడు దర్గా 2026 సంవత్సరానికి సంబంధించిన వేలంపాటను దర్గా నిర్వాహకులు, ముతవల్లి షేక్ జానీ పాషా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ దర్గా చుట్టుపక్కల గ్రామాలతో పాటు వివిధ జిల్లాల భక్తులకు ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉంది. ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ వేలంపాట ద్వారా వచ్చిన మొత్తాన్ని దర్గా అభివృద్ధికి, అలాగే భక్తుల సౌకర్యార్థం అవసరమైన వసతులు కల్పించేందుకు వినియోగిస్తామని నిర్వాహకులు తెలిపారు. అదేవిధంగా గ్రామంలోని పలు మౌలిక వసతుల అభివృద్ధికి కూడా ఈ నిధులను కేటాయిస్తామని పేర్కొన్నారు. ఈ ఏడాది వేలంపాటలో సోలిపురం గ్రామానికి చెందిన హలవత్ బిక్యా రూ.4,60,000 లకు పాటను కైవసం చేసుకున్నారు. వేలంపాట రూ.5,000తో ప్రారంభమై చివరకు ఈ మొత్తానికి చేరుకుంది. ఈ వేలంలో సుమారు 5 మంది గ్రామస్థులు పాల్గొనగా, ప్రతి ఒక్కరు రూ.1,000 డిపాజిట్ చెల్లించారు. ఈ సందర్భంగా హలవత్ బిక్య మాట్లాడుతూ.. బోయపాడు దర్గాకు వచ్చే భక్తులకు అన్ని విధాల సౌకర్యాలు కల్పించడంతో పాటు దర్గా అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నునవత్ అశోక్,మాజీ సర్పంచ్ అలావత్ జ్యోతి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఎర్ర నాగుల బాలు, దర్గా ముతవల్లి ఎస్.కే. జానీ పాషా, సంగం మల్సూర్, పంది అంజయ్య, గిద్దె మధు, ఎర్ర నాగుల కేశవ, ఎర్ర నాగుల పంతులు, పంది రాములు, బానోత్ లింగ,భాను, శివ తదితరులు పాల్గొన్నారు.

## వాగులో మహిళ మృతదేహం.. హత్యగా అనుమానం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ నందిపేట్ జనవరి 03 నేటి శుభోదయ: నందిపేట్ మండల కేంద్రానికి చెందిన రాగల గంగామణి (40), కులం చాకలి అనే మహిళ మృతదేహం తల్వేద గ్రామ పరిధిలోని వాగులో శనివారం ఉదయం లభ్యమైంది.స్థానికులు గమనించి మృతదేహాన్ని ఒడ్డుకు చేర్చారు.ఆమె తలపై బలమైన ఆయుధంతో కొట్టినట్లుగా గాయాలు కనిపించడంతో ఇది హత్యగా పోలీసులు అనుమానిస్తున్నారు.ఈ ఘటనపై మృతురాలి కూతురు రాగల మేఘన నందిపేట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.తమ గ్రామానికి చెందిన స్వరూప,లావణ్య,ప్రేమలతో పాటు ప్రేమల భర్త నరేష్‌లు తన తల్లిని బాసరకు తీసుకువెళ్తామని నమ్మించి,బలమైన ఆయుధంతో తలపై కొట్టి హత్య చేసి వాగులో పడేశారని అనుమానం వ్యక్తం చేస్తూ ఫిర్యాదులో పేర్కొంది.ఫిర్యాదు మేరకు నందిపేట్ ఎస్ఐ శ్యామ్‌రాజ్ హత్య కేసుగా నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.నిందితులను పట్టుకోడానికి సిఐ శ్రీధర్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.



## ఘనంగా మాతా సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో మహాత్మ పూలే అంబేద్కర్ సెంటర్లో మాతా సావిత్రిబాయి పూలే వేడుకలు ఘనంగా జరిగాయి. తొలుత సావిత్రి భాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మహాత్మ జ్యోతి బాయి పూలే ఐడియాలజీ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు పెళ్లూరి విజయకుమార్ అధ్యక్షతన పట్టణంలోని వివిధ సంఘాల నాయకులు పాల్గొని సావిత్రిబాయి పూలే వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత ఈ కార్యక్రమంలో రాజ్యాంగ పరిక్షణ వేదిక అధ్యక్షులు సయ్యద్ సాదిక్ ఆలీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసం గించారు. దేశంలో మనువాద సిద్ధాంతాలు బలంగా అమలు జరుపుతూ బహుజనులను బడి గుడి మెట్లను కూడా తాకనివ్వని నాటి రోజుల్లో ఈ సమాజంలో స్త్రీలు విద్య ద్వారా సాంఘిక అసమానతలు తొలగించుకొని బయట పడ గలుగుతారని స్త్రీలకు చదువు అనే దీపాన్ని వెలిగించిన దేవత సావిత్రిబాయి పూలే అని మనువాద ఉక్కు పా దాల కింద నలుగుతూ ఉన్న సమాజానికి అక్షరాలతో వెలుగు చూపిన చదుల తల్లి సంస్కరణవాది సావిత్రిబాయి పూలే అని ఆమె వేసిన బాటలోనే నేటి మహిళలు ముందుకు నడవాలని అవమానాలను అడ్డంకులను జయించి ముందుకు నడచి జ్ఞానాన్ని అందరికీ పంచిన మహిళ అని కొనియాడారు. ఆమె ఆశయాలు సిద్ధించాలంటే అందరూ యస్ సి బి సి. స్ టీ. మైనారిటీ లు కలసికట్టుగా ఒక్కటిగా ఒక్కటై.(మన)..వాదంతో ముందుకు పోవాలని మను. వాదాన్ని కాలగర్భంలో కలపాలంటే ..(..మన)...వాదం బలంగా సమాజంలో తీసుకు వెళ్లాల్సిన అవసరం ఉందని ప్రతి ఒక్కరూ వారి సమయాన్ని వారి మేధో సంపత్తిని అలాగే వారి వద్ద ఉన్న కొద్దిపాటి ధనాన్ని కూడా ఈ సమాజం కోసం ఖర్చు చేయాలని అప్పుడే అసలైన నివాళి సావిత్రిబాయి పూలే కు అర్పించిన వారిమవుతామని అయన అన్నారు ఈ కార్యక్రమంలో బహుజన కులాల సమన్వయకర్త కత్తి నెహ్రూ గౌడ్ మాల మహానాడు అధ్యక్షులు గుంతటి వీరభద్రం ఎస్ టి ఎఫ్ స్టేట్ ప్రెసిడెంట్ దేవరకొండ సైదులు అంబేద్కర్ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ గన్నుదెబ్బ అధ్యక్షులు పల్లెపు సోమరాజు. బీసీ నాయకులు పెరుగు వెంకటరమణ. బిఎస్ఎఫ్ అధ్యక్షులు రాజశేఖర్. నార్మళ్ళ జై భీమ్. రాళ్ల బండి. ఎం జె పిఐఎస్ సెక్రటరీ వెంకటాచారి. మల్లెం లక్ష్మీపతి.తీగల సుధాకర్.రాము మాదాల నాగేశ్వరరావు. మేకల సుగుణాకర్ రావు.అంబేద్కర్ సొసైటీ అధ్యక్షులు జానీ బీసీ సంక్షేమ సంఘం పిండిపూలు రామ్మూర్తి మేడిదొడ్డి తిరుపతి చంద్రమోహన్ నరేందర్. తదితరులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి





చింతూరు డివిజన్ (నేటిశుభోదయ): స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగం మరియు మహిళా సాధికారత సెల్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె రత్న మాణిక్యం మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారత దేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలే కాకుండా ఆమె గొప్ప సంఘసంస్కర్త మరియు కవయిత్రి అని, 1848లో పూణేలో మొట్టమొదటి బాలికల పాఠశాలను ప్రారంభించారన్నారు. కుల, లింగ వివక్షలకు వ్యతిరేకంగా పోరాడి మహిళల, అట్టడుగు వర్గాల విద్య, సామాజిక హక్కుల కోసం జీవితాన్ని అంకితం చేశారన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎం శేఖర్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే, పితృస్వామ్యం, బాల్యవివాహాలు, సతీసహగమనానికి వ్యతిరేకంగా పోరాడారన్నారు. రాజనీతి శాస్త్ర విభాగాధిపతి ఎస్ అప్పనమ్మ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే తన భర్త జ్యోతిరావు పూలే తో కలిసి సత్యశోధక్ సమాజ్ ను స్థాపించి కులాంతర వివాహాలను ప్రోత్సహించారని, మహిళల కోసం ఎనలేని కృషి చేశారని తెలిపారు. తెలుగు విభాగాధిపతి కె లక్ష్మీ ప్రసన్నకుమారి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మహిళల కోసం, అనాథల కోసం శరణాలయాలు, ఆశ్రమాలు ఏర్పాటు చేశారని మహిళా సేవా మండల్ స్థాపించి లక్షలాది మందికి స్ఫూర్తిగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో, జి హారతి, నాగమోహన్ రావు, కె శైలజ, జి సాయికుమార్, బి శ్రీనివాసరావు, ఎన్ ఆనంద్, కె కీర్తి, ఆర్ కిరణ్మయి తదితర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

ఆదివారం - 04 - జనవరి - 2026

## తిరుమలాయపాలెంలో ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరం రెండో రోజు పనులు ఉత్సాహంగా కొనసాగింపు..

### ప్రత్యేక ఆహ్వానితులుగా మండల తాహసిల్దార్ లూథర్ విల్సన్.

### మహిళా విద్యకు మార్గదర్శకురాలైన సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు..




తిరుమలాయపాలెం జనవరి 3 ( నేటి శుభోదయ): తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో ఖమ్మం ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరం రెండో రోజు కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగినాయి. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా తిరుమ లా యపాలెం తహసిల్దార్ లూథర్ విల్సన్ హాజరై విద్యార్థులు సేవా కార్యక్రమం అభినందించారు. శిబిరం రెండో రోజు భాగంగా ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాఠశాల ప్రాంగణంలో చెత్తను వేరుశన సుప్రపరిచి కార్యక్రమం చేపట్టారు తడి చెత్త పొడి చెత్తను పాఠశాలలో పిచ్చి మొక్కలు ప్లాస్టిక్ డబ్బాలను పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ లూథర్ విల్సన్ మాట్లాడుతూ... పరిశుభ్రమైన పరిసరాలు ఆరోగ్య వంతమైన సమాజానికి పునాది ఎన్ఎస్ఎస్ విద్యార్థినిలు సేవా భావం అభినందనీయం అని తెలిపారు. గ్రామ అభివృద్ధి పరిశుభ్రత సామాజిక బాధ్యత అనే లక్ష్యాలతో సాగే ఈ శిబిరం గ్రామస్తుల నుంచి మంచి స్పందన పొందుతుంది. సావిత్రిబాయి జన్మదిన వేడుకలు.... అదేవిధంగా మహిళ విద్యకు మార్గదర్శకురాలైన సావిత్రిబాయి పూలే జన్మదిన సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. మహిళా విద్య సామాజిక సమానత్వం పై విద్యార్థులను ప్రసంగాలు చేసే అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ లూథర్ విల్సన్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే చూపిన విద్యా మార్గం నేటి యువతకు స్ఫూర్తిదాయకం ఎన్ఎస్ఎస్ విద్యార్థులు సేవాభావంతో ముందు సాగాలని సూచించారు. గ్రామ అభివృద్ధి పరిశుభ్రత విద్యా చైతన్య లక్ష్యాలతో కొనసాగుతున్న ఈ శిబిరం ప్రజల నుండి విద్యార్థులు ప్రశంసలు అందుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పి ఓ శ్యామలాదేవి, ప్రధానోపాధ్యాయురాలు విజయ కుమారి, ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 పి ఓ రామ కుమారస్వామి, శ్రీదేవి బి, కట్ట శ్రీనివాస్, పాఠశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






## ఎంపీడీవో ఎస్కే సిలార్ సాహెబ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన జల్లేపల్లి గ్రామ సర్పంచ్,కాంగ్రెస్ నాయకులు



తిరుమలాయపాలెం: జనవరి 3: (నేటి శుభోదయ) : తిరుమలాయపాలెం ఎంపీడీవో ఎస్.కె సిలార్ సాహెబ్ ని జల్లేపల్లి గ్రామ నూతన సర్పంచ్ అన్నపర్తి రవి మరియు మండల కాంగ్రెస్ నాయకులు పోట్ల కిరణ్ కుమార్ శనివారం మండల పరిషత్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు శాలువా తప్పి ఘనంగా సన్మానించారు. స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించినందుకు గాను ఎంపీడీవో కి కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామంలో ఉన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాన్ని పంచాయతీ పాలకవర్గం, ప్రజల, ప్రభుత్వ అధికారుల భాగస్వామ్యంతో రానున్న ఐదు సంవత్సరాలలో సంపూర్ణ అభివృద్ధి పథంలో నడిపించాలని ఆయన సర్పంచిని కోరారు. ఈ కార్యక్రమంలో జల్లేపల్లి మాజీ సర్పంచ్ బానోతు వెంకన్న, గ్రామ కాంగ్రెస్ నాయకులు దడిదల యుగంధర్, అన్నపర్తి సలీం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 195 వ సావిత్రిబాయి పూలే జయంతి

### ఘన నివాళులు అర్పించిన

### ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ డివిజన్ అధ్యక్షులు కె సత్యం, కార్యదర్శి యాదగిరి



గజ్వేల్ జనవరి 3 2026 :(నేటి శుభోదయ): ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ గజ్వేల్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రజ్ఞాపూర్ సెక్షన్ ఆఫీసులో ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ గజ్వేల్ డివిజన్ అధ్యక్షులు కే సత్యం ప్రధాన కార్యదర్శి యాదగిరి ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రిబాయి పూలే 195 వ జయంతి కార్యక్రమం సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం గజ్వేల్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు కే సత్యం యాదగిరి లు మాట్లాడుతూ స్త్రీ విద్యకు మార్గదర్శకురాలిగా, సమాజ సంస్కర్తగా భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే. మహిళల విద్య, సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆమె చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకం. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆమె చూపిన దారిలో నడవడమే ఆమెకు నిజమైన నివాళి. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్, గజ్వేల్ డివిజన్ అధ్యక్షులు కే. సత్యం, డివిజన్ కార్యదర్శి యాదగిరి,తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షులు మరాఠీ కృష్ణమూర్తి, ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ డివిజన్ ఉపాధ్యక్షులు తాడేం యాదగిరి, సబ్ ఇంజనీర్, ఎ ఎల్ ఎం యుగేందర్ శేఖర్, కుమార్, లావణ్య సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తూ, ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఉద్యోగులు కార్మికులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే, సావిత్రిభాయ్ పూలే లను ఆదర్శంగా తీసుకోవాలి

### బి. జే. పి. జిల్లా ఉపాధ్యక్షుడు వలపర్ల వెంకటేశ్వరరావు



గుడివాడ, జనవరి 3 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) కుల మతాలకతీతంగా అందరం జ్యోతిరావు పూలే, సావిత్రిభాయ్ పూలే వాళ్ళ బాటలో పయనిద్దామని, వారిని ఆదర్శంగా తీసుకొని మెరుగైన సమాజం నిర్మిద్దామని కృష్ణాజిల్లా బి. జే. పి. ఉపాధ్యక్షుడు వలపర్ల వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం స్థానిక మెయిన్ రోడ్డులోని జ్యోతిరావుపూలే, సావిత్రిభాయ్ పూలే ల విగ్రహాలకు పూలమాలాలు వేసి నివాళులు అర్పించిన అనంతరం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వారి సిద్ధాంతలకు అనుగుణంగా నడవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా ఓ బి సి మోర్చా ప్రధాన కార్యదర్శి పిల్లి మురళీకృష్ణ ఉపాధ్యక్షులు పి వీరభద్రరావు మాజీ టౌన్ ప్రెసిడెంట్ కావేటి కనకదుర్గ ప్రసాద్ అంకమ్మ రావు ముక్కపాటి సాయి %వీ%.స్వాతి డి నాగ దుర్గ కుమారి పి రాధా కుమారి గద్దం జయలక్ష్మి సాయి బిజెపి నాయకులు కార్యకర్తలు పూలే అభిమానులు పాల్గొన్నారు

## మహిళ విద్య విప్లవ ప్రతీక సావిత్రి బాయి పూలే-ఇరవత్రి రాజశేఖర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఆర్మూర్ జనవరి 03 నేటి శుభోదయ: శనివారం ఆర్మూర్ లోని అంబేద్కర్ చౌరస్తాలో దళిత,బహుజన,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రిబాయి పూలే 195 వ జయంతి వేడుకలను ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ అధ్యక్షులు అంగరి ప్రదీప్ ఆధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఈఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు,ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ ఈరవత్రి రాజశేఖర్ మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే జీవితాన్ని,త్యాగాన్ని విద్యార్థులంతా ఆదర్శంగా తీసుకోని చదువుల్లో రాణించి ఉన్నత స్థానాలకు వెళ్ళాలి అని పిలుపునిచ్చారు. సావిత్రిబాయి పూలే అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం పోరాటం చేసిన సామాజిక సంఘ సంస్కర్త,సామాజిక మహిళ వైతాళికురాలని,స్త్రీ విద్య కోసం పాటుబడిన జ్ఞాన వనిత,భారత దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు చదువుల తల్లి సావిత్రి భాయి పూలే స్ఫూర్తితో నేటి విద్యార్థులంతా తమ లక్ష్యాలను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. సీనియర్ దళిత బహుజన నాయకులు కొక్కెర భూమన్న,ఆర్గుల్ సురేశ్,షెట్పల్లి నారాయణ,గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్,గంగాధర్ గౌడ్ లు మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే జయంతి రోజును ప్రభుత్వం అధికారికంగా మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాడాన్ని గొప్ప శుభపరిణామంగా పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్ జిల్లా మాజీ అధ్యక్షుడు మైలరాం బాలు మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాలల్లో సంపూర్ణంగా ఉండేటట్లు ప్రభుత్వం చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. సావిత్రి బాయి పూలే ఆశయాలను కొనసాగించడమే ఆమెకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని వివిధ దళిత బహుజన సంఘాల నాయకులు పింజ సుదర్శన్,పులి గంగాధర్,పింజ పెద్ద భోజన్న,లింగన్న,పేర్కొన్నారు. మనకు అక్షరాలను నేర్పింది సావిత్రిబాయి పూలే కనుక సావిత్రిబాయి పుట్టిన రోజును ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రతిఒక్కరూ జరుపుకోవాలని,సావిత్రి బాయి పూలే ఆశయాలను,ఆలోచన విధానాన్ని కొనసాగిద్దాం అని దళిత బహుజన ప్రజా సంఘాల నాయకులు చిటుమాల నగేష్,హేమంత్,ఇందరపు రాజు పిలుపునిచ్చారూ. ఈకార్యక్రమంలో కొంతం మురళీధర్,పూర్ణ,రచర్ల సాయిరాం,రొడ్డ సాయన్న,ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి పిల్లలకు యూనిఫామ్ పంపిణీ కార్యక్రమం



తిరుమలాయపాలెం: జనవరి 3: (నేటి శుభోదయ) : తిరుమలాయపాలెం మండల పరిధిలోని జల్లేపల్లి,తిప్పారెడ్డి గూడెం గ్రామాలలో అంగన్వాడీ పిల్లలకు ప్రభుత్వం అందించిన ఏకరూప దుస్తులను ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి గ్రామ సర్పంచ్ అన్నపర్తి రవి పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ అన్నపర్తి రవి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఏకరూప దుస్తులను పిల్లలు సద్వినియోగం చేసుకునేటట్లుగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని ఆయన కోరారు. తిప్పారెడ్డి గూడెం గ్రామంలో గల అంగన్వాడీ పిల్లలకు గ్రామ సర్పంచ్ కుంభం ఉపేందర్, ఉప సర్పంచ్ యమన పిల్లలకు యూనిఫామ్ అందజేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ మండల నాయకుడు పోట్ల కిరణ్ కుమార్ మాట్లాడుతూ అంగన్వాడి పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్నటువంటి పౌష్టికాహారం మరియు ఇతర సౌకర్యాలను వినియోగించుకోవాలని పిల్లలు, గర్భిణీ స్త్రీలు ఆరోగ్యంగా ఉండాలంటే అంగన్వాడి ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా వినియోగించాలని ఆయన సూచించారు. జల్లేపల్లి గ్రామ సర్పంచ్ అన్నపర్తి రవిని, గ్రామ పెద్ద పోట్ల కిరణ్ వారిని మర్యాదపూర్వకంగా సూపర్వైజర్, అంగన్వాడీ టీచర్లు శాలువాలు కప్పి సత్కరించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ సావిత్రి మాట్లాడుతూ అంగన్వాడి పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న ఏకరూప దుస్తులను క్రమం తప్పకుండా వినియోగించాలని అలాగే ఐసిడిఎస్ ద్వారా అందజేయబడుతున్న సంక్షేమ పథకాలను గర్భిణీలు బాలింతలు వినియోగించుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసినటువంటి సర్పంచ్ వార్డు మెంబర్లకు, గ్రామ పెద్దలకు ఆమె ధన్యవాదాలు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో జల్లేపల్లి అంగన్వాడీ టీచర్లు ఎస్ పద్మ, కే మల్సూరమ్మ, మాజీ సర్పంచ్ బానోతు వెంకన్న,వార్డు మెంబర్ ఎలక వీరస్వామి, గ్రామస్తులు అన్నపర్తి సలీం, ఇండ్ల శ్రీను, తిప్పారెడ్డి గూడెం అంగన్వాడీ టీచర్ రేణుక, పాఠశాల హెడ్మాస్టర్ నాగేశ్వరరావు, హెల్త్ డిపార్ట్మెంట్ ఏఎన్ఎం, ఆశా వర్కర్లు అంగన్వాడి ఆయాలు ఆశా కార్యకర్తలు, గర్భిణీ స్త్రీలు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



గజ్వేల్ నియోజకవర్గం, 03 జనవరి 2026 : (నేటి శుభోదయ): సిద్దిపేట జిల్లా : గజ్వేల్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో స్థానిక ధర్మారెడ్డిపల్లి, గిరిపల్లి గ్రామాలలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శీతాకాలం శిబిరం నిర్వహించడం జరిగింది. ప్రారంభోత్సవ కార్యక్రమంలో మహిళా సాధికారత విభాగం భారత దేశ మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ అనిత అబ్రహం అధ్యక్షతన గిరిపల్లి సర్పంచ్ లావణ్య, ఉప సర్పంచ్ బిక్షపతి ఈ కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. సమాజంలోని సమస్యలను చదువు ఒక్కటే పరిష్కరించగలరని గ్రహించిన సావిత్రిబాయి పూలే అణిచివేతకు పితృస్వామ్య ఆధిపత్యంకి గురవుతున్న మహిళలు చదువు ద్వారానే సాధికారత సాధించగలరని గ్రహించి ప్రత్యేక బాలికల పాఠశాలలను పూనే మహారాష్ట్రలో ప్రారంభించి ఆనాటి సమాజంలో చైతన్యాన్ని కలిగించారని ఈ సందర్భంగా ప్రిన్సిపల్ అనిత అబ్రహం అన్నారు. ఈ సందర్భంగా కళాశాల మహిళా సాధికారత కమిటీ కన్వీనర్ డాక్టర్ డి. సుజాత మాట్లాడుతూ సావిత్రి భాయ్ నీ ఆదర్శంగా తీసుకుని నేటి విద్యార్థులు వ్యక్తిగతంగా, సామాజికంగా ఎదగాలని అప్పుడే ఆమె కన్న కలలు నిజమవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీమతి కమలా క్రిస్టియాన, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ జె ఉమారాణి, ఐ క్యు ఏ సి కోఆర్డినేటర్ శ్రీమతి ఎం ఎం లక్ష్మి మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ సౌజన్య, డాక్టర్ సరోజ, స్టాఫ్ క్లబ్ సెక్రెటరీ డాక్టర్ సిహెచ్ శోభారాణి మొదలైన వక్తలు గ్రామస్తులను, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు వార్డ్ సభ్యులు ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం సందర్భంగా విద్యార్థులు మా గ్రామానికి వచ్చినందుకు అభినందిస్తున్నామని పేర్కొన్నారు. గ్రామంలోని సమస్యలను మా దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని అలాగే గ్రామ అభివృద్ధిలో విద్యార్థులు భాగస్వాములు కావాలని వారంతా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, గ్రామస్తులు, కళాశాల అధ్యాపకులు డాక్టర్ మురళీధర్, డాక్టర్ ఏ వేణు, డాక్టర్ ఏ బాలచంద్రం, డా. జయరాజు, శ్రీమతి కస్తూరి బాయ్, శ్రీమతి శ్రీలత, శ్రీమతి అర్చన, శ్రీమతి ఉమారాణి, శ్రీ దేవదాస్, కార్యాలయ సిబ్బంది శ్యామ్, శ్రీధర్, సందీప్, సిరాజ్ భాస్కర్, విజయ్, సంపత్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు

## కొండగట్టు పుణ్యక్షేత్రానికి ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా బందోబస్తు ఏర్పాటును పర్యవేక్షించిన నిజామాబాద్ పోలీస్ కమిషనర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 03 నేటి శుభోదయ: శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జగిత్యాల జిల్లాలోని కొండగట్టు పుణ్యక్షేత్రానికి విచ్చేయడం జరిగింది. ఈ పర్యటన నేపథ్యంలో నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య,ఐపీఎస్.,బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించడం జరిగింది. ఈ బందోబస్తు ఏర్పాట్లలో జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్,సిరిసిల్ల ఎస్పీ మహేష్ బి.గితె,కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం,మంచిర్యాల డిసిపి ఏ.భాస్కర్,నిజామాబాద్ అదనపు డిసిపి(అడ్మిన్)జి.బస్వా రెడ్డి,పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## వెల్జాల్ లో గొర్రెలకు,మేకలకు నటల నివారణ మందుల పంపిణీ

### గ్రామ సర్పంచ్ వానరాశి -రాములమ్మ



జనవరి 3 తలకొండపల్లి: నేటిశుభోదయ: తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో గొర్రెలు,మేకలకు నట్టల నివారణకు ఉచితంగా మందులు పంపిణీ.తలకొండపల్లి మండల సీనియర్ వైద్యులు డాక్టర్ వి.ఉమాకాంత్,గ్రామ సర్పంచ్ వానరాసి రాములమ్మ సమక్షంలో గొర్రెలకు మేకలకు ఉచితంగా నట్టల నివారణ మందులు పంపిణీ చేయడం జరిగింది. సర్పంచ్ మాట్లాడుతూ రైతులు విధిగా తమకు చెందిన పశువులకు నట్టల నివారణ మందులు వేయించాలని సూచించారు,గొర్రెలు మేకలు,పశువుల్లో నటల వల్ల శారీరక బలహీనతతో పాటు ఆకలి మందగించడం వంటి లక్షణాలు ఉంటాయన్నారు. పశువుల్లో అనారోగ్యాలకు నట్టల కారణమన్నారు. గొర్రెలు మేకలు ఉన్న ఇటువంటి రైతులకు ఉచితంగా నటల నివారణ మందులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి మాజీ కోఆప్షన్ ముజీబ్ రహమాన్,వార్డు సభ్యులు వట్టెల శేఖర్,గోద శ్రీరాములు,మస్కా వెంకటయ్య,ఎండి సుభాన్,దూల్ల శ్రీశైలం,డాక్టర్,హరీష్ రెడ్డి,ఆస్పత్రి సిబ్బంది పర్వీన్ సుల్తానా,బిఆర్ఎస్ నాయకులు వానరాశసి వెంకటేష్,శివ విజయ్ కుమార్ కుమ్మరి బుచ్చయ్య, పొద్దుటూరు రాజు,పెంటయ్య గౌడ్, చీపిరి కృష్ణ,గణేష్ వెల్జాల్ యాదవులు బుర్ర మోని చంద్రయ్య,బురమోని మల్లేష్,కారోబార్ చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ నిధులు దుర్వినియోగం చేసిన పంచాయతీ కార్యదర్శి సస్పెండ్

### 4 లక్షల 17 వేల 175 రూపాయల పంచాయతీ నిధులు సొంత అవసరాలకు వాడకం




### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

మంథని / పెద్దపల్లి, జనవరి - 03, నేటిశుభోదయ: గ్రామ పంచాయతీ నిధులు పన్ను దుర్వినియోగం చేసినందుకు సుల్తానాబాద్ మండలం రేగడి మద్దికుంట గ్రామ పంచాయతీ కార్యదర్శి కే. శ్రీనివాస్ ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. సుల్తానాబాద్ మండలం రేగడి మద్దిగుంట గ్రామంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను 6 లక్షల 31 వేల 57 రూపాయల ఇంటి పన్ను వసూలు చేసి కేవలం 3 లక్షల 87 వేల 382 రూపాయలు మాత్రమే ఎస్.టి.ఓ లో దాఖలు చేశారని , మిగిలిన 2 లక్షల 43 వేల 675 రూపాయలు దుర్వినియోగం చేశారని కలెక్టర్ తెలిపారు. పంచాయతీ కార్యదర్శి కే శ్రీనివాస్ పై నవంబర్ 6న జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయంలో విచారణ నిర్వహించగా 10 రోజులలో పెండింగ్ ఇంటి పన్ను చెల్లిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ అంశంపై సుల్తానాబాద్ మండల పంచాయతీ అధికారి విచారణ నిర్వహించగా మల్టీ పర్పస్ వర్కర్ల జీతాల చెల్లింపు కోసం 2 లక్షల 56 వేల 500 రూపాయలు వసూలు చేసి 2 లక్షల 18 వేలు మాత్రమే చెల్లించారని , ఇక్కడ మరో 38 వేల 500 రూపాయల డబ్బులు దుర్వినియోగం చేసినట్లు గుర్తించామని అన్నారు. పంచాయతీ కార్యదర్శి కే శ్రీనివాస ఇంటి పన్ను డబ్బులు 2 లక్షల 43 వేల 675 రూపాయలు, మల్టీ పర్పస్ వర్కర్ల జీతాలలో 38 వేల 500 రూపాయలు, టి-ఎస్ బీ పాస్ ఖాతా నుంచి మరో లక్ష 35 వేల రూపాయలు దాన్ని తిరస్కరించి మొత్తం 4 లక్షల 17 వేల 175 రూపాయలు నిబంధనలకు విరుద్ధంగా వాడుకున్నట్లు తేలిందని కలెక్టర్ పేర్కొన్నారు. 4 లక్షల 17 వేల 175 రూపాయలు నిబంధనలకు విరుద్ధంగా వినియోగించిన పంచాయతీ కార్యదర్శిని వెంటనే సస్పెండ్ చేస్తూ, విచారణ ముగిసే వరకు హెడ్ క్వార్టర్ వదిలి వెళ్ళడానికి వీలు లేదని కలెక్టర్ ఉత్తర్వులలో పేర్కొన్నారు.

## ప్రభుత్వ భవనాలకు ప్రభుత్వ కార్యాలయాల తరలింపు ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి

### - అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

### ప్రైవేట్ బిల్డింగులు ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు ప్రభుత్వ భవనాలకు తరలింపుపై సమీక్ష నిర్వహించిన అదనపు కలెక్టర్




ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రభుత్వ భవనాలకు ప్రభుత్వ కార్యాలయాల తరలింపు ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ప్రైవేట్ బిల్డింగులో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు ప్రభుత్వ భవనాలకు తరలింపుపై సంబంధిత అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రైవేట్ బిల్డింగ్ లలో నడుస్తున్న ప్రభుత్వ కార్యాలయాలను ప్రభుత్వ భవనాలకు షిఫ్ట్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన మేరకు ఖమ్మం జిల్లాలో ప్రైవేట్ బిల్డింగ్స్ లో నడుస్తున్న 12 కార్యాలయాల తరలింపుపై అదనపు కలెక్టర్ పలు సూచనలు చేశారు. చింతకాని మండలంలోని రేపల్లెవాడ, రైల్వే కాలనీ, రాఘవపురం, నర్సింహాపురం గ్రామాల్లో పంచాయతీ భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలని, అప్పటివరకు అద్దె చెల్లింపులు జనరల్ ఫండ్ నుంచి చేపట్టాలని అన్నారు. కామేపల్లి లోని చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ కార్యాలయం పండితాపురం కమిటీ హాల్ భవనానికి, ఖమ్మం అర్బన్ సీడీపీఓ చిల్డ్రన్ హోమ్స్ వద్ద ఉన్న భవనానికి తరలించాలని సూచించారు. తిరుమలాయపాలెం సిడిపిఓ కార్యాలయాన్ని తరలించేందుకు అనువైన భవనాన్ని ఎంపిక చేయాలని తెలిపారు. ఖమ్మం రూరల్, మధిర, సత్తుపల్లి సీడీపీఓ కార్యాలయాలను అందుబాటులో ఉన్న ప్రభుత్వ భవనాలకు త్వరగా తరలించాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా ఇన్సూరెన్స్ యూనిట్ టీఎస్ జిఎల్ఐ కార్యాలయాన్ని పాత మున్సిపాలిటీ కార్యాలయానికి తరలింపుకు హ్యాండ్ ఓవర్ చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జ్యోతి, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాసా చారి, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగేంద్ర రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్, జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, జిల్లా ఇర్రిగేషన్ అధికారి వెంకట్రాం, ఏడి మైన్స్ సాయినాధ్, జిల్లా వైద్యాధికారి డా. రామారావు, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు విజయలక్ష్మి, పబ్లిక్ హెల్త్ ఎస్ఇ రంజిత్, కలెక్టరేట్ ఏవో శ్రీనివాసరావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బహుజన ఐక్యవేదిక ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు





విస్సన్నపేట : నేటి శుభోదయ(ప్రతినిధి కమలాకర్): విస్సన్నపేట మండల బహుజన ఐక్యవేదిక అధ్యక్షులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా పూలే దంపతుల విగ్రహాలకు పూల మాలలు వేసి జయంతి వేడుక లో ఘన నివాళి అర్పించిన బహుజన ఐక్యవేదిక విస్సన్నపేట సభ్యులు ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం విస్సన్నపేట మండల నడిబొడ్డున రెడ్డీగూడెం రోడ్డులో ఏర్పాటు చేసిన పూలే దంపతుల విగ్రహాల వద్ద ముత్తం శెట్టి శ్రీనివాసరావు కొండా రాజకుమార్ అధ్యక్షతన భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా దళిత బహుజన ఐక్యవేదిక ఆధ్వర్యంలో పూలే దంపతులు విగ్రహాలకు పూలాభిషేకం చేసి దంపతులకు ఘనమైన నివాళి అర్పించారు ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు వక్తలు మాట్లాడుతూ ఈ సుదినం రోజును జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవటం గర్వించదగిన అంశం అని తమ సందేశం వినిపించారు ముఖ్య అతిధిగా ఎంపీపీ గద్దల మల్లయ్య పాల్గొనగా,గొర్రె లాజర్,పల్లెపాలెం లక్ష్మయ్య,సిరసాని ప్రకాష్(లీగల్ సెల్),సూర్రాజు,ముంగా జయరాజు,వెంకటస్వామి, నాగరాజు విస్సంపల్లి,మేకల జ్ఞాన రత్నం,మేకల కిరణ్,మేడా కమలాకర్,మల్లయ్య స్వామి(అమ్మా ల్యాబ్),ధనరాజు,యేసు రత్నం,కోపల్లి జైకర్,చిరంజీవి,రాజేంద్రప్రసాద్, వెలిశల నాగేశ్వరరావు,బొట్ల శివ సత్యనారాయణ,లాము కొండలరావు,తిరుమల శ్రీనివాసరావు,రాము,బాలస్వామి,రావ ఐ బ్రహ్మ తదితరులు అనంతరం ఈ కార్యక్రమంలో అనంతరం మరియు బాలికల హాస్టల్ నందు మరియు ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ నందు సావిత్రిబాయ్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించి చిన్నారులకు స్వీట్స్ పంచడం జరిగింది.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620